అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 6-1-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 06 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



మోడీ సెలెక్టెడ్ లంచ్

ప్రధాని క్రిస్మస్ లంచ్‌కు హాజరైన వారు ఎంపిక చేసిన వాళ్లే

- వారితో విభేదిస్తూ 3,000 మంది క్రైస్తవుల సంతకాలు

న్యూఢిల్లీ: గతేడాది డిసెంబర్ 25న ప్రధాని మోడీ నిర్వహించిన క్రిస్మస్ లంచ్‌కు హాజరైన క్రైస్తవ నాయకులతో విభేదిస్తూ దేశవ్యాప్తంగా 3,000 మంది క్రైస్తవులు సంతకాలు చేశారు. ఈ మేరకు ప్రకటనను విడుదల చేశారు. కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 నుంచి భారత్‌లోని క్రైస్తవులు అనేక సార్లు దాడులు, దూషణలకు గురవుతున్నారని తెలిపారు. పలు బీజేపీ పాలిత రాష్ట్రాలలో అమలులో ఉన్న మత మార్పిడి నిరోధక చట్టాలు సమాజానికి వ్యతిరేకంగా, వివక్షాపూరిత సాధనంగా ఉపయోగించబడుతున్నాయని ప్రకటన పేర్కొన్నది. ఈ ప్రకటన మణిపూర్‌లో గతేడాది మే 3న చెలరేగిన జాతి హింసపై ప్రత్యేక దృష్టిని కేటాయించింది. ఆ సమయంలో పెద్ద సంఖ్యలో చర్చిలపై జరిగిన దాడిని ఉటంకించింది. క్రిస్టియన్ సివిల్ సొసైటీ గ్రూపులు సేకరించిన డేటా ప్రకారం.. 2011 నుంచి ...13లో

కమ్యూనల్, కార్పొరేట్ శక్తులను నిలువరించాలి

కేంద్రం విధానాలను నిరోధించాలి

- కొత్త వేషాలతో ప్రజలను మభ్యపెడుతున్న మోడీ
- భావోద్వేగాలు రెచ్చగొట్టి మళ్లీ గెలిచేందుకు కుట్ర
- మరోసారి గెలిస్తే కార్మిక హక్కులు హననం
- మతాన్ని పాలనలో జొప్పిస్తే..ప్రమాదమే
- రణం లేని మరణం మనకొద్దు..పోరాడి హక్కుల్ని సాధించుకుందాం...

సీఐటీయూ నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో వక్తలు

బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలపై చార్జిషీట్..



వివరాలు 3లో..



పారదర్శకతకే పెద్దపీట

'యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్(యూపీఎస్సీ)కు సుమారు వందేండ్ల చరిత్ర ఉంది.. సుదీర్ఘ చరిత్రతో పాటు నిర్దిష్ట కాలపరిమితిలోనే నోటిఫికేషన్, పరీక్షలు, ఇంటర్వ్యూల నిర్వహణ, నియామక ప్రక్రియను చేపట్టడం.. అన్నింటా పారదర్శకత పాటిస్తున్నది. ఈ విషయంలో మేం యూపీఎస్సీకి అభినందనలు తెలుపుతున్నాం. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)ను ఆ విధంగానే రూపొందించాలని నిర్ణయించుకున్నాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి యూపీఎస్సీ చైర్మెన్ మనోజ్ సోనికి తెలిపారు.

యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ

- సహకరించాలని యూపీఎస్సీ చైర్మెన్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్
- రక్షణ భూముల బదలాయింపు, నిధులు విడుదలపై రక్షణ, ఆర్థిక శాఖ మంత్రులతో సమావేశం

హస్తినలో సీఎం రేవంత్‌రెడ్డి వరుస భేటీలు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

శుక్రవారం నాడిక్కడ యూపీఎస్సీ కార్యాలయంలో కమిషన్ చైర్మెన్ మనోజ్ సోని, కార్యదర్శి శశిరంజన్ కుమార్‌లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన, యూపీఎస్సీ పని తీరుపై సుమారు గంటన్నర పాటు వారు చర్చించారు. యూపీఎస్సీ పారదర్శకత పాటిస్తున్నదని, అవినీతి మరక అంటలేదని, ఇంత సుదీర్ఘకాలంగా అంత సమర్థంగా యూపీఎస్సీ పనిచేస్తున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. తెలంగాణలో నియామక ప్రక్రియలో నూతన విధానాలు, పద్ధతులు పాటించాలను కుంటున్నట్టుతెలిపారు. తాము 2024 డిసెంబర్ నాటికి రెండు లక్షల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని భావిస్తున్నామనీ, ఇందుకు టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని చైర్మెన్ దృష్టికి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి తీసుకెళ్లారు. గత ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యుల నియామకాన్ని రాజకీయం చేసి, దానినో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందన్నారు. ఫలితంగా పేపర్ లీక్‌లు, నోటిఫికేషన్ల జారీ, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి ఓ ప్రహసనంగా మారిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థతతో నియామకాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుందన్నారు. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా చైర్మెన్, సభ్యుల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. టీఎస్‌పీఎస్సీలో అవకతవలకు తావులేకుండా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని ...3లో



రక్షణ శాఖ భూములు బదలాయించండి

హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కలిశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామనీ, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ ...3లో

మణిపూర్ హింసపై సీపీఐ(ఎం) అఫిడవిట్

విచారణ కమిషన్‌కు అందచేత



(ఫైల్)

వివరాలు 13లో..

సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు

వాటిలోనూ మహిళలకు ఫ్రీ...

- 626 సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్
- అదనపు చార్జీల్లేవ్ : టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సంక్రాంతి పండుగ సందర్భంగా 4,484 ప్రత్యేక బస్సుల్ని నడపాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) నిర్ణయించింది. వీటిలో 626 సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ఈనెల 7 నుంచి 15వ తేది వరకు ప్రత్యేక బస్సులు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యేక బస్సుల్లో కూడా 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుంది. టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ శుక్రవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఈ ఏర్పాట్లపై సంస్థ ఉన్నతాధికారులు, రీజినల్ మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా లక్ష్మి స్కీం అమలు నేపథ్యంలో ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా సంక్రాంతికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రయాణీకుల సౌకర్యార్థం, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద ఇద్దరు డీవీఎం ర్యాంక్ అధికారులను ఇంచార్జిలుగా నియమించామనీ, రద్దీకి అనుగుణంగా వారు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు, షెడ్యూల్ సర్వీసులు యథావిధిగా నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి ...13లో



సావు తెచ్చిన సంత

ఆటోను ఢీ కొట్టిన డీసీఎం

- ఆరుగురు తండావాసుల మృతి
- జాతీయ రహదారిపై స్థానికుల ధర్నా..డీసీఎం దహనం
- మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో ఘటన



నవతెలంగాణ - బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తండావాసులతో వెళ్తున్న ఆటోను డీసీఎం ఢీకొట్టింది. సంతలో కూరగాయలు, నిత్యావసర వస్తువులు కొనుక్కుని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కిన ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనతో కోపోద్రిక్తులైన స్థానికులు డీసీఎంను తగలబెట్టారు. రోడ్డుపై బైటాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..

బాలానగర్‌లో వారాంతపు సంతకు చుట్టుపక్కల తండాల నుంచి ప్రజలు నిత్యావసర వస్తువులు, కూరగాయల కోసం వచ్చారు. ఈ క్రమంలో సాయంత్రం పలువురు తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కారు. బాలానగర్ బస్టాండ్ కూడలి సమీపంలో ఆటో రోడ్డు క్రాస్ చేస్తుండగా.. హైదరాబాద్ నుంచి వేగంగా ...13లో

మద్రాసు హైకోర్టు నిర్ణయం సరైనదే !

- మంత్రిగా సెంథిల్ బాలాజీ కొనసాగింపుపై ముఖ్యమంత్రే నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీం కోర్టు



వివరాలు 13లో..

మళ్లీ కరోనా విజృంభణ

24 గంటల్లో 12 మంది మృతి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కరోనా మళ్లీ విజృంభిస్తున్నది. రోజురోజుకీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 761 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. గురువారం ఒక్కరోజే ఈ వైరస్ బారినపడి 12 మంది మృతి చెందారు. కేరళలో అయిదుగురు, కర్నాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తరప్రదేశ్‌లో ఒక్కొక్కరు చొప్పున ...13లో



ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా అదానీ

రెండో స్థానానికి అంబానీ

న్యూఢిల్లీ : ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా మళ్లీ గౌతం అదానీ తొలి స్థానంలోకి వచ్చారు. ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న ముకేష్ అంబానీ రెండో స్థానంలోకి పడిపోయారు. బ్లూమ్‌బర్గ్ గ్లోబల్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. ఒక్క రోజులోనే అదానీ సంపద 7.7 బిలియన్ ...13లో



అరేబియా సముద్రంలో మరో నౌక హైజాక్‌కు యత్నం

- తక్షణమే స్పందించిన భారత నేవీ
- 15మంది భారతీయులతో సహా 21మంది సిబ్బంది తరలింపు



వివరాలు 13లో..

విభేదాలు..దుర్భాషలు...

- రెచ్చిపోయిన పట్నం, పైలట్ వర్గీయులు
- చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ సమీక్షలో లొల్లి
- సర్దిచెప్పిన మాజీ మంత్రి హరీశ్‌రావు

బీఆర్ఎస్‌లో బయటపడ్డ అంతర్గత కుమ్ములాటలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికారంలో ఉన్నన్నాళ్లూ బీఆర్ఎస్‌లో అసంతృప్తితో అణిగిమణిగి ఉన్న నేతలు ఇప్పుడు ఒక్కసారిగా రెచ్చిపోయారు. ఒకరిపై మరొకరు దుర్భాషలాడుతూ నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయికి వెళ్లిపోయారు. వారి అనుయాయులు మరో అడుగు ముందుకేసి బాహాబాహీకి దిగేందుకు రెడీ అయ్యారు. పరిస్థితి అదుపు తప్పుతోందని గ్రహించిన సీనియర్ నేతలు మధ్యాహ్న భోజన విరామాన్ని ప్రకటించటం ద్వారా 'కుర్చీలు లేవకుండా' చూడగలిగారు. బీఆర్ఎస్ నాయకుల్లో ఇన్నాళ్లూ నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి శుక్రవారం బయటపడింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన చేవెళ్ల పార్లమెంటు స్థానం సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు కొట్టుకునే దాకా పరిస్థితి వచ్చింది. తొలుత రోహిత్ తన అనుయాయుల్లో కొంత మందిని వేదిక ముందు భాగంలో కూర్చోబెట్టారు. వారిని అక్కడ కూర్చోబెట్టటంపై పట్నం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ తర్వాత మహేందర్‌రెడ్డి మాట్లాడటానికి ప్రయత్నిస్తే పైలట్ వర్గీయులు ఆయన్ను అడ్డుకున్నారు. 'మహేందర్‌రెడ్డి వల్లే రోహిత్‌రెడ్డి ఓడిపోయారు. పట్నం ఒక దొంగ, వెన్నుపోటుదారుడు, కుట్రదారుడు, ఇప్పుడు ఎంపీ రంజిత్‌రెడ్డిని ఓడించేందుకు ఆయన పావులు కదుపుతున్నాడు...' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో పట్నం తీవ్ర ఆగ్రహానికి, అసహనానికి లోనయ్యారు. నాటకాలు వేయొద్దంటూ వారిని హెచ్చరించారు. ఈ దశలో షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి జోక్యం చేసుకుని, పైలట్ వర్గీయులపైకి ఉరికారు. దీంతో ఇరు వర్గాల మధ్య కుర్చీలు పైకి లేచినంతగా పరిస్థితి చేజారింది.

తీవ్రతను గమనించిన మాజీ మంత్రి హరీశ్‌రావు... భోజన విరామ సమయాన్ని ప్రకటించారు. దీంతో ఉద్రిక్తత కొంత తగ్గుముఖం పట్టింది. అనంతరం పైలట్, పట్నంతో హరీశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. 'సమీక్షా సమావేశంలో బహిరంగంగా గొడవ పడితే పార్టీ శ్రేణులకు తప్పుడు సంకేతాలు వెళతాయి...' అని వారికి సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. అయితే భోజన విరామనంతరం కూడా సమావేశంలో ఇదే వేడి కొనసాగింది. సమీక్ష అయిపోయిన తర్వాత ఒక మాజీ ఎమ్మెల్యే మీడియా ప్రతినిధుల ఎదుట తీవ్ర ...13లో



అడవుల ప్రయివేటీకరణ ఆపాలి

- షెడ్యూల్ ప్రాంతాన్ని హరిస్తున్న బీజేపీ : మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలోని అడవులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధానాన్ని మానుకోవాలనీ, షెడ్యూల్ ప్రాంతాన్ని బీజేపీ హరించడం ఆపాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ మిడియం బాబురావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల హక్కులను, రాజ్యాంగం కల్పించిన చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ఏర్పడి నెల కూడా కాకముందే ఆదివాసీ సీఎంను నియమించామంటూనే 4 లక్షల ఎకరాల అడవిని అదాని కంపెనీకి కట్టబెట్టడమేంటని ప్రశ్నించారు. ఆదివాసీలు వారి సంప్రదాయక జీవన విధానంపై, పోరాడి సాధించిన పీసా, అటవీ హక్కుల చట్టం, ఏజెన్సీ చట్టాలను నీరుగార్చి అడవిలోని ఖనిజా సంపదలని అదాని లాంటి కొద్దీ మంది కార్పొరేట్లకు అప్పగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీల ఉనికికి, పర్యావరణం, మానవాళికి ప్రమాదం తెచ్చే బీజేపీని ప్రజల్లో ఎండగట్టాలనీ,లోకసభ ఎన్నికల్లో దాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, ఉపాధ్యక్షులు తోడసం భీంరావ్, ఎర్మ పున్నం రవి కుమార్, పొలం రాజేందర్, కారం పుల్లయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆత్రం తనుష్, తోడసం శంబు, గౌరీ నాగేశ్వర్, మడవి నాగోరావ్, గొంది రాజేష్, భాగాల రాజన్న, మడవి రమేష్, దుగ్గి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య ప్రోత్సాహక సంస్థ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర వాణిజ్య ప్రోత్సాహక సంస్థ(టీఎస్‌టీపీసీ) డైరీనీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు శుక్రవారం సచివాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఎస్‌టీపీసీ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందించనున్నట్టు తెలిపారు. సంస్థ పురోగతి, చేపడుతున్న కార్యకలాపాల గురించి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్దన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీపీసీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీడీలు కట్టిన గొల్ల కురుమల సమస్య పరిష్కారించాలి

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గొర్రెల పంపిణి పథకంలో డీడీలు కట్టిన గొల్ల కురుమల సమస్యను పరిష్కారం చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో విడత గొర్రెల పంపిణి పథకంలో లబ్దిదారుని వాటా కింద యూనిట్‌కు రూ.43, 750 డీడీలు కట్టించుకుని గొర్రెలు పంపిణి చేయలేదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 82 వేల మంది గొల్ల కురుమలు రూ.359కోట్లు ప్రభుత్వ ఖజానాలో జమచేశారని పేర్కొన్నారు.

సీసీఎస్‌ను బతికించండి

- రవాణా శాఖ మంత్రికి టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ వినతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ (సీసీఎస్)ని బ్రతికించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేసింది. ఉద్యోగుల జీతాల్లోంచి కట్ చేస్తున్న నెలవారీ రికవరీలను సీసీఎస్‌కు చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గురువారం లేఖ రాసినట్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు తెలిపారు. సీసీఎస్‌కు ఆర్టీసీ యాజమాన్య బకాయిలు చెల్లిస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సీసీఎస్‌కు కార్మికుల నుంచి యాజమాన్యం నెలవారీగా చేస్తున్న రికవరీలను 2021 ఫిబ్రవరి నుంచి సక్రమంగా జమ చేయనందున 2023 నవంబరు నాటికి అసలు రూ.680 కోట్లు, దానిపై వడ్డీ రూ.442 కోట్లు మొత్తం రూ.1122 కోట్లను యాజమాన్య అవసరాల కోసం వాడుకున్నారని తెలిపారు. దీనివల్ల సీసీఎస్ ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటూ, దివాలా దిశగా నెట్టబడుతున్నదనీ, గతంలో దాదాపు 60 వేల మంది వున్న సొసైటీ సభ్యులు, డిపాజిటర్ల సంఖ్య నేడు 39 వేలకు పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల పిల్లల చదువులు, అనారోగ్య పరిస్థితుల్లో, రిటైరైన తర్వాత సీసీఎస్ డిపాజిట్‌పై వచ్చే వడ్డీతో బ్రతికే వేలాదిమంది కార్మిక కుటుంబాలు తీవ్ర అభద్రతతో జీవిస్తున్నారని చెప్పారు. ఫార్టటర్మ్ లోన్ కోసం 6,784 మంది దరఖాస్తు చేసుకుంటే, అవి 2022 జనవరి నుంచి పెండింగ్‌లో ఉన్నాయనీ, సభ్యత్వం రద్దు చేసుకొన్న 3,656 మందికి 2022 మార్చి నుంచి చెల్లింపులు చేయలేదని వివరించారు.

రిటైరైన 974 మందికి 2023 జనవరి నుంచి చెల్లింపులు జరగలేదన్నారు. ఆర్టీసీ కార్మికుల నుంచి సీసీఎస్ కోసం ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ.16 కోట్ల చొప్పున వసూలు చేస్తున్న రికవరీ మొత్తాన్ని నిర్దేశించిన సమయంలో జమ చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఆ సొమ్మును సీసీఎస్‌కు చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

గ్రంథాలయ సంస్థల చైర్మెన్ల నియామకం రద్దు : ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మెన్లు, సభ్యుల నియామకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లాలు, నగరాల గ్రంథాలయ సంస్థలకు చైర్మెన్లు, సభ్యులను నియమిస్తూ 2017, సెప్టెంబర్ 17న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ నియామకాలను రద్దు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌పై ఎన్ని 420 కేసులు నమోదు చేయాలో...
బావ, బామ్మర్దులకు మతి భ్రమించింది

- మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన మోసాలకు ఎన్ని 420 కేసులు నమోదు చేయాలో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత బావ బామ్మర్దులు (కేటీఆర్, హరీశ్‌రావు)లకు మతి భ్రమించిందని విమర్శించారు. 70 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందంటూ ప్రశ్నిస్తున్న మీరు...ఏమీ చేయకుండా సోనియాగాంధీ ఇంటికెళ్లి కాళ్లు ఎందుకు మొక్కారు? అని ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఇచ్చింది కాబట్టే మీరు కాళ్లు మొక్కారనీ, కాంగ్రెస్ ఏం చేసిందో చేప్పేందుకు ఇదే సాక్ష్యం కాదా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు బీఆర్ఎస్‌పై ఎన్ని చీటింగ్ కేసులు పెట్టినా తక్కువేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలకు డబుల్ 420 (840 చట్టం) చట్టం తేవాలన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం ఆరు గ్యారంటీల్లో రెండు అమలు చేస్తున్నారనీ, వంద రోజుల్లో మిగతావి ఎలా సెటిల్ చేయాలనే పనిలోనే ఉన్నారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీగా కనీసం రెండేండ్లు ఓపిక పట్టి ఆ తర్వాతనే ప్రశ్నించాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఒక్క అబద్దాన్ని వెయ్యిసార్లు చెప్తున్నాయని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి గెలికితే, ఆయా పార్టీల బండారం బయట పడుతుందని హెచ్చరించారు. కేటీఆర్, హరీష్‌రావు కాంగ్రెస్‌కు గంజాయి బ్యాచ్‌లెక్క తయారయ్యారని విమర్శించారు. ఎప్పుడేం మాట్లాడాలో వారికే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.

ఆగాఖాన్ అకాడమీలో గురుకుల విద్యార్థికి చోటు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయంగా పేరుగాంచిన ఆగాఖాన్ అకాడమీలో సాంఘిక సంక్షేమ గురుకులాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థిని ఖుషీ సీటు దక్కించుకుంది. అనేక దఫాలుగా నిర్వహించిన అన్ని టెస్టుల్లో రాణించి రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యార్థులందరిలో సీటు పొందిన ఖుషీ హైదరాబాద్ మహేంద్రహిల్స్ గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నది. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినోల, తరగతి ఉపాధ్యాయురాలు శకుంతల, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు భూపతి మోహన్ తదితరులు ఖుషీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఖుషీని, ఆమె తల్లిదండ్రులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వినోలా మాట్లాడుతూ, అగాఖాన్ అకాడమీ వంటి అంతర్జాతీయ విద్యాసంస్థలో చదివేందుకు తమ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

దరఖాస్తులకు ఆహ్వానం

2024-25 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశం కోసం జనవరి ఆరో తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వినోలా తల్లిదండ్రులకు సూచించారు. అదే విధంగా ఇంటర్మీడియట్‌లో వివిధ గ్రూపుల్లో చేరేందుకు జనవరి ఒకటో తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Andhra Corporation

అస్సెట్ రికవరీ శాఖ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ-520001. ఫోన్: 9099931578.

ఇ.వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని **యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింది ఉదహరించిన ఆస్తిని అధికృత అధికారి అయిన దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు **ది.30-09-2023** నాటికి **రూ. 1,08,17,047.28** పై (అక్షరాల ఒక కోటి ఎనిమిది లక్షల పదిహేడు వేల నలభై ఏడు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఇతర ఖర్చులు తిరిగి చెల్లించనందున **ది. 14-02-2024** తేది న అధికృత అధికారి అయిన దిగువ సంతకందారు ఇ-వేలం ద్వారా ఆస్తులను అమ్ముటకు నిర్ణయించడమైనది. "ఎక్కడ ఏది ఉన్నదో అది" "ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన అమ్మబడును.

ఋణగ్రహీత(లు) మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీమతి పెద్దు మల్లిక, భర్త: లేట్ పెద్దు శ్రీనివాస్ రావు, డి.నెం. 40-25-19/6, 1 వ అంతస్తు, బాలాజీ టవర్స్, కోగంటి వీధి, పటమట, విజయవాడ-520010. 2) శ్రీమతి పెద్దు మల్లిక, భర్త: లేట్ పెద్దు శ్రీనివాస్ రావు, ఫ్లాట్ నెం. 101, 1వ అంతస్తు, పెరల్ క్రీక్ అపార్ట్‌మెంట్లు, ఎ బ్లాక్, సోమాజిగూడ గ్రామం, అమీర్‌పేట్ మండలం, హైదరాబాద్-500082. 3) శ్రీమతి పెద్దు మల్లిక, భర్త: లేట్ పెద్దు శ్రీనివాస్ రావు, ఫ్లాట్-1, 2వ అంతస్తు, శ్రీపట్టి అపార్ట్‌మెంట్, 3వ లేన్, భారతీనగర్, విజయవాడ-520008. మరణించిన దివంగత పెద్దు శ్రీనివాసరావు యొక్క చట్టపరమైన వారసుడు, శ్రీమతి పెద్దు మల్లిక, భర్త: లేట్ పెద్దు శ్రీనివాసరావు, డి.నెం. 40-25-19/6, 1వ అంతస్తు, బాలాజీ టవర్స్, కోగంటి వీధి, పటమట, విజయవాడ-520010. మరణించిన దివంగత పెద్దు శ్రీనివాసరావు యొక్క చట్టపరమైన వారసుడు, శ్రీమతి పెద్దు మల్లిక, భర్త: లేట్ పెద్దు శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం. 101, 1వ అంతస్తు, పెరల్ క్రీక్ అపార్ట్‌మెంట్లు, ఎ బ్లాక్, సోమాజిగూడ గ్రామం, అమీర్‌పేట్ మండలం, హైదరాబాద్-500082. మరణించిన దివంగత పెద్దు శ్రీనివాసరావు చట్టపరమైన వారసుడు శ్రీమతి పెద్దు మల్లిక, భర్త: లేట్ పెద్ద శ్రీనివాసరావు, ఫ్లాట్-1, 2వ అంతస్తు, శ్రీపట్టి అపార్ట్‌మెంట్, 3వ లేన్, భారతీనగర్, విజయవాడ-520008.

ఇ-వేలం తేది. 14-02-2024,
ఇ-వేలం ముందు రోజు లేదా అదే రోజు ఇ-వేలం సమయానికి ముందే ధరావత్తు చెల్లించగలరు.(13-02-2024)

స్థిరాస్తి వివరములు: డాక్యుమెంట్ నెం.08/2008, హైదరాబాద్ జిల్లా, సంజీవ రెడ్డి నగర్ సబ్ రిజిస్ట్రర్, అమీర్ పేట మండలం, సోమాజిగూడ గ్రామం, వార్డు నెం.87, బ్లాక్-ఎఫ్, యం.సి.హెచ్.నెం.6-3-1099/1/2/3/ఏ, సర్వే.నెం.20/4 (పి) మరియు 23 (పి), టి.యస్.నెం.20/1/ఏ భాగం మరియు 20/2 భాగంలో మొత్తం 2050.24 చ.గ.ల లేదా 1715.68 చ.మీ.ల భూమిలో 67 చ.గ.ల సమాన అవిభాజ్య వాటాలో గల డి.నెం.6-3-1099/1/2/3/ఏ, పెర్ల్ క్రీక్ అపార్ట్‌మెంట్స్, ఏ బ్లాక్, 1వ అంతస్తులో 2600 చ.అ.ల (కామన్ ఏరియాతో కలిపి) నివాస ఫ్లాట్ నెం.101 శ్రీమతి పెద్దు మల్లీక గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** కామన్ కారిడార్. Cersai - 200050537641, కో-ఆర్డినేట్లు - 17.425664, 78.461127.

రిజర్వు ధర రూ.1,54,00,000/- ధరావత్తు ధర రూ.15,40,000/- బిడ్ పెంపుదల: రూ.1,55,000/-

అస్తి అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా వెబ్ సైట్ **www.unionbankofindia.co.in** and **www.ibapi.in** నందు చూడగలరు.

అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం. 9099931578, బ్రాంచ్ మెయిల్ ఐడి: **arb.vijayawada@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి
చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటిసుగా పరిగణించవలెను.

తేది : 04-01-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. NO. 5024 OF 2021

Between:-
M/s. ICICI BANK LIMITED
A Body corporate, Incorporated and registered under the Indian Companies Act, 1956 and licensed as a Bank under the Banking Regulation Act, 1949 and having its registered Office at "Landmark", Race Course Circle, Vadodara- 390 007 Having its Regional Processing Center 6-2-1012, TGV Mansions, Opp, Institution of Engineers, Khairtabad Rd, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500 004. ...Plaintiff

And

LAKKA SANTHOSH KRISHNA S/O GOPI KISHAN, AGE : 35 YEARS, H. NO. 49- 312/E/5/1/A 2ND FLR, PADMANAGAR, BESIDE MEHER SAI SCHOOL, CHINTAL HYDERABAD, PINCODE:- 500 054, MOBILE 9848078965 ...Defendant

To,
LAKKA SANTHOSH KRISHNA S/O GOPI KISHAN, AGE : 35 YEARS, H. NO. 49- 312/E/5/1/A 2ND FLR, PADMANAGAR, BESIDE MEHER SAI SCHOOL, CHINTAL HYDERABAD, PINCODE- 500 054, MOBILE 9848078965

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on **07-02-2023** for your appearance. You are hereby informed to appear in the Court at **10:30AM** on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(BY ORDER OF THE COURT)
C. V. Srinath
Advocate
Office No. 403 & 404, LEGEND COMMERCIAL COMPLEX, BARKATPURA, HYDE- 27

IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No. 5524 OF 2022

BETWEEN :
M/s. ICICI BANK LIMITED ...Plaintiff
Versus
Mr. Anjaneyulu Addagudi ...Defendant

To,
Mr. Anjaneyulu Addagudi,
S/o. Sri Addagudi Yadagiri,
Aged : 53 years, Occ : Proprietor of Sanjay Enterprises,
Flat No. 201, Tulip Apartment-A, Star Homes, Nanda Nagar, Quthubullapur, Chintal, HMT Township, Hyderabad- 500 054.
(M) 9290990050/ 9985804499/ 9290990050
Email: anjaneyuluaddagudi@gmail.com
And also at :-
Block No.131, Plot No. 6, Ground Floor, Suraram, Hyderabad- 500 015
And also at :-
M/s. Sanjay Enterprises, Proprietary concern of Mr. Anjaneyulu Addagudi, H. No.27-108, Gandhi Nagar, HMT Post, Hyderabad, Telangana- 500 055. ...Defendant

Whereas the Plaintiff herein has instituted the suit **O. S. No. 5524 of 2022** against you for recovery of an amount of **Rs. 5,48,588/-** along with interest. Take notice that the above suit is posted to **22.01.2024** for your appearance on which day you are required to be present before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, at 10.30 A.M, either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, on **22.01.2024** at **10:30 A.M.** the suit will be heard and determined in your absence.

(BY THE ORDER OF THE COURT)
B. Ravindra Reddy
Advocate,
Off: Flat No. 204, 3rd Floor, H. No. 2-2-14/2, Praveen Residency, D.D. Colony, Near OU Campus, Hyderabad- 500 007

బహిరంగ ప్రకటన

గ్లెనీగల్స్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
(గతంలో రవీంద్రనాథ్ జిఇ మెడికల్ అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్)
(CIN: U85110TN1998PTC093106)
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.139, చెరన్ నగర్, పేరుంబాక్కం, చెన్నై, తమిళనాడు 600 100
Contact: +91 77320 18844, Email Id: suresh.vaishraj@globalhospitalsindia.com

దిగువ పట్టికలో ఇవ్వబడిన వాటా సర్టిఫికేట్లు తప్పిపోయినవి మరియు కనుగొనలేకపోయాయి మరియు సదరు వాటా సర్టిఫికేట్ల డూప్లికేట్ వాటా సర్టిఫికేట్‌ను జారీచేయవలసిందిగా కోరుతూ మాకు దరఖాస్తుచేసుకొన్నారు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఏదైతే, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజుల్లోగా మాచేత ఏదేని చెల్లుబాటుగు అభ్యంతరం అందని పిమ్మట దిగువ పేర్కొన్న వ్యక్తికి డూప్లికేట్ వాటా సర్టిఫికేట్లు జారీచేయుటకు కంపెనీ ప్రతిపాదిస్తుంది. సదరు సర్టిఫికేట్లకు సంబంధించిన ఏదేని క్లెయింను ఎవరైనా వ్యక్తి కలిగియున్న, వారు/అతని క్లెయింను ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 7(ఏడు) రోజుల్లోగా రుజువు మరియు మద్దతు పత్రాలతో దాఖలుచేయవలెను. ఆ తరువాత ఒరిజినల్ వాటా సర్టిఫికేట్లకు సంబంధించి మాచేత ఏ విధమైన క్లెయింలు స్వీకరించబడవు మరియు దానికి తగ్గట్టు వాటి డూప్లికేట్ జారీచేయబడుతాయి.

మెసర్స్ లాన్కో ఎంటర్‌ప్రైజ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున తప్పిపోయిన ఈక్విటీ వాటా సర్టిఫికేట్ల వివరాలు
(ఫోలియో నం.జిహెచ్ఎల్ఐ28 ఆధారంగా మెసర్స్ లాన్కో గ్రూప్ లిమిటెడ్ పేరున ఇటీవలి నిర్వహించబడినది)

సర్టిఫికేట్ నంబరు	ఈక్విటీ వాటాల సంఖ్య	వరుస నంబర్లు
39	150,000	1205201 - 1355200
40	150,000	4900001 - 5050000
మొత్తం	300,000	

డూప్లికేట్ వాటా సర్టిఫికేట్ జారీచేయబడిన తరువాత, సదరు ఒరిజినల్ వాటా సర్టిఫికేట్లు రద్దుబడుతాయి మరియు ఎవరైనా వ్యక్తి ఒరిజినల్ వాటా సర్టిఫికేట్లతో లావాదేవీలు జరిపిన అది అతని/ఆమె/వారి స్వంత బాధ్యతపై ఆధారపడియుంటుంది, దీనికి కంపెనీ ఏ విధమైన బాధ్యత తీసుకోదు.

గ్లెనీగల్స్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరఫున,
For **Gleneagles Healthcare India Private Limited**
(గతంలో రవీంద్రనాథ్ జిఇ మెడికల్ అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్)
కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06.01.2024

Indian Bank ఇండియన్ బ్యాంక్ ALLAHABAD
వెస్లీ గర్ల్స్ హై స్కూల్ బ్రాంచ్
వెస్లీ గర్ల్స్ హై స్కూల్, హైదరాబాద్

అనుబంధ 4 (రూల్-8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ, మా వెస్లీ గర్ల్స్ హైస్కూల్ బ్రాంచ్‌లోగల రుణగ్రహీత: శ్రీ.కిరణ్ కుమార్ గోపవే తండ్రి లేట్ పాండు రంగారావు మరియు శ్రీమతి శీతల్ నారాయణ్ భర్త శ్రీ.కిరణ్ కుమార్ గోపవే వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి మొత్తం **రూ.37,21,630.00** (రూపాయలు ముప్పైఏడు లక్షల ఇరవైఒకవేల ఆరువందల ముప్పై మాత్రమే) లను తిరిగి చెల్లించమని కోరుతూ **తేది:26.06.2023**నాటి డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడ మేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8 &9తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని **3 జనవరి, 2024**న స్వాధీనం చేసుకొన్నారు.

ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఇండియన్ బ్యాంక్ వారికి **రూ.37,21,630.00** (రూపాయలు ముప్పైఏడు లక్షల ఇరవైఒకవేల ఆరువందల ముప్పై మాత్రమే) మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును. సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(8) మరియు అందులో పేర్కొన్న నియమాలతో సెక్యూరిటీలపై గల విమోచన మీ హక్కులతో లావాదేవీల క్రింద రూల్స్‌లోని అనుసరించి మేము మీ శ్రద్ధను కోరుతున్నాం.

స్థిరాస్తి యొక్క వివరణ:
అహ్మద్‌గూడ గ్రామం& గ్రామపంచాయతీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-501301, హైదరాబాద్, జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి, తెలంగాణ రాష్ట్రంలోని 150చ.గ.లు లేదా 125.4చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు సర్వే నెం.6, 13, 14 మరియు 16 పార్ట్‌లోని ప్లాట్ నెం.391పై నివాసిత ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.392, తూర్పు: ప్లాట్ నెం.390, పడమర: 25' వెడల్పు రోడ్డు.

తేది: 03-01-2024, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ ఇండియన్ బ్యాంక్

ఫారం నం. యుఆర్‌సి-2

చట్టం యొక్క చాప్టర్ 21 యొక్క పార్ట్-1 క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించి నోటీసు ఇచ్చు ప్రకటన.
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (అథొరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)అనుసరించి)

1. ఇందుమూలంగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2) అనుసరించి ప్రకటన ఇవ్వడమేమనగా, ఆర్‌ఓసి, హైదరాబాద్ వద్ద రిజిస్ట్రార్ అనువారు, వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా , కంపెనీల చట్టం 2013 యొక్క చాప్టర్ 21 యొక్క పార్ట్ 1 క్రింద "గాయత్రి అసోసియేట్స్" పార్టనర్‌షిప్ సంస్థగా దరఖాస్తుచేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నారు.

1. కంపెనీ యొక్క ప్రధాన అంశాలు దిగువ విధంగా:

1. అన్ని రకాల భవనాలు మరియు భారత దేశంలో మరియు విదేశంలో ఇతర మిశ్రమ సేవల కొరకు అన్ని రకాల సివిల్, నిర్మాణం, మెకానికల్, ఎలక్ట్రికల్ పనుల కొరకు డిజైనింగ్ సర్వీసెస్, ఇంజినీర్లను నియమించు వ్యాపారంచేపట్టుటకు.

2. అన్ని రకాల ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ సర్వీసెస్, ప్రొఫెషనల్ ఇంజినీరింగ్ సర్వీసెస్, మ్యాన్‌పవర్ సర్వీసెస్ మరియు/లేదా క్వాంటిటీ సర్వేయింగ్ సర్వీసెస్ వివరణ మరియు అన్ని రంగాల ప్లానింగ్ బిల్డింగ్& ఇంజినీరింగ్ పనులు చేపట్టుటకు, అమలు& నిర్వహణ.

3. అన్ని రకాల తయారీ& ట్రేడింగ్ ఇక్విప్మెంట్ ఆపరేషన్, డ్రెడ్జర్స్, క్రేన్స్, పోంటూన్స్, బార్జెస్& క్రాఫ్ట్‌మెన్ షిప్స్ యొక్క ఇతర రకాలు మరియు అన్ని రకాల మెషిన్స్& అక్సెసరీస్& ఇన్‌స్ట్రుమెంట్, పార్ట్స్& షిప్స్& వెస్సెల్ కొరకు కావలసిన ఫిటింగ్స్ మరియు తెలిసిన సాంకేతికత అందించుట మరియు రెండర్ కంప్లీట్ కంప్రెహెన్సివ్ సేవలు మరియు ఫ్యాక్టరీల యొక్క ఇండస్ట్రియల్ టెక్నిక్, ఫౌండరీస్, బిల్డింగ్, షిప్ బిల్డింగ్ యార్డ్స్, షిప్పింగ్ జెట్టిస్, డక్స్, క్వారీస్, వార్ఫెస్, కెనాల్స్, రివర్స్, ఎస్టూరీస్, బ్యాక్ వాటర్స్, హార్బర్స్, లాక్స్, వేర్‌హౌసెస్& ఇతర పనులు కన్సల్టింగ్ ఇంజినీర్స్ డిజైనర్స్, సర్వేయర్స్, వాల్యూవర్స్, ప్లానర్స్, అడ్వైసర్స్, ఇన్‌స్పెక్టర్స్, సూపర్‌వైజర్స్& మారిటైమ్ మేనేజిమెంట్ కన్సల్టెంట్‌గా వ్యవహరించుటకు.

ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరండం& ఆర్టికల్స్ అఫ్ అసోసియేషన్ యొక్క ఒక కాపీని, ప్లాట్ నం.790, రోడ్ నం.39, హెచ్ఎండిఏ లేఅవుట్, ఉప్పల్ బగాయత్, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500039 వద్ద కార్యాలయం వద్ద పరిశీలించవచ్చును.

4. ఈ దరఖాస్తుకు ఎవరైనా ఏదేని అభ్యంతరం కలిగియున్న ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరువై ఒక రోజుల్లోగా కంపెనీకి దాని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో, రిజిస్టర్ (చిరునామా వద్ద) వ్రాతపూర్వకంగా తమ అభ్యంతరం తెలియజేయవచ్చును.

దరఖాస్తుదారు పేరు
గాయత్రి అసోసియేట్స్
తేది: 2 డిసెంబర్, 2023

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: "చోళ క్రెస్ట్", సి54 & సి55, సూపర్ బి-4, తిరువిక ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ ఆఫీసు: 102, 1వ అంతస్తు, శుంభక టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500016.

(రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలమ్ (డి)లో పేర్కొనబడిన మొత్తాలను దిగువ వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కాలమ్ (సి)లో పేర్కొన్న తేదీలపై కాలమ్ (బి) లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కాలమ్ (ఎఫ్)లో పేర్కొన్న సంబంధిత దిగువ కాలమ్(ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టిన అస్తులను **స్వాధీనంలోకి తీసుకున్నారు.**

ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, కాలమ్ (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆసులతో ఎవరైనా ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు మెసర్స్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి వడ్డీ ఇతర చార్జీలతోసహా కాలమ్ (డి)లో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13(8) క్రింద, అమ్మకపు నోటీసుకు ముందు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను చెల్లించుటచే సెక్యూర్డు అసెట్‌ను రుణగ్రహీతలు విమోచనం చేసుకోవచ్చును.

క్ర. సం. [A]	రుణగ్రహీత పేరు & చిరునామా & రుణ ఖాతా నెంబరు [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బాకీపడిన మొత్తం [D]	స్వాధీనత తేది [E]
1	రుణ ఖాతా నెం. : X0HEHYD00003066251 **కొప్పూరు శిల్పారెడ్డి** (దరఖాస్తుదారు), ఇ.నెం.3-18-74, ప్రగతినగర్, రామంతాపూర్, హైదరాబాద్, తెలంగాణ-ఎన్-500013. **కొప్పూరు సుధాకర్ రెడ్డి** (సహ-దరఖాస్తుదారు), ఇ.నెం.3-18-74, ప్రగతినగర్, రామంతాపూర్, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500013. **లక్ష్మీ గణపతి గ్రానైట్** (సహ -దరఖాస్తుదారు), ఇ.నెం.3-18-74, ప్రగతినగర్, రామంతాపూర్, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500013. **కొప్పుల సీమా** (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం.201, రెడ్డి రెసిడెన్సీ, అరుణోదయ నగర్, అనంతుల రాంగారెడ్డి గార్డెన్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500068.	09-10-2023	09-10-2023 నాటికి రూ.65,83,942/- మరియు దానిపై వడ్డీ.	04-01-2024

స్థిరాస్తి యొక్క వివరణ: ఎస్ఆర్ఓ ఉప్పల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ రెవెన్యూ మండలం, ఉప్పల్ కలాన్ మున్సిపాలిటీ, రామంతాపూర్ గ్రామం, ప్రగతినగర్, వార్డు నెం.3 వద్దగల 289చ.గ.లు లేదా 241చ.మీ.ల విస్తీర్ణపు సైట్ యొక్క సర్వే నెం.లు 47, 49 నుండి 53 మరియు 55 నుండి 67 పార్ట్స్‌లో ప్లాట్ నెం.74పైగల డోర్ నెం.3-18-74 గల ఇంటి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 30-0' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.75, **తూర్పు:** 75-0" వెడల్పురోడ్, **పడమర:** ప్లాట్ నెం.73.

తేది: 06-01-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

గటి
ఆల్ కార్గో గటి లిమిటెడ్
(గతంలో "గటి లిమిటెడ్"గా తెలిసినది)
CIN: L63011TG1995PLC020121
కార్పొరేట్ & రిజిస్టర్డు ఆఫీసు:
వెస్ట్రన్ పెర్ల్, 4వ అంతస్తు, సర్వేనెం.13(పి), కొండాపూర్,హైదరాబాద్, రంగారెడ్డి-500084, తెలంగాణ, ఇండియా.
E-mail: investor.services@allcargologistics.com Tel: 040 7120 4284
Toll Free No.: 1800 123 4284 | Website: www.gati.com

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సవరించబడ్డటుగా ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్")గా సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 30 మరియు 44తో [illegible] కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 110లోని నిబంధనలకు అనుసరించి పోస్టల్ బ్యాలెట్ (రిమోట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్ విధానం ద్వారా మాత్రమే) ద్వారా తీర్మానం ఆమోదం ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్నట్లుగా దిగువ వ్యాపారం కంపెనీ యొక్క సభ్యుల ఆమోదం కోరుతూ ఎక్స్‌ప్లనేటరీ స్టేట్‌మెంట్ ("పోస్టల్ బ్యాలెట్ నోటీసు") కోసం తేది 21 డిసెంబర్, 2023నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసు [illegible]

క్ర.సం.	వివరాలు	తీర్మానం రకం
1	కంపెనీ సెక్యూరిటీల జారీ ద్వారా నిధుల సమీకరణను ఆమోదించడానికి.	ప్రత్యేక తీర్మానం

కటాఫ్ తేది అనగా **29 డిసెంబర్, 2023** నాటికి నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("ఎన్ఎస్‌డిఎల్"), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") మరియు లింక్‌ఇన్‌టైమ్‌చే [illegible] పోస్టల్ బ్యాలెట్ నోటీసు ఇ-మెయిల్ ద్వారా మాత్రమే పంపబడినది.

ఇ-ఓటింగ్ వ్యవధి శనివారం, **06 జనవరి, 2024 (ఉ.9.00గం.లకు ఐఎస్‌టి)** ప్రారంభమగును మరియు **సోమవారం, 05 ఫిబ్రవరి, 2024 (సా.5.00గం.లకు ఐఎస్‌టి)**ముగియును. [illegible]

పోస్టల్ బ్యాలెట్ నోటీసు [illegible] www.gati.com పై, మరియు కంపెనీకి రిమోట్ ఇ-ఓటింగ్ సర్వీస్ ప్రొవైడింగ్ ఏజెన్సీ ఎన్ఎస్‌డిఎల్ యొక్క వెబ్‌సైట్: www.evoting.nsdl.com పై కూడా లభించును.

[illegible]

పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు బుధవారం, ఫిబ్రవరి 07, 2024 లేదా అంతకు ముందు ప్రకటించబడతాయి. రిమోట్ ఇ-ఓటింగ్ ఫలితాలు మరియు స్క్రూటినైజర్ నివేదిక కంపెనీ వెబ్‌సైట్: www.gati.com, ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్: www.evoting.nsdl.com [illegible]

ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసే/నవీకరించే విధానం క్రింది విధంగా ఉంది:

[illegible] rnt.helpdesk@linkintime.co.in [illegible]

పోస్టల్ రకం	అనుసరించాల్సిన ప్రక్రియ	ఫారాలు
ఫిజికల్	[illegible] rnt.helpdesk@linkintime.co.in [illegible]	
	పాన్, కంపెనీ వివరాలు, సంతకం, మొబైల్ నెంబర్, ఇ-మెయిల్ ఐడి మరియు చిరునామాను నమోదు చేయడానికి/మార్పు/నవీకరించడానికి ఫారమ్.	Form ISR-1
	కంపెనీల చట్టంలోని సెక్షన్ 72 ప్రకారం నామినేషన్ కోసం ఫారమ్.	Form SH-13
	నామినేషన్ నుండి వైదొలగడానికి డిక్లరేషన్ కోసం ఫారమ్.	Form ISR-3
	నామినేషన్ యొక్క రద్దు లేదా వైవిధ్యం కోసం ఫారం.	Form SH-14
	[illegible]	Form ISR-4
	పై పేర్కొనబడిన ఫారాలు https://www.gati.com/investor-relations/investor-documents/లో అందుబాటులో ఉన్నాయి.	
డీమ్యాట్	[illegible]	

రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఫలితాల సంబంధిత విషయాలు

ఎ) [illegible] **29 డిసెంబర్ 2023**, శుక్రవారం నాటికి కటాఫ్ తేది నాటికి [illegible]

బి) రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి శనివారం, **06 జనవరి, 2024 (ఉ.9.00గం.ల ఐఎస్‌టి)** నుండి ప్రారంభమగును మరియు సోమవారం, **05 ఫిబ్రవరి, 2024 (సా.5.00గం.ల ఐఎస్‌టి)** ముగుస్తుంది. [illegible]

సి) శుక్రవారం, **29 డిసెంబర్, 2023** నాటికి [illegible]

డి) [illegible]

ఇ) [illegible]

ఎఫ్) [illegible]

జి) స్క్రూటినైజర్ యొక్క నివేదికతో పాటుగా ప్రకటించిన ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.gati.com, ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్: www.evoting.nsdl.com [illegible]

హెచ్) [illegible] సోమవారం, **05 ఫిబ్రవరి, 2024** [illegible]

ఆల్‌కార్గో గటి లిమిటెడ్ కొరకు
(గతంలో "గటి లిమిటెడ్"గా తెలిసినది)
సం/-
ప్రదేశం: హైదరాబాద్ టి.ఎస్. మహేశ్వరి
తేది: 05 జనవరి, 2024 కంపెనీ సెక్రటరీ



పారదర్శకతకే పెద్దపీట

ఢిల్లీలో సీఎం బిజీబిజీ

యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ

నిధులు విడుదల చేయండి

తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద 2019-20, 2021-22 నుంచి 2023-24 వరకు సంవత్సరానికి రూ.450 కోట్ల చొప్పున ఇవ్వాల్సిన రూ.1,800 కోట్లను విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నుంచి తెలంగాణకు రావల్సిన రూ.2,233.54 కోట్లు త్వరగా విడుదల చేయాలని కోరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. దీనికి స్పందించిన యూపీఎస్సీ చైర్మెన్ నియామకాల ప్రక్రియపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. యూపీఎస్సీ చైర్మెన్, సభ్యుల నియామకంలో రాజకీయ ప్రమేయం ఉండదని, సమర్థత ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌తో పాటు సభ్యులకు శిక్షణ ఇస్తామనీ, సచివాలయ సిబ్బందికి అవగాహనా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ అజిత్ రెడ్డి, టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఢిల్లీలో సీఎం బిజీబిజీ

గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి న్యూఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు బిజీబిజీగా గడిపారు. తొలి రోజు రాష్ట్ర పునర్విభజన చట్టం సమస్యలపై చర్చించేందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పన కోసం జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను, హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి శాఖల మంత్రి హర్దీప్‌సింగ్ పురీతో భేటీ అయ్యారు.

రెండో రోజు శుక్రవారం యూపీఎస్సీ చైర్మెన్, కార్యదర్శితో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఆ తర్వాత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. అనంతరం శుక్రవారం రాత్రి ఆయన న్యూఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు.

రక్షణ శాఖ భూములు బదలాయించండి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆ భాగంలో మినహా స్కైవే నిర్మాణం పూర్తి కావస్తున్నందున ఆ భూమిని వెంటనే బదిలీ చేయాలని కోరారు. అందుకు రక్షణ శాఖ మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్-రామగుండంను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగు రోడ్డు జంక్షన్ వరకు ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని దానిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి విజప్తిచేశారు. నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్-44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర



ప్రతిపాదించామని, అందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెక్కర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజప్తి చేశారు. ముఖ్యమంత్రి విజప్తులకు రక్షణ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

కాళేశ్వరంపై న్యాయ విచారణ అనగానే

వణుకు మొదలైందా?

కేసీఆర్, కేటీఆర్‌కు మంత్రి కొండ సురేఖ కౌంటర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరంపై న్యాయ విచారణ అనగానే బీఆర్ఎస్‌కు వణుకు మొదలైందా? అని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ కేసీఆర్, కేటీఆర్‌ను ప్రశ్నించారు. అందులో ఎవరెవరి వాటా ఎంత? ప్రజాధనం ఎంత దుర్వినియోగ మైందో? అదంతా కక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. 'బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలు. ఎన్నికల ప్రచారంలో బీజేపీని ఎక్కడైన కేసీఆర్ విమర్శించారా? మోడీని పల్లెత్తు మాట అనలేదు. లిక్కర్ స్కాం ఎటు పోయింది? ఎవరు ఎవరితో అంట కాగారు? గోషా మహల్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదు. బంజారాహిల్స్‌లో ఎందుకు పోటీ చేసింది?' ఈ విషయంపై మాజీ మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 22 ల్యాండ్ క్రూజర్ వెహికల్స్ కొనుగోలు చేసింది నిజం కదా? విజయ వాడలో పెట్టింది నిజం కాదా? అని ప్రశ్నించారు. వీవీఐపీల భద్రతకు వాహనాలను కొనుగోలు చేయాలని కేబినేట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకుంటే.. అప్పుడే ఎందుకు ప్రజలకు వెల్లడించలేదని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు డబ్బుల్లే కుండా అప్పులు చేసిన మీ ప్రభుత్వమే కదా అని ఎద్దేవా చేశారు. శ్వేత పత్రాలతో ఎవరు భయపడుతున్నారో, రాష్ట్రా న్ని అప్పుల పాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. 'కాంగ్రెస్ వస్తే పరిశ్రమలు పోతాయి. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుంది' అంటూ ఎన్నికల్లో చేసిన విష ప్రచారాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు.

వంద రోజులు కూడా మించని ప్రభుత్వంపై కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. తొమ్మిదిన్నరేండ్లుగా ప్రజల సొమ్మును పంది కొక్కుల్లా మేసి అడ్డంగా బలిసిన బీఆర్ఎస్ నేతలకు ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయారని తెలిపారు. ప్రజలను క్యూలైన్లలో నిలబెట్టి ప్రజ లను గోస పెడు తున్నారంటూ కేటీఆర్ మాట్లాడం అహంకా రానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ఇంతకాలం దాచి పెట్టిన అక్రమాలన్నీ బయటపడుతున్నాయని చెప్పారు.

'హిట్ అండ్ రన్'కు రవాణాశాఖ సూచన

న్యూఢిల్లీ : హిట్ అండ్ రన్ కేసుల్లో కఠిన శిక్షలను నిరసిస్తూ ట్రక్కు డ్రైవర్లు ఇటీవల దేశ వ్యాప్త ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరిగిన వెంటనే ఆ విషయాన్ని అధికారులకు తెలియ జేసే సాంకేతిక వ్యవస్థను ట్రక్కు డ్రైవర్లు వినియోగించేందుకు అనుమతించాలని సూచించినట్టు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తద్వారా అటువంటి ఘటనను హిట్ అండ్ రన్' కింద పరిగణించకుండా ఉండవచ్చని తెలిపింది. ఈ అంశం కేంద్ర హెూంశాఖ పరిధిలోకి వస్తుందని.. తుది నిర్ణయం ఆ శాఖ తీసుకుంటుందని రవాణాశాఖ పేర్కొంది. 'ప్రమాదం జరిగిన అనంతరం బాధితు లకు సహాయం చేసేందుకు అక్కడే ఉంటే స్థానికులు వారిపై దాడి చేసే ప్రమాదం ఉందని ట్రక్కు డ్రైవర్లు భావిస్తున్నారు. దీనికి పరిష్కారంగా మనం సాంకేతి కతను ఉపయోగించుకోవచ్చు. ప్రమాదం జరిగిన వెంటనే ఆ విషయాన్ని అధికారు లకు తెలియజేసేం దుకు డ్రైవర్లు సాంకేతికత వాడు కోవచ్చు. ఆ తర్వాత ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి 25-50 కి.మీ పరిధిలో ఉన్న పోలీసులకు ఆ విష యాన్ని తెలియజేయవచ్చు. అటువంటి దాన్ని హిట్ అండ్ రన్' కేసుగా పరిగణనలోకి తీసుకో కుండా ఉండవ చ్చు' అని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని కేంద్ర హెూంశాఖకు సూచించామన్నారు.

కాంగ్రెస్‌కు

గుదిబండలా హామీలు

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

తెలిసీతెలియక ఇచ్చిన హామీలు కాంగ్రెస్‌కు గుదిబండలా మారాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే బీఆర్ఎస్‌ను రద్దు చేయమనడం కాంగ్రెస్‌కు సబబు కాదన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తే తమని ప్రశ్నించేవారు ఉండరనేదే వారి ఉద్దేశంలా ఉందన్నారు. తాము 420 గాళ్లమని వాళ్లకు వాళ్లే చెప్పుకునే విధంగా కాంగ్రెస్ వ్యవహారం ఉందని, వాళ్ల దొంగతనాన్ని వాళ్లే బయట పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పరిపాలన గొప్పతనంపై ప్రజల్లో చర్చ మొదలైందని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనన్నారు. పథకాల అమలుకు సమయం తీసుకుంటే తప్పులేదు కానీ, ప్రజలను ఎక్కువ కాలం మోసం చేయాలని చూస్తే సాధ్యం కాదన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్న కాంగ్రెస్ ఆ హామీని అటకెక్కించి, ప్రజల నుంచి బిల్లులు వసూలు చేస్తోందన్నారు. పైగా బిల్లు చెల్లించకపోతే వచ్చేనెల రెట్టింపు అవుతుందన్న రీతిలో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. పరిపాలన చేతకాకపోతే అనుభవిజ్ఞుల సహాయం తీసుకొని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.



మాటలో మనసునై...రేపెక్కడికెళ్తావ్..

వ్యాసాలు, అనువాద కథల సంపుటిలు ఆవిష్కరణ

- ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, ప్రొ. సూర్యా ధనంజయ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాటలో మనసునై వ్యాసాల సంపుటి, రేపెక్కడికెళ్తావ్ అనువాద కథల సంపుటిలను శుక్రవారం రవీంద్రభారతిలోని మినిహాల్‌లో డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ సూర్యా ధనుంజయ్ ఆవిష్కరించారు. ఆ రెండు పుస్తకాలనూ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌజ్, తెలంగాణ సాహితి సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులు చింతపట్ల సుదర్శన్, కవి యాకూబ్, సీఎస్.రాంబాబు, తంగిరాల చక్రవర్తి, పుస్తక రచయితలు డాక్టర్ రూప్‌కుమార్ డబ్బీకార్(రేపెక్కడికెళ్తావ్), కె.ఆనందాచారి(మాటలో మనసునై), తెలంగాణ సాహితి నాయకులు మోహన్‌కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. కె.ఆనందాచారి తన పుస్తకంలో సామాన్య విషయాల నుంచి అసామాన్య అంశాలను వెలికి తీశారని కొనియాడారు. ఆయన విమర్శకుడిగా, కవిగా, జర్నలిస్టుగా, మంచి వక్తగా రాణిస్తున్నారని ప్రశంసించారు. కన్నీళ్లు, నవ్వు, వాన, తదితర వస్తువులను ఎంచుకుని తన అంతరంగ తరంగాల్లో భిన్న కోణాలను స్పర్శించారని చెప్పారు. అత్యంత సంక్షిప్తంగా, సూటిగా రెండు, మూడు పేజీల్లో వ్యాసాలను కూర్చటం రచనపట్ల పట్టు, అనుభవం వల్లనే సాధ్యమవుతుందన్నారు. దేశంలోని వివిధ భాషల్లో వచ్చిన లౌకిక సాహిత్యంలో సారూప్యత ఉందనే విషయం రూప్‌కుమార్ అనువాద కథల సంపుటిలో స్పష్టంగా కనిపించిందన్నారు. తెలుగు సాహిత్యప్రియులు కచ్చితంగా చదవాల్సిన కథల సంపుటి అన్నారు. ఓనా చిట్టి తండ్రి కథలో కుటుంబ బాంధవ్యాలను చాలా చక్కగా వర్ణించారని కొనియాడారు. నరేటివ్ టెక్నిక్స్‌ను పట్టుకోవడంలో రచయిత కృషి అభినందనీయమని ప్రశంసించారు. ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ మాట్లాడుతూ..రెండు పుస్తకాల శీర్షికలు బాగున్నాయన్నారు. పద్మశ్రీ, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీతలైన రచయితకు చెందిన 15 భాషలకు చెందిన కథలను సెలెక్ట్ చేసుకుని కథలను వర్ణించిన తీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. ఆలోచనను రేకెత్తించేలా, గుండెను పించేసేలా కథలున్నాయని ప్రశంసించారు. అస్థిత్వమూలాల కథ బాగుందనీ, అది చదివే సమయంలో తన తల్లి కండ్ల ముందు కదలాడిందని చెప్పారు. చింతపట్ల సుదర్శన్ మాట్లాడుతూ..అనువాదం క్లిష్టమైన ప్రక్రియ అన్నారు. కథల సంపుటికి భారతీయ సమాజాన్ని ప్రతిబింబించేలా, ప్రతి కథనూ చదివిపించేలా ఆనందాచారి అద్భుతంగా ముందుమాట రాశారని ప్రశంసించారు.

అందోల్ ప్రజలు జీవితాన్నిచ్చారు.. రుణపడి ఉంటా

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ప్రజలు తనకు జీవితాన్ని ఇచ్చారని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17,18 వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను అందిస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పి.. అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం పెంపును అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. మిగతా నాలుగు గ్యారంటీల అమలు కోసం ప్రజల ముందుకు ప్రభుత్వాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ప్రజా పరిపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు తీసుకొని అర్హులకు న్యాయం అందిస్తామన్నారు. జోగిపేట పట్టణ అభివృద్ధికి తాను కృషి చేస్తానని, ఇండ్లులేని నిరుపేదలున్నారనీ, వారికి త్వరలో ఇండ్లు అందిస్తామని చెప్పారు. ఈనెల 6 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిలో అర్హులైన వారిని ఎంపిక చేసి వారందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తామన్నారు. కాగా, 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, 18వ వార్డు కౌన్సిలర్ యస్.సురేందర్‌గౌడ్ మంత్రి దామోదర్‌కు శాలువాలు, పుష్పగుచ్చాలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సిరంగీ, ఆర్డీవో పాండు, డీఎస్పీ రమేష్, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య కమిషనర్ తిరుపతి, ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్. కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కమ్యూనల్, కార్పొరేట్ శక్తులను నిలువరించాలి

- రణం లేని మరణం మనకొద్దు..
- పోరాడి హక్కుల్ని సాధించుకుందాం... : సీఐటీయూ నిర్వహించిన ఇష్టాగోష్టిలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది. తిరిగి మరో సారి అధికారంలోకి రావటం కోసం కొత్త కొత్త వేషాలతో ప్రజల ముందుకు వస్తున్నది. భావోద్వేగాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని కుయుక్తులు పన్నుతున్నది. ఇది దేశ ఐక్యతకు ప్రమాదకరం.దీన్ని నిలువరించాల్సిన బాధ్యత కార్మిక వర్గానిదే. అందుకు ఐక్య ఉద్యమాలే మార్గం. పోరాడి సాధించుకున్న హక్కులను సైతం మోడీ ప్రభుత్వం హరిస్తున్న నేటి పరిస్థితుల్లో రణం లేని మరణం మనకొద్దంటూ పోరాటాలకు పదును పెడదాం. కార్మిక వర్గం పక్షాన నికరంగా నిలబడదాం'. అంటూ కార్మిక సంఘాలు ప్రతిన బూనాయి. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.."కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామం"టూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయా సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సర్కారు దృష్టికి తీసుకుపోవాలని తీర్మానించారు.

శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు అధ్యక్షతన 'కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాలతో ఇష్టాగోష్టి'ని నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ దేశంలో మరో మారు భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

దీంతో కార్మికులు,రైతులు, కూలీలు, మొత్తం ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలు కనుమరుగైతాయని చెప్పారు. ఇలాంటి సమయంలోనే కార్మిక వర్గం మరింత చైతన్యంతో ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో కూడా మతతత్వ శక్తుల బలం పెరిగిందన్నారు. ఈ ప్రమాదాన్ని గమనించకపోతే..తప్పు చేసిన వారమవుతామని హెచ్చరించారు.

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా అది అనుసరిస్తున్న విధానాలపై చార్జిషీట్ ప్రకటిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరో సారి లబ్దిపొందేందుకు 'అక్షింతల' కార్యక్రమాన్ని బీజేపీ చేపడుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై క్షేత్ర స్థాయి వరకు 50లక్షల కుటుంబాలను కలిసి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు.

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసఫ్, బాలరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి ప్రజా పోరాటాలంటే..దున్నపోతుమీద వర్షం పడ్డట్టుగా ఉందని విమర్శించారు.బీజేపీ అధికారంలో ఉన్నంత కాలం కార్మికులకు, రైతులకు పేదలకు మేలు జరగదని చెప్పారు. అది కార్పొరేట్ల ప్రయోజనాలకోసమే పని చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డులో అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేండ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరించాయని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలు నెరవేరుస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక నియంతను ఓడించాం.మోడీని కూడా ఓడించాల్సిందేనన్నారు. అనురాధ మాట్లాడుతూ పాలకులు ఎవరైనా వారి వర్గ ప్రయోజనం ఒకటేనన్నారు.

హెచ్ఎంఎస్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు హరించే ఏ ప్రభుత్వమైనా..దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిందేనని చెప్పారు.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ప్రమాదాన్ని నిలువరించకపోతే..దేశం కష్టాల పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఏఐయూటీయూసీ నాయకులు భరత్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసే వరకు పోరాటాలు నిర్వహించాలని కోరారు.

తీర్మానాలు...

- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ శక్తులను ఓడించాలి.
- రాష్ట్రంలో కార్మిక శాఖ మంత్రిని ప్రకటించాలి
- కనీస వేతనాల బోర్డుతో పాటు అన్ని బోర్డులలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మిక సంఘాలతో చర్చలు జరపాలి
- లేబర్ కోడ్లను అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి.

సీజీ కాన్ఫెడరేషన్ నాయకులు వి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశాన్ని కాపాడుకోవాల్సిన అవశ్యకత కార్మిక వర్గంపై ఉందన్నారు. మతతత్వాన్ని నిలవరించటమంటే..సెక్యులరిజాన్ని కాపాడుకోవటమేనన్నారు.

గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ కొత్త కొత్త వేషాలతో మోడీ ప్రజలను మాయ చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డిఫెన్స్ ఫెడరేషన్ నాయకులు చంద్రయ్య, ఎం. ఉమా నాగమణి(ఐఎన్‌టీయూసీ), ఎస్ఎల్ పద్మ, అరుణ(ఐఎఫ్‌టీయూ), ఎంకె. బోస్ (టీఎన్‌టీయూసీ), ఎంవి. హరీష్ బాబు, తిలక్ (ఆర్బీఐ ఎంప్లాయీస్ అసోసియేషన్), కృష్ణ మోహన్ (కార్పొరేషన్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్), ఎం, జనార్ధన్రెడ్డి, నర్సింగరావు (పెన్షనర్స్), టి. సురేష్‌కుమార్ (పోస్టల్ పెన్షనర్స్), ఎ. నాగేశ్వరరావు, భానుకిరణ్ (టీఎంఎస్ఆర్), ఎండి, సర్దార్ (పీఏసీఎస్), సీఐటీయూ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ జె. వెంకటేష్, ఎస్.వి రమ, వంగూరు రాములు, జె. మల్లిఖార్జున్, వీఎస్. రావు, బి. మధు, కె. ఈశ్వర్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సుధాకర్, జె. కుమార్ స్వామి, ఎ. సునీత తదితరులు పాల్గొన్నారు. చివరగా జాతీయ క్యాంపెయిన్‌లో భాగంగా రాష్ట్ర కార్మిక సమస్యలపై కార్యాచరణ నివేదికను పాలడుగు భాస్కర్ ప్రతిపాదించగా నేతలందరూ ఆమోదించారు.

మల్లికార్జున్ ఖర్గేతో వైఎస్ షర్మిల భేటీ

బాధ్యతల అప్పగింతపై చర్చలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. గురువారం కాంగ్రెస్‌లో చేరిన షర్మిల, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను శుక్రవారం కలిశారు. ఈ సమావేశంలో ఏపీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్కం ఠాగూర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. అనంతరం వైఎస్ షర్మిల మీడియాతో మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించే అంశంపై చర్చలు జరుగుతు న్నాయనీ, ఒకట్రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని అన్నారు.

తనకు ఏ బాధ్యతలు ఇచ్చినా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌ను కూడా షర్మిల కలిశారు.

రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఓటుకు నోటు కేసును విచారించే ట్రయల్ కోర్టు పరిధిని సవాలు చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. న్యాయవాది-ఆన్-రికార్డ్‌లోని కుటుంబ సభ్యుని మరణం కారణంగా విచారణను వాయిదా వేయడానికి ధర్మాసనం అంగీకరించింది. ట్రయల్ కోర్టు అధికార పరిధిని ప్రశ్నిస్తూ తన రివిజన్ పిటిషన్‌ను కొట్టివేస్తూ జూన్ 2021లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఎ.రేవంత్ రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

సంపాదకీయం

విన్నపాలతో సరిపుచ్చొద్దు...

'విన్నపాలు వినవలె...' అంటూ వాగ్గేయకారుడు అన్నమాచార్యులు ఏడుకొండల వాడిని వేడుకొన్నాడు. 'ఎవడబ్బ సొమ్మనీ కులుకుతూ తిరిగేవు రామచంద్రా...' అంటూ భక్త రామదాసు భద్రాద్రి రాముడిని ప్రశ్నించాడు. ఈ రెండింటిలో మొదటిది విజ్ఞాపన పత్రం లాంటిదైతే.. రెండోది ప్రశ్నించే తత్వం, పోరాట రూపం లాంటింది. ఇప్పుడు రాష్ట్రంలో 'నెల బాలుడు'లాంటి రేవంత్ ప్రభుత్వం... కేంద్ర ప్రభుత్వం వద్దకు పోయింది. తెలంగాణకు ఆర్థిక సాయాలను అందించండి, గ్రాంట్లను, ఇతర బకాయిలను ఇప్పించండి, ఏపీతో ఉన్న ఆస్తుల విభజనకు సహకరించండి, అదనంగా ఐపీఎస్‌లను కేటాయించండంటూ ముఖ్యమంత్రి, సీనియర్ మంత్రులు మోడీ సర్కారుకు మొరపెట్టుకున్నారు. కేంద్ర మంత్రులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలిచ్చి సత్కరించారు. ఆ తర్వాత వారి చేతుల్లో వినతిపత్రాలు, విజ్ఞాపనలతో కూడిన లేఖలను పెట్టారు.

> మోడీ సర్కార్... మన రాష్ట్రం పట్ల దారుణమైన వివక్షను, అంతకుమించిన నిర్లక్ష్యాన్ని చూపుతున్న తరుణంలో రేవంత్ సర్కార్, కేవలం వినతిపత్రాలతో సరిపుచ్చితే సమస్య పరిష్కారం కాదు.. కాజాలదు. బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని ముల్లుగర్రతో పొడిచినప్పుడే అది ముందుకు కదులుతుందనే వాస్తవాన్ని మనం మరువరాదు. ప్రజల్ని ప్రతిపక్షాల్ని కలుపుకునే చేసే పోరాటాలు, ఆందోళనలే అలాంటి ముల్లుగర్రలు. గతంతో రాష్ట్రాల హక్కులు, సమాఖ్య వ్యవస్థ బలోపేతం తదితరాంశాలపై కేరళ సీఎం పినరయి విజయన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బైఠాయించి మోడీ సర్కార్ వైఖరిని దునుమాడిన సంగతి మనకెరుకే.

కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం.. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వంతో మైత్రీ, సయోధ్య నెరపటాన్ని మనం కచ్చితంగా తప్పు పట్టాల్సింది కాదు. ఆ రకంగా రేవంతుడు చొరవ చూపటాన్ని అభినందించాల్సిందే.



అయితే గత పదేండ్ల మోడీ సర్కారు రాష్ట్రాల పట్ల అనుసరిస్తున్న తీరును చూసిన వారెవరికైనా... ఈ విజ్ఞాపన, వినతిపత్రాలతో పని కాదన్న సంగతి ఇట్టే తెలిసిపోతుంది. దీన్ని మరింత లోతుగా పరిశీలిస్తే, గత బీఆర్ఎస్ సర్కారు సైతం రాష్ట్రానికి సంబంధించిన అనేకాంశాలపై పలు దఫాలుగా వందలకొద్దీ వినతులను సమర్పించింది. ఆనాటి సీఎం కేసీఆర్ సహా మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీలు అనేకసార్లు మోడీ సాబ్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. అయినా '.....పై వానపడ్డ' చందాన కేంద్రం మన మాటలను లెక్కజేస్తే కదా..? విభజన హామీలను తుంగలో తొక్కటం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తామన్న వాగ్దానాన్ని గాలికొదిలేయటం, ఒక్క నవోదయ పాఠశాలనూ ఇవ్వకుండా మొండి చేయి చూపటం, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై రిక్త హస్తమివ్వటం, నిటి అయోగ్ చెప్పినా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకు నయా పైసా ఇవ్వకపోవటం, తెలంగాణ లోని సాగునీటి ప్రాజెక్టుల్లో ఒక్కటంటే ఒక్కదానికి కూడా జాతీయ హోదా ఇవ్వకుండా చోద్యం చూడటం లాంటివి ఎన్నో ఎన్నెన్నో. ఈ ఉదాహరణలు చాలు కేంద్రం తెలంగాణ పట్ల ఎంత వివక్ష చూపిందో చెప్పటానికి.

ఇక నిధుల విషయంలో మోడీ సర్కార్ మనకు చేసిన మోసం అంతా ఇంతా కాదు. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన రూ.1,350 కోట్లను (2019 నుంచి 2023 వరకు రావాల్సినవి) కేంద్రం పెండింగ్‌లో ఉంచారు. నిటి అయోగ్ సిఫారసుల ప్రకారం మిషన్ భగీరథ నిర్వహణ కోసం తెలంగాణకు విడుదల చేయాల్సిన రూ.19,205 కోట్లకు బీజేపీ ప్రభుత్వం ఎగనామం పెట్టటం దారుణం. 2014-15లో రాష్ట్రానికి రావాల్సిన రూ.495 కోట్ల సీఎస్ఎస్ (కేంద్ర ప్రాయోజిత పథకాలు) నిధులను ఏపీకి బదలాయించిన మోడీ సర్కార్... వాటిని ఇప్పటి వరకూ తిరిగివ్వలేదు. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి రూ.1,093 కోట్ల సాయం చేయాలంటూ పదిహేనో ఆర్థిక సంఘం చేసిన సిఫారసును కేంద్రం పెడచెవిన పెట్టటం గమనార్హం. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో ఇవ్వాల్సిన ఆర్థిక సాయాలకు భారీగా కోతలేయటం తెలంగాణ పట్ల కేంద్రం చూపుతున్న వివక్షకు పరాకాష్ట.

ఈ రకంగా మోడీ సర్కార్... మన రాష్ట్రం పట్ల దారుణమైన వివక్షను, అంతకుమించిన నిర్లక్ష్యాన్ని చూపుతున్న తరుణంలో రేవంత్ సర్కార్, కేవలం వినతిపత్రాలతో సరిపుచ్చితే సమస్య పరిష్కారం కాదు.. కాజాలదు. బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని ముల్లుగర్రతో పొడిచినప్పుడే అది ముందుకు కదులుతుందనే వాస్తవాన్ని మనం మరువరాదు. ప్రజల్ని, ప్రతిపక్షాల్ని కలుపుకునే చేసే పోరాటాలు, ఆందోళనలే అలాంటి ముల్లుగర్రలు. గతంతో రాష్ట్రాల హక్కులు, సమాఖ్య వ్యవస్థ బలోపేతం తదితరాంశాలపై కేరళ సీఎం పినరయి విజయన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బైఠాయించి మోడీ సర్కార్ వైఖరిని దునుమాడిన సంగతి మనకెరుకే. అందుకే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే రకమైన పోరుబాటను ఎంచుకోవాలి. అప్పుడే పన్నులు, నిధుల్లో మన వాటా మనకు దక్కుతుందనే విషయాన్ని గుర్తెరగాలి.

వలసాధిపత్యం లక్ష్యంగా విద్యావిధానం



ప్రభాత్ పట్నాయక్

కేవలం సాయుధ బలంతోనో, లేక ఆర్థిక శక్తితోనో మాత్రమే సామ్రాజ్యవాదం మూడవ ప్రపంచ దేశాల మీద తన పెత్తనాన్ని సాగిస్తుందనుకోవద్దు. భావజాల రంగంలో సైతం తన ఆధిపత్యాన్ని నెలకొల్పి, తద్వారా తాను ఏ విధంగా కోరు కుంటోందో, అదేమాదిరిగా బాధిత దేశాల ప్రజలు ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకునేలా ప్రభావితం చేస్తుంది. అందుచేత మూడవ ప్రపంచ దేశాలలో స్వాతంత్ర్యం నెలకొనాలంటే ముందుగా ఆ దేశాల ప్రజల మనసుల మీద ఉన్న వలసాధిపత్యాన్ని వదిలించు కోవాలి. సామ్రాజ్యవాద వక్రీకరణల తెరలను చీల్చుకుని ఆ ప్రజలు వాస్తవం ఏమిటో గ్రహించగలగాలి. వలసవాద వ్యతిరేక పోరాటం ఈ వాస్తవాన్ని గుర్తించింది. నిజానికి ఈ చైతన్యం ఉదయించినప్పుడే ఆ పోరాటం మొదలైంది. ఐతే, రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినంత మాత్రాన సామ్రాజ్యవాద ఆధిపత్యం అంతటితో ముగిసిందని అనుకోరాదు. కొత్తగా స్వతంత్రం పొందిన దేశాల్లో సామ్రాజ్యవాదపు తప్పుడు భావజాల ప్రభావాన్ని అంతం చేసే విధంగా అక్కడ విద్యా వ్యవస్థ నిరంతరం పాటుపడాల్సి వుంటుంది. ఇది జరగాలంటే మనదేశంలోని విద్యా వ్యవస్థల్లో బోధనాంశాలు, పాఠ్యాంశాలు సామ్రాజ్యవాద దేశాల్లోని విద్యావ్యవస్థల్లో బోధించే వాటికి భిన్నంగా ఉండాలి. సాంఘిక శాస్త్రాలలో, భాష, లలిత కళలు తదితర అంశాలలో మనదేశ వర్తమానాన్ని అర్థం చేసుకోవాలంటే వలస పాలనలోని మన గతాన్ని, ఆ పాలన ఫలితాలను సక్రమంగా అర్థం చేసుకోవాల్సిందే.అయితే, సామ్రాజ్యవాద దేశాలలోని విశ్వవిద్యాలయాలు వలస పాలనకు సంబంధించిన గతంతో సంబంధం లేకుండా మన వర్తమానాన్ని వివరించడానికి పూనుకుంటాయి. మన దేశం వెనుకబడిపోడానికి కారణాలు మన సోమరితనమనో, మనకు వ్యాపార దక్షత లేకపోవడమనో, మన మూఢ విశ్వాసాలనో, లేకపోతే మన అధిక జనాభా అనో చెప్తాయి. ఇక ప్రకృతిశాస్త్రాల విషయంలో కూడా మూడో ప్రపంచ దేశాల విశ్వవిద్యాలయాలలోని పాఠ్యాంశాలు సామ్రాజ్యవాద దేశాలలోని పాఠ్యాంశాలు ఒకేమాదిరిగా ఉండకూడదు. ఐన్‌స్టీన్ సిద్ధాంతంలోనో,క్వాంటం ఫిజిక్స్‌లోనో సామ్రాజ్య వాద భావజాలం ఉందని చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. సామ్రాజ్యవాద దేశాలలో శాస్త్రవిజ్ఞానం ప్రాధాన్యతలు, సవాళ్లువేరు,మూడవ ప్రపంచదేశాలలో ప్రాధాన్యతలు, సవాళ్లువేరు.ఇరవయ్యో శతాబ్దపు ప్రముఖ మార్క్సిస్టు మేధావి, బ్రిటిష్ శాస్త్రవేత్త అయిన జెడి బెర్నెల్ అభిప్రాయం ఇది.

మూడవప్రపంచ దేశాల విశ్వవిద్యాలయాలలో కోర్సులు, పాఠ్యాంశాలు అచ్చం సామ్రాజ్యవాద దేశాల యూనివర్సి టీలలోని కోర్సుల మాదిరిగానే ఉండాలనుకోవడమే సామ్రాజ్యవాద భావజాలపు ఆధిపత్యానికి నిదర్శనం. నయాఉదారవాద విధానాలకు పూర్వ కాలంలో మన దేశ విద్యావిధాన రూపకర్తలకు ఈ విషయం అవగాహనలో ఉంది. ఆ కాలపు విద్యావ్యవస్థలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, ఆ విద్యావిధానపు దార్శనికతలో లోపం ఉందని చెప్పలేం. నయా ఉదారవాద విధానాలు మొదల య్యాక పరిస్థితులలో మార్పులు చోటు చేసుకోవడం మొదలైంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో భారత బడా బూర్జువావర్గం పెనవేసుకుపోవడం మొదలైంది. మనదేశంలోని ఉన్నత మధ్యతరగతి యువతబహుళజాతి కార్పొరేషన్లలో ఉద్యోగాల కోసం వెంపర్లాడడం పెరిగిపోయింది. విదేశీ మార్కెట్లకు సరుకులను ఎగుమతి చేయడం మీద, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం మీద అంతకంతకూ మన దేశాభివృద్ధి ఆధారపడడం మొదలైంది. ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు సైతం మళ్ళీ ఈస్టిండియా కంపెనీని మన దేశానికి ఆహ్వానించాలని సూచించేదాకా పోయారు.

నయా ఉదారవాదం అంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం. ఈ ఆధిపత్యం ప్రపంచం అంతటా ఒకే విధంగా ఉండే సాంకేతిక యాజమాన్యంతో ముడిపడింది. అందుచేత ప్రపంచవ్యాప్తంగా ఒకేరూపంలో ఉండే విద్యా విధానం కావాలన్న ఒత్తిడిపెరిగింది.ఆ విధమైన విద్యా విధానం ఉంటేనే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి కావలసిన సాంకేతిక నిర్వహణాధిపత్యం ప్రపంచమంతటా నెలకొల్పడం సాధ్యపడుతుంది. అటువంటి విద్యా విధానం సామ్రాజ్యవాద దేశాలలో తయారైందే అయివుండాలి.ఇప్పుడు విద్యావిధానం విద్యార్థుల మెదళ్లను సామ్రాజ్య వాద ప్రభావం నుండి బైటకు తేవడం అనే లక్ష్యంతో కాకుండా,మళ్ళీ వారిని సామ్రాజ్యవాద బంటుల మాదిరిగా తయారుచేసే లక్ష్యంతో రూపొందుతోంది.

ఈ సంగతిని దృష్టిలో ఉంచుకునే గత యుపిఎ ప్రభుత్వం భారతదేశంలో తమ బ్రాంచిలను నెలకొల్పాలని విదేశీ యూనివర్సిటీల ను ఆహ్వానించింది. మన దేశంలోని కొన్ని యూనివర్సిటీలను దత్తత తీసుకుని వాటిని విదేశీ యూనివర్సిటీల మాదిరిగా తీర్చిదిద్దాలని కోరింది.ఆ విధంగా ఇక్కడికి ఆహ్వానించబడిన ఆక్స్‌ఫర్డ్, హార్వార్డ్, కేంబ్రిడ్జ్ వంటి విదేశీ యూని వర్సిటీలు ఇక్కడి సిలబస్‌ను అనుసరించనవసరం లేదని, తమ తమ దేశాల్లో అమలు చేసే సిలబస్‌నే ఇక్కడ కూడా అమలు చేయాలనికోరింది. భారతీయ యూనివర్సిటీలలో,సామ్రాజ్య వాద దేశాలలోని యూనివర్సిటీలలో ఏకరూప



> ఈ విద్యావిధానం చాలా స్వల్పకాలం మాత్రమే ఉనికిలో ఉండగలదు. ఈ దేశపు యువత తాము అనుభవిస్తున్న నిరుద్యోగం గురించి, దుర్భర దారిద్ర్యం గురించి, అటువంటి పరిస్థితి ఏర్పడడానికి కారణం గురించి ప్రశ్నలు అడగడం మొదలవగానే ఈ విద్యావిధానం చివరి ఘడియలు మొదలౌతాయి. నయా ఉదారవాద విధానానికి ప్రత్యామ్నాయంగా ఒక అభివృద్ధి పంథాను అన్వేషించడం మొదలవగానే, దానిలో భాగంగానే ప్రత్యామ్నాయ విద్యావిధానం ఎలా ఉండాలన్న అన్వేషణ కూడా మొదలౌతుంది. సామ్రాజ్యవాద భావజాలం నుండి బయటపడటం అనే ఎజెండా జాతీయోద్యమ కాలంలో వచ్చిన మాదిరిగానే మళ్ళీ ముందుకొస్తుంది

బోధనాంశాలు, సిలబస్‌లు ఉండే విధంగా ఒక ప్రక్రియ మొదలైంది.అంటే వలసవాద భావజాలం నుండి బయట పడడానికి అంతవరకూ జరిగిన కృషిని తిరగదోడే క్రమం మొదలైంది. పార్లమెంటులో మన మానవ వనరుల అభివృద్ధిమంత్రి మన దేశంలో హార్వార్డ్ తరహా విద్యను అందించడమే తమప్రభుత్వ లక్ష్యమని,అటువంటి చదువులకోసం భారతీయ విద్యార్థులు విదేశాలకు పోవలసిన అవసరమే లేకుండా చేస్తామని ప్రకటించారు కూడా.

యుపిఎ ప్రభుత్వం ప్రారంభించిన ఈ ప్రక్రియను ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చాక చాలా వేగంగా కొనసాగించింది. ఈ ప్రభుత్వం తెచ్చిన జాతీయ విద్యావిధానం సామ్రాజ్యవాద దేశాల విద్యావ్యవస్థ మాదిరిగానే ఉండే వ్యవస్థను ఇక్కడ నెలకొల్పడం అనే భావనకు అధికారికంగా ముద్ర వేసింది. అంటే ఉమ్మడి బోధనాంశాలు,కోర్సులు ఇక్కడ నిర్వహించాల్సి వుంటుంది. విదేశీ యూనివర్సిటీల మాదిరిగా ఇక్కడ కూడా యూనివర్సిటీలను నిర్వహించడం కోసం రెండు నిర్ణయాత్మక చర్యలను తీసుకుంది. ఈ దేశంలో సామ్రాజ్యవాద భావజాల ఆధిపత్యానికి ప్రత్యామ్నాయాన్ని పెంపొందిస్తున్న యూనివర్సిటీలను నాశనం చేయడం మొదటి చర్య. ఈ చర్యలు అంతర్జాతీయ ప్రపంచపు దృష్టిలో కూడా పడ్డాయి. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జాదవ్‌పూర్ యూనివర్సిటీ వంటివి ఇందుకు ఉదాహరణలుగా మనం చూడవచ్చు.

> వలసవాద మనస్తత్వాన్ని ఎక్కించుకునే ఈ క్రమంలో మరో ధోరణి కూడా ఉంది. సామాజిక శాస్త్రాలని, భాషా కోర్సులను మొత్తంగానే రద్దు చేయడమో, లేక అప్రధానమైన కోర్సులుగా దిగజార్చడమో చేసి వాటి స్థానంలో పూర్తిగా ఉపాధి సాధన లక్ష్యంతో ఉండే మేనేజిమెంటు, కాస్ట్ అకౌంటెన్సీ వంటి కోర్సులను ప్రోత్సహించడం. అందువలన యువత సమాజం గురించి ఏ ప్రశ్నలూ అడగరు. ఈ విషయంలో అటు హిందూత్వ శక్తులకి, ఇటు కార్పొరేట్లకి ఉమ్మడి ప్రయోజనం ఉంది. వాళ్ళకి పూర్తిగా వ్యక్తిగత ప్రయోజనాలే లక్ష్యంగా ఉండే విద్యార్థులు, సామాజిక పరిణామాల గురించి ఎటువంటి ప్రశ్నలూ అడగనివారు కావాలి. ఈ ధోరణి కూడా ఇప్పుడు వేగంగా బలపడుతోంది.

ఇక రెండవది : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా ఒత్తిడి చేసి మన దేశంలోని యూనివర్సిటీలు దేనికదే విదేశీ యూనివర్సిటీలతో చర్చలు జరిపి విదేశీ యూనివర్సిటీలలోని కోర్సులనే ఇక్కడ మక్కికి మక్కీగా అమలు చేయడం. ఒక్కటే తేడా ఏమంటే విదేశీ కోర్సులతోబాటు వేద గణితం వంటి కొన్ని కోర్సులను కూడా చేర్చాలని యుజిసి ఒత్తిడి చేస్తోంది. కొన్ని విదేశీ యూనివర్సిటీలు ఇందుకు ఒప్పుకోవడం లేదు. ఐతే త్వరలోనే ఇటువంటి విషయాల్లో కూడా ఒక అంగీకారం కుదురుతుంది. ఫలితంగా మన యూనివర్సిటీలలో నయా ఉదారవాదంతోబాటు హిందూత్వ భావజాలం కూడా కలగలిపిన కోర్సులు తయా రౌతాయి. మన దేశం ప్రాచీన కాలంలో ఎంత ఘనకీర్తి కలిగివుందో తెలుసుకుంటూనే సామ్రాజ్యవాద భావజాల ఆధిపత్యంలోకి మన యువత మెదళ్లు పోతాయి. అటువంటిదానికి సామ్రాజ్యవాదం పెద్దగా అభ్యంతరం చెప్పదు.

వలసవాద మనస్తత్వాన్ని ఎక్కించుకునే ఈ క్రమంలో మరో ధోరణి కూడా ఉంది. సామాజిక శాస్త్రాలని, భాషా కోర్సులను మొత్తంగానే రద్దు చేయడమో, లేక అప్రధానమైన కోర్సులుగా దిగజార్చడమో చేసి వాటి స్థానంలో పూర్తిగా ఉపాధి సాధన లక్ష్యంతో ఉండే మేనేజిమెంటు, కాస్ట్ అకౌంటెన్సీ వంటి కోర్సులను ప్రోత్సహించడం. అందువలన యువత సమాజం గురించి ఏ ప్రశ్నలూ అడగరు. ఈ విషయంలో అటు హిందూత్వ శక్తులకి, ఇటు కార్పొరేట్లకి ఉమ్మడి ప్రయోజనం ఉంది.వాళ్ళకి పూర్తిగా వ్యక్తిగత ప్రయోజనాలే లక్ష్యంగా ఉండే విద్యార్థులు,సామాజిక పరిణామాల గురించి ఎటువంటి ప్రశ్నలూ అడగనివారు కావాలి. ఈ ధోరణి కూడా ఇప్పుడు వేగంగా బలపడుతోంది.

దేశంలో రాజకీయంగా కార్పొరేట్-హిందూత్వ శక్తులు ఏ విధంగా రాజకీయ ఆధిపత్యాన్ని సాధించాయో, దానికి ప్రతిరూపమే ప్రస్తుత విద్యావిధానం. ఇది మళ్ళీ మన ప్రజల మనస్సులను వలసాధిపత్యానికి లోబడేలా చేస్తుంది. కార్పొరేట్లు సరిగ్గా ఇదే కోరుకుంటున్నారు. ఇక హిందూత్వ శక్తుల విషయానికి వస్తే వారేనాడూ స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వా ములుగా లేరు. దేశ నిర్మాణం అనే విషయం వారికేనాడూ అర్థం కాలేదు, కాదు కూడా. సామ్రాజ్యవాదం ప్రభావం ఏమిటో, ఆ ప్రభావం నుండి మన ప్రజలను ఎందుకు బయటకు తీసుకురావాలో అది కూడా వాళ్ళకి బోధపడే విషయం కాదు. కేవలం మన ప్రాచీన కాలపు ఘన కీర్తి గురించి కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసే చదువులు ఉంటే చాలు.అందుకే కోర్సులలో సామ్రాజ్య వాద భావజాలం నిండి వున్నా, దానితోబాటు కొంత వైదిక పరిజ్ఞానాన్ని జోడిస్తే చాలు వాళ్ళకి. ప్రస్తుతం మన దేశంలో అమల్లోకి వస్తున్న విద్యావిధానం సరిగ్గా ఇటువంటిదే.

ఈ కార్పొరేట్-హిందూత్వ కూటమి అనేది నయా ఉదారవాదంలో తలెత్తిన సంక్షోభం కారణంగా ఏర్పడింది. సంక్షోభం పెరుగుతున్న నేపథ్యంలో తమ ఆధిపత్యం కొనసాగాలంటే అందుకు హిందూత్వ శక్తుల తోడ్పాటు అవసరం అని కార్పొ రేట్లు గుర్తించాయి. అదే మాదిరిగా, ప్రస్తుత జాతీయ విద్యావిధానం కూడా దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి కాకుండా, సంక్షోభకాలంలో తమ భావజాల ఆధిపత్యాన్ని కొనసాగించే లక్ష్యంతో రూపొందింది.అందుచేత ఈ విధానం భావాలను వికసించ నివ్వకుండా నాశనం చేస్తుంది. ప్రశ్నలు లేవనెత్తనివ్వదు. సత్యాన్ని తెలుసుకోనివ్వదు.ఈ విధానం చాలా గొప్పగా చూపి ంచే "ఉపాధి కల్పన లక్ష్యం " అనేది కొద్దిమందికి మాత్రమే లాభిస్తుంది.నిజానికి నయాఉదారవాద సంక్షోభం పెరుగుతున్నకొద్దీ ఉపాధి అవకాశాలు తరిగి పోతాయి. దానికి అనుగుణంగానే ప్రస్తుత జాతీయ విద్యా విధానం అంతకంతకూ ఎక్కువమంది యువతను విద్యకు దూరం చేస్తుంది.మత విద్వేష విషంతో వారి మెదళ్ళను నింపి వాస్తవజీవిత సమస్యలపై చర్చ జరగకుండా వారి దృష్టిని మళ్ళిస్తుంది.తమ ఫాసిస్టు గూండా దాడులలో పాల్గొనడానికి చౌకగా దొరికే కూలీలుగా వారిని వాడుకుంటుంది. అందుచేత ఈ విద్యావిధానం చాలా స్వల్పకాలం మాత్రమే ఉనికిలో ఉండగలదు. ఈ దేశపు యువత తాము అనుభవిస్తున్న నిరుద్యోగం గురించి,దుర్భర దారిద్ర్యం గురించి, అటువంటి పరిస్థితి ఏర్పడడానికి కారణం గురించి ప్రశ్నలు అడగడం మొదలవగానే ఈ విద్యావిధానం చివరి ఘడియలు మొదలౌతాయి. నయా ఉదారవాద విధానానికి ప్రత్యా మ్నాయంగా ఒక అభివృద్ధి పంథాను అన్వేషించడం మొదలవగానే,దానిలో భాగంగానే ప్రత్యా మ్నాయ విద్యా విధానం ఎలాఉండాలన్న అన్వేషణ కూడా మొదలౌతుంది. సామ్రాజ్యవాద భావజాలం నుండి బయటపడటం అనే ఎజెండా జాతీయోద్యమ కాలంలో వచ్చిన మాదిరిగానే మళ్ళీ ముందుకొస్తుంది.

(స్వేచ్ఛానుసరణ)

> కుటుంబ పెద్దను జాతి హితం కోసం కోల్పోయిన కుటుంబాల అనాథలే అసలైన దేశభక్తులుగా పూజించబడాలి. అనాథల్ని అలక్ష్యం చేసిన సమాజంలో అశాంతి నెలకొనవచ్చని మరువరాదు. అనాథ బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచరాదు. పిల్లలు దేవుళ్లతో సమానమని నమ్మిన సమాజంలో అనాథల వెతలకు తావుండ కూడదు. అనాథల ఆక్రందనలు జాతికి శాపాలు, అమానవీయతకు సాక్ష్యాలని గుర్తుంచుకోవాలి. దేశాభివృద్ధిలో యుద్ధ అనాథల్ని భాగస్వాములు చేస్తూ, మానవీయతను వికసింపచేయాలి.

'యుద్ధ అనాథ'ల్ని అక్కున చేర్చుకోలేమా?



యుద్ధాలు ఏ స్థాయిలో జరిగిన అవి మిగిల్చే విషాదాలు మాత్రం దీర్ఘకాలం పాటు మన వాళి వెంటాడుతూ పీడిస్తూనే ఉంటాయని నేడు జరుగుతున్న ఇజ్రాయిల్ - పాలస్తీనా, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాలు రుజువు చేస్తున్నాయి. గెలుపోటములు ఎలా ఉన్నా యుద్ధం ఇరు పక్షాలకు ఆర్థిక నష్టాలను కాకుండా జవాన్లు, సామాన్య జనాలు, పిల్లల మరణాలు, దీర్ఘకాల జబ్బులు, తీవ్ర గాయాలను తలుచుకొని భావోద్వేగ దెబ్బలతో దు:ఖించాల్సిందే. యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరుల కుటుంబాలు అనాథాశ్రమాలుగా మారిపోతున్నాయి. అమరవీరుల కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి ఒడువని దు:ఖంతో కన్నీటి సాగరంలో జీవచ్ఛవాల్లా బతుకులు ఈడుస్తుంటారు. కరోనా లాంటి మహావిపత్తుల సమయంలో యుద్ధ అనాథల బతుకులు పుండుపై కారం చల్లినట్లు అవడం చూసాం. యుద్ధాలు, జాతి వివక్ష పోరాటాలు, అంతర్గత సంఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కుటుంబాల పిల్లలు అనాథలుగా మిగిలిపోతున్నారు. యుద్ధాలు మిగిల్చిన అనాథలకు చేయూతను ఇవ్వడానికి ప్రతి యేటా జనవరి 6న 'ప్రపంచ యుద్ధ అనాథల దినం (వరల్డ్ డే ఫర్ వార్ ఆర్ఫన్స్)' నిర్వహిస్తున్నారు. యూనిసెఫ్ వివరణ ప్రకారం 18 ఏండ్ల లోపు వయస్సు కలిగిన పిల్లలు తల్లితండ్రులను లేదా ఎవరో ఒక్కరిని కోల్పోయినపుడు వారు అనాథలుగా పరిగణించబడతున్నారు.

ఫ్రెంచ్ సంస్థ ఆలోచనలతో ప్రారంభమైన ప్రపంచ యుద్ధ అనాథల దినం వేదికగా అనాథ కుటుంబాలకు మేమున్నామనే ధైర్యాన్ని నూరి పోయడం, ఆర్థిక చేయూతను అందించడం, ఉద్యోగ ఉపాధుల్లో ప్రాధాన్యత ఇవ్వడం లాంటి సేవలను అందించాలి. రెండు ప్రపంచ యుద్ధాలు మిగిల్చిన విషాదాలు అనంతమైనవి. చరిత్ర చవి చూసిన ఈ యుద్ధాల్లో మిలియన్ల పిల్లలు అనాథలయ్యారు. ప్రతి యేటా యుద్ధ అనాథల సంఖ్య క్రమంగా తగ్గుతూ నేడు ఏడాదికి 0.7 శాతానికి చేరింది. ప్రపంచవ్యాప్తంగా 1990లో 146 మిలియన్ల అనాథలు ఉండగా, 2000లో 155 మిలియన్లు, 2015లో 140 మిలియన్ల యుద్ధ అనాథలు (ఆసియాలో 61 మిలియన్లు, ఆఫ్రికాలో 52 మిలియన్లు, లాటిన్ అమెరికాలో 10 మిలియన్లు, యూరప్‌లో 7.3 మిలియన్ల అనాథలు) ఉన్నారని తేలింది. యుద్ధ అనాథలను సమాజం చిన్న చూపు చూడడం, శ్రమ దోపిడీ చేయడం, సామాజిక భావోద్వేగ వివక్షలకు గురిచేయడం, మానసికంగా కుంగిపోయేలా ప్రవర్తించడం, లైంగిక హింసలకు గురి చేయడం, బడులకు దూరంగా పెట్టి చాకిరీలో ముంచడం లాంటి అమానవీయ చర్యల్లో చిక్కుకొని దుర్భర బతుకులు అనుభవిస్తున్నారు. 'వార్ జోన్ల'లోని అసంఖ్యాక యుద్ధ అనాథల కష్టాలు మరింత వర్ణనాతీతం.

నేడు పాలస్తీనా జనావాసాలపై ఇజ్రాయిల్ దాడుల్లో 20వేలకుపైగా పిల్లలు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధ అనాథల్ని అక్కున చేర్చుకోవడం, ఉచిత విద్య వైద్య సదుపాయాలు కల్పించడం, అర్హత కలిగిన అనాథలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వడం, మానవీయ కోణంతో వారి కుటుంబాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ, ప్రభుత్వేతర, పౌర సమాజ కనీస బాధ్యతగా భావించాలి. అనాథల వ్యధలున్న సమాజం నరక సమానమని భావిస్తూ అనాథలకు అమ్మానాన్నలుగా, ఆర్థిక వనరులుగా పౌరసమాజం గొడుగు పట్టడానికి వెనకడుగు వేయరాదు. కుటుంబ పెద్దను జాతి హితం కోసం కోల్పోయిన కుటుంబాల అనాథలే అసలైన దేశభక్తులుగా పూజించబడాలి. అనాథల్ని అలక్ష్యం చేసిన సమాజంలో అశాంతి నెలకొనవచ్చని మరువరాదు. అనాథ బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచరాదు. పిల్లలు దేవుళ్లతో సమానమని నమ్మిన సమాజంలో అనాథల వెతలకు తావుండ కూడదు. అనాథల ఆక్రందనలు జాతికి శాపాలు, అమానవీయతకు సాక్ష్యాలని గుర్తుంచుకోవాలి. దేశాభివృద్ధిలో యుద్ధ అనాథల్ని భాగస్వాములు చేస్తూ, మానవీయతను వికసింపచేయాలి.

(06 జనవరి 'ప్రపంచ యుద్ధ అనాథల దినం')

- బుర్ర మధుసూదన్‌రెడ్డి, 9949700037

దేవుని సొమ్ము దేనికోసం ఖర్చు చేయాలి!


కందారపు మురళి
9490098840

దేవుని సొమ్మును ప్రజల అవసరాలను తీర్చటానికి ఖర్చు చేయవచ్చా? లేదా? అన్న చర్చ తిరుపతి నగరంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున జరుగుతున్నది.దేవుని సొమ్ము ప్రజల అవసరాలకు ఖర్చు చేయకూడదని గత అనేక ఏళ్లుగా బీజేపీ అడ్డంకులు సృష్టిస్తున్నది. తిరుమల-తిరుపతి దేవస్థానం పాలక మండలి తిరుపతి అభివృద్ధికి తన బడ్జెట్లో ఒక శాతం నిధులు కేటాయించటం, తిరుపతి నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణకు టీటీడీ బాధ్యత తీసుకోవటాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ కోర్టులో వ్యాజ్యాలు నడుపుతున్నది.ఇదే అంశంపై తెలంగాణాకు చెందిన ఓ కేసులో మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి ఉదయ్ ఉమేష్ లలిత్, మరో న్యాయమూర్తి ఎస్.రవీంద్రభట్‌లు ఆసక్తికరమైన వ్యాఖ్యలు గతంలో చేశారు.1863 దేవాదాయ చట్టాన్ని ఉదహరిస్తూ అలయాలకు వచ్చే నిధులు ప్రజల నుంచే కాబట్టి అవి తిరిగి ప్రజలకే వెచ్చించాలని అన్నారు. సమాజం పెద్ద అవసరాలను ప్రభుత్వమే కాకుండా ఆదాయం ఉన్న ఆలయాలు, మత సంస్థలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా తిరుమల - తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఢిల్లీలోని విద్యాసంస్థ గురించి, కళా శాలలు, వైద్య సంస్థల గురించి న్యాయమూర్తులు ప్రస్తావించారు.దేశంలో తొమ్మిది లక్షల ఆలయాలు ఉండగా ప్రభుత్వ నియంత్రణలో నాలుగు లక్షలు ఉన్నాయని సామాజిక అవసరాలు తీర్చటం ఆలయాల బాధ్యతగా ఉండాలని చెప్పారు.

శుచి, శుభ్రతకు బీజేపీ అడ్డు

ఇంటికొచ్చే ఎవరినైనా కాళ్ల చేతులు కడుక్కుని లోపలికి రమ్మనటం ఆనవాయితి. అలాంటిది తిరుపతి మీదుగా తిరుమలకు వెళ్లాల్సిన భక్తులకు అత్యంత శుభ్రంగా, పవిత్రంగా తిరుపతిని ఉంచటానికి టీటీడీ తన నిధులను పారిశుధ్య నిర్వహణకు కేటాయింపులు చేస్తే బీజేపీ అడ్డుపుల్ల వేసింది.తిరుపతి నగరాభివృద్ధికి ఒక శాతం నిధులను మున్సిపాలిటీకి కేటాయిస్తూ టీటీడి పాలకమండలి చేసిన తీర్మానంపై బీజేపీ వ్యతిరేకిస్తూ అడ్డగోలు వాదనలు చేసింది. విశ్వహిందూ పరిషత్ ఏపీలోని అన్ని కలెక్టర్ కార్యాలయాలవద్ద ధర్నాలకు పిలుపునిచ్చింది. ఈ పరిణామాలతో రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసి టీటీడీ చేసిన ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్టు ప్రకటించింది.తిరుపతి నగరానికి రోజుకు కనీసంగా లక్ష మంది భక్తులు వస్తుంటారు. గత ఏడాది పెరటాసి మాసం సందర్భంగా 5 లక్షల మంది తిరుమలకు వచ్చారు. వీరంతా తిరుపతి మీదుగా తిరుమలకు చేరుకోవలసిందే.ఇంత మంది భక్తుల విసర్జకాలు, వ్యర్థాలను నిర్వహించటానికి తమ శక్తి సరిపోవడం లేదని... టీటీడీ కూడా బాధ్యత తీసుకోవాలని స్థానిక మున్సిపాలిటీ టీటీడీని కోరింది. దీనికి సానుకూలంగా టీటీడీ స్పందించి భక్తులు తిరుగాడే ప్రాంతాల పారిశుధ్య పనుల బాధ్యతను తానే తీసుకుని, టెండర్లను పిలిచింది. దీనిని వ్యతిరేకిస్తూ బీజేపీ... భక్తుల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని కోర్టుకెక్కింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులతో పనులు ఆగాయి.

ఈ చర్యతో దేవుని సొమ్ము ప్రజల కొరకు ఖర్చు చేయటం సమంజసమా?! కాదా?! అన్న చర్చ ప్రారంభమైంది. 1987లో ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చొరవతో టీటీడీ చట్టాన్ని పటిష్టం చేశారు.మిరాశీ వ్యవస్థను (స్వామివారి ఆదాయంలో వాటాను పొందే బాపతు) రద్దు చేస్తూ టీటీడీ నిధులు విద్యా, వైద్యం, పారిశుధ్యం తదితర భక్తులు, యాత్రికుల అవసరాలు తీర్చే విధంగా చట్టంలో పలు అర్థవంతమైన మార్పులు చేశారు.1986లో జస్టిస్ చల్లా కొండయ్య సిఫార్సుల మేరకు ఈ చట్టం రూపొందించబడింది.టీటీడీ చట్టంలోని నాల్గవ ప్రకరణం, 7వ అంశంలో, 6(ఎ) సబ్ క్లాజ్ 4లో నిధులను పారిశుధ్యం, విద్య, వైద్యం లాంటి పనులకు వెచ్చించ వచ్చుని స్పష్టంగా పేర్కొనబడింది.

దళితుల ఉపాధికి గండి

తిరుపతిలో పారిశుధ్య పనులను అడ్డుకోవటం ద్వారా బీజేపీ దళితులు, గిరిజనులు, మహిళల ఉపాధికి గండి కొట్టింది.టీటీడీ పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా మరో 1600 కుటుంబాలకు ఉపాధి ఏర్పడేది.1600 మంది కార్మికులకు పని కల్పించటానికి అవసరమైన ఏర్పాట్లు జరిగిన నేపథ్యంలో ఈ వర్గాలకు బీజేపీద్రోహం తలపెట్టింది. టీటీడీ నిధుల ఖర్చు విషయంలో బీజేపీ దాని అనుయాయ సంస్థలు మొదటి నుంచి యాగీ చేయటం ఆనవాయితీగా మారింది.ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మిరాశీ వ్యవస్థను రద్దు చేస్తూ 1987లో చేసిన ఈ చట్టాన్ని బీజేపీ నాడు తీవ్రంగా వ్యతిరేకించింది. టీటీడీ ఆదాయంలో కొంత భాగాన్ని మిరాశీలకు చెల్లించాల్సిందేనని, సాంప్రదాయకంగా వస్తున్న మిరాశీ వ్యవస్థను రద్దు చేయటానికి ఎన్టీఆర్ ప్రభుత్వానికి హక్కులేదని బీజేపీ వాదించింది. మిరాశీలకు అండగా బీజేపీ నిలబడింది.

> టీటీడీ నిధులు ఆలయ నిర్మాణాలకు, హిందూ ధర్మ ప్రచారానికి మాత్రమే ఖర్చు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పీలు అదే పనిగా మాట్లాడుతున్నాయి. టీటీడీ తాను నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలను కొనసాగించాల్సిన అవశ్యకత ఉన్నది. బీజేపీ ఒత్తిడికి తలొగ్గి ప్రజోపయోగ పనుల నుంచి వెనక్కు మళ్లటం చారిత్రక తప్పిదమవుతుంది. ప్రస్తుత టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలోని పాలకమండలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, భక్తులకు మేలు జరిగే వ్యవహారాలలో వెనక్కు తగ్గకుండా అమలు జరపాల్సిన అవసరం ఉన్నది.

1988వ సంవత్సరంలో తిరుపతి భూగర్భ డ్రయినేజీ పనులకు రూ.25 కోట్లు అవసరమని, టీటీడీ సమకూర్చాలని తిరుపతి మున్సిపాలిటీ అభ్యర్థించింది.టీటీడీ సానుకూలంగా స్పందించి రూ.25 కోట్లు కేటాయిస్తూ తీర్మానించింది.బీజేపీ, విహెచ్‌పిలు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టుకెక్కాయి.రూ.25 కోట్లు కాస్తా రూ.100 కోట్లు ఖర్చుఅయ్యేంత వరకు కోర్టులలో వ్యాజ్యాలు నడిపి చివరకు విహెచ్ పీ ఓడిపోయింది. టీటీడీ గెలిచింది. నాడు నిర్మించిన భూగర్భ డ్రయినేజి నిర్మాణం నేటికీ తిరుపతికి తోడ్పడుతున్నది.ఆఖరుకు బీజేపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్మార్ట్ సిటీ జాబితాల పోటీలో తిరుపతి స్థానం సంపాదించింది.

తిరుపతి ప్రజలకు బీజేపీ వ్యతిరేకం

తిరుపతి నగరానికి సమీపంలో కరకంబాడి వద్ద టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని టీటీడీ తీర్మానించగా నాటి ఇఓ ఐవైఆర్ కృష్ణారావు ద్వారా బీజేపీ, విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్‌లు కోర్టుకెక్కి అడ్డుకున్నాయి. ఏళ్ల తరబడి వ్యాజ్యాలు నడిచిన తర్వాత ఇప్పుడు తిరుపతికి 30 కి.మీ దూరంలోని వడమాలపేటలో స్థలాలు కేటాయించారు. బీజేపీ



పుణ్యమా అని ఉద్యోగులు ఉసూరు మంటున్నారు. తిరుపతిలో ట్రాఫిక్ కష్టాలు తీరటానికి టీడీపీ హయాంలో మున్సిపాలిటీ, టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్మాణం తలపెట్టిన గరుడవారధి (ప్రస్తుతం శ్రీనివాససేతు)ని బీజేపీ అడ్డుకుని హైకోర్టు మెట్టెక్కింది. ప్రజాగ్రహంతో వెనక్కు తగ్గి తన 'పిల్' ను ఉపసం హరించుకుంది.తిరుపతి రోడ్ల అభివృద్ధికి, ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల సౌఖర్యాలు, వేతనాల పెంపునకు, విద్యా, వైద్యానికి టీటీడీ ఖర్చు చేయటాన్ని బీజేపీ అడుగడుగునా వ్యతిరేకిస్తున్నది.రాష్ట్రానికి తలమానికంగా ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో వైద్యులు పోస్టుల భర్తీకి టీటీడీ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తే హిందువులైన డాక్టర్లను మాత్రమే రిక్రూట్ చేసుకోవాలని బీజేపీ నానాయాగీ చేసింది.

బీజేపీ రెండు నాల్కల ధోరణి

29 మందితో ఉన్న ప్రస్తుత టీటీడీ బోర్డులో బీజేపీ అనుకూలురు 9 మంది ఉన్నారు. కర్నాటక బీజేపీ ఎమ్మెల్యే సైతం సభ్యునిగా ఉన్నారు. బీజేపీ నేతలు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌ల సిఫార్సుతో కలిపి మొత్తం 9మంది సభ్యులుగా ఉన్నారు.తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు ఒకశాతం ఖర్చు చేయటానికి, పారిశుధ్య పనుల నిర్వహణకు వీరంతా అనుకూలంగా బోర్డులో తీర్మానం చేశారు. బోర్డులో ఉన్న బీజేపీ సభ్యులు తీర్మానానికి అనుకూలం. బోర్డు బయట ఉన్న బీజేపీ వ్యతిరేకం.తిరుమల కొండపై బీజేపీ వైఖరి ఒక రకంగా, కొండ కింద బీజేపీ వైఖరి మరో రకంగా ఉండటాన్ని పలువురు విమర్శిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి టీటీడీ నిధుల వినియోగంపై తిరుపతికి వచ్చి మరీ నిరసన తెలిపారు. బోర్డులోని బీజేపీ సభ్యులు ఆమోదం తెలిపి మీరెందుకు వ్యతిరేకిస్తున్నారన్న దానిపై ఆమె నోరు మెదపలేదు.

సమరసతా ఫౌండేషన్ పేరిట బీజేపీ దందా

టీటీడీలో సమరసతా ఫౌండేషన్ పేరిట బీజేపీ తన దందాను సాగిస్తున్నది. శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయ నిర్మాణాలు, హిందూ ధర్మం, ప్రచారం పేరిట కోట్లాది రూపాయల నిధులను ఈ ఫౌండేషన్ ఖర్చు చేస్తున్నది.ఈ ఫౌండేషన్ అమరావతి కేంద్రంగా పనిచేస్తున్నది. ఏపీలో టీటీడీ సహకారంతో 302 ఆలయాలు రూ.32 కోట్ల ఖర్చుతో నిర్మించిందని టీటీడీ ప్రకటించింది.ఐఏఎస్‌లుగా పనిచేసి రిటైరయి ప్రస్తుతం బీజేపీ నాయకులుగా చలామణి అవుతున్న ఐవైఆర్ క్రిష్ణారావు, దాసరి శ్రీనివాసులు వంటి వారు, విహెచ్ పి, ఆర్ఎస్ఎస్‌లలో చురుగ్గా పని చేస్తూ రిటైరైన కొందరు అధికారులు ఈ ఫౌండేషన్‌ను నడుపుతున్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు వీరికి టీటీడీ సమర్పించుకున్నది. ప్రస్తుత ఇఓ ధర్మారెడ్డిని విహెచ్‌పి నేతలు ఇటీవల వారి సమావేశాలకు పిలిచి మరీ సన్మానించారు.ధర్మారెడ్డి సేవలను ప్రశంసించారు. టీటీడీ నిధులు ఆలయ నిర్మాణాలకు, హిందూ ధర్మ ప్రచారానికి మాత్రమే ఖర్చు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పీలు అదే పనిగా మాట్లాడుతున్నాయి. టీటీడీ తాను నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉన్నది. బీజేపీ ఒత్తిడికి తలొగ్గి ప్రజోపయోగ పనుల నుంచి వెనక్కు మళ్లటం చారిత్రక తప్పిదమవుతుంది. ప్రస్తుత టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలోని పాలకమండలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, భక్తులకు మేలు జరిగే వ్యవహారాలలో వెనక్కు తగ్గకుండా అమలు జరపాల్సిన అవసరం ఉన్నది.

కార్పొరేట్, మతోన్మాద విద్వేష, విభజన విధానాలపై ప్రతిఘటన

- ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు ఐక్య ఆందోళన
- ప్రదర్శనలు, పికెటింగ్‌లు, రైల్ రోకో, జైలు భరో :

ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక పిలుపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు ఉమ్మడి ఆందోళనలు చేయనున్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా ప్రదర్శనలు, పికెటింగ్‌లు, రైల్ రోకో, జైలుభరో రూపంలో ఆందోళనకు భారీ స్థాయిలో సమీకరించాలని రైతు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం), కేంద్ర కార్మిక సంఘాలు, సమాఖ్యలు ఉమ్మడి వేదిక సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఉమ్మడి ప్రకటన జనవరి 26న జిల్లా కేంద్రంలో ట్రాక్టర్, వాహన కవాతు కోసం ఎస్ కె ఎం పిలుపుకు మద్దతు ఇచ్చింది. "కార్పొరేట్, మతోన్మాద స్నేహంతో జరుగుతున్న విధ్వంసక, విభజన, అధికార విధానాలను ప్రతిఘటించడం, నిర్ణయాత్మకంగా ఓడించడం. వాటిని కార్మిక, రైతు, ప్రజా అనుకూల విధానాలతో భర్తీ చేయడం" లక్ష్యంగా ఈ ఆందోళన జరుగుతుంది.

'రైతు, కార్మిక ఉమ్మడి వేదిక ఆందోళనకు మద్దతు ఇవ్వాలని విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, మహిళలు, సామాజిక ఉద్యమాలు, కళ, సంస్కృతి, సాహిత్య రంగాలలోని అన్ని సమాన ఆలోచనలు గల ఉద్యమాలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము" అని పేర్కొంది.

ఉద్యమ డిమాండ్లను ఆమోదించే వరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసింది. "అన్ని పంటలకు మద్దతు ధర సి2050 శాతంతో పంటల సేకరణ హామీ, కార్మికులకు నెలకు కనీస వేతనం రూ. 26,000, రుణభారం నుండి విముక్తి కోసం చిన్న, మధ్య తరగతి వ్యవసాయ కుటుంబాలకు సమగ్ర రుణమాఫీ, నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవడం, ప్రాథమిక హక్కుగా ఉపాధి హామీ, రైల్వే, డిఫెన్స్, ఎలక్ట్రిసిటీ తదితరాలతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరించడం ఆపాలి" వంటి డిమాండ్లను పరిష్కరించాలి. అలాగే "ఉద్యోగాల కాంట్రాక్టీ కరణ ఆపాలి, ఉపాధి హామీ కింద ప్రతి వ్యక్తికి రోజుకు రూ. 600 వేతనంతో ఏడాదికి 200 రోజుల పని కల్పించాలి. పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలి. ఎల్ఎఆర్ఆర్ చట్టం 2013 అమలు చేయాలి" అని డిమాండ్ చేసింది.

"పాలక కార్పొరేట్, మతపరమైన అనుబంధం దేశాన్ని సిగ్గులేకుండా దోచుకుంటుంది. జాతీయ ఆస్తులు, ఫైనాన్స్‌లను కొన్ని ప్రైవేట్ కార్పొరేట్‌లకు అప్పగించడం, దేశ ప్రజాస్వామ్యంలోని అన్ని సంస్థలను స్తంభింపజేయడం, స్వాధీనం చేసుకోవడం" అని విమర్శించింది.

"ఈ ప్రభుత్వం మొత్తం శ్రమిస్తున్న ప్రజల జీవితాలు, జీవనోపాధిపై నిరంతరం అనాగరిక దాడులను కొనసాగిస్తోంది. వివిధ చట్టాలు, కార్యనిర్వాహక ఉత్తర్వులు, విధాన డ్రైవ్‌లో కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక చర్యలను దూకుడుగా కొనసాగిస్తోంది. ఇది రాజ్యాంగ విరుద్ధం. ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు, ఇది వివిధ వర్గాల ప్రజల అన్ని ప్రజాస్వామ్య వాదనలను, అన్ని అసమ్మతి స్వరాలను అణిచివేస్తోంది. ఇది రాజకీయాలను, రాజ్యాంగ సంస్థలను వర్గీకరణ చేయడం, పరిపాలనా అధికారులను, కేంద్ర ఏజెన్సీలను పూర్తిగా దుర్వినియోగం చేయడమనే ప్రమాదకరమైన గేమ్ ప్లాన్‌తో కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపై దాడి చేస్తుంది. బాధితులచే లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న నేరస్థులను సిగ్గు లేకుండా రక్షిస్తుంది. దీంతో శాంతి భద్రతలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది" అని పేర్కొంది.

ఐక్యత, స్నేహభావం కోసమే వనభోజనాలు

- టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే ఉద్యోగులందరినీ ఒక చోటకు చేర్చి, ఐక్యత, స్నేహభావం పెంపొందించేందుకే అన్ని డిపోల్లో 'వనభోజనాలు' ఏర్పాటు చేశామని టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. హైదరాబాద్ రీజియన్ పరిధిలోని రాజేంద్రనగర్ డిపో ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన వనభోజనాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొందరికీ ఆయనే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రకటించిన 48 గంటల్లోనే అమలు చేయడం వెనుక టీఎస్ఆర్టీసీ సిబ్బంది కృషి ఎంతోఉందన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 7 కోట్ల మంది మహిళలను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చామని చెప్పారు. సిబ్బంది పెండింగ్ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామనీ, త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కృష్ణకాంత్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, డిప్యూటీ ఆర్ఎంలు విజయభాను, జగన్, రాజేంద్రనగర్ డిపో మేనేజర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

కుటుంబాలకు దూరంగా వీఆర్ఏలు..

ఆర్థిక సమస్యలతో సతమతం • నాలుగు నెలలుగా అందని వేతనాలు

50 శాతం మందికి ఐడీకార్డులు అందజేత

- సమస్యలు పరిష్కరించాలంటున్న సంఘం నేతలు


(ఫైల్)

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రక్షాళన పేరుతో రెవెన్యూ శాఖ నుంచి తొలగించి వివిధ శాఖల్లో సర్దుబాటు చేసింది. వారి విద్యార్హతలను బట్టి పదోన్నతులను సైతం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా 21 వేల మందికిపైగా వీఆర్ఎలుండగా.. రెవెన్యూ, నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథశాఖల్లో వీరిని సర్దుబాటు చేశారు. పదో తరగతిలోపు విద్యార్హతలున్న వారిని అటెండర్లుగా, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్హత కలిగిన వారిని జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించింది. 15,955 మందిని సర్దుబాటు చేసిన గత ప్రభుత్వం మరో 6 వేల మందిని సర్దుబాటు చేయలేదు. కాగా, ఈ సర్దుబాటు ప్రక్రియ ఇప్పటికీ పూర్తికాకపోవడంతో గత 4 నెలలుగా వేతనాలు లేక అప్పులు తెచ్చి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గత ప్రభుత్వ కాలంలో 84 రోజులు సమ్మె చేశారు. ఈ సమ్మెకాలంతోపాటు గత నాలుగు నెలలుగా ప్రభుత్వం వీరికి వేతనాలివ్వలేదు. డిసెంబర్‌లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా పదోన్నతులు పొందిన వీఆర్ఎలకు ఉద్యోగ ఐడీ కార్డులను ఇవ్వడం ప్రారంభించింది. వీఆర్ఎలను సర్దుబాటు చేసే క్రమంలో పదోన్నతులిచ్చి ఇతర జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి వరంగల్‌కు చెందిన 42 మంది రంగారెడ్డి జిల్లాలో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. వీరంతా సొంత జిల్లాను వదిలిపెట్టి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ఇతర జిల్లాల్లో పోస్టింగులతో ఇబ్బందులు

వీఆర్ఏల విద్యార్హతలను బట్టి ఆయా శాఖల్లో పదోన్నతులు కల్పించిన ప్రభుత్వం దూరంగా ఉన్న జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 42 మందిని రంగారెడ్డి జిల్లాలో జూనియర్ అసిస్టెంట్లుగా సర్దుబాటు చేశారు. రావడం, పోవడంతో అనేక వ్యయప్రయాసాలకు గురవుతున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన 67 మంది పదోన్నతులు పొంది ఖాళీలు లేక పోస్టింగ్‌ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారే 30 మంది ఉండటం గమనార్హం. మిగిలిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారున్నారు. వీరందరికీ నూతన ప్రభుత్వం పోస్టింగ్స్ ఇవ్వాల్సి ఉంది.

సమ్మె వేతనంతో పాటు గత నాలుగు నెలల వేతనం..

సమ్మెకాలం నాటి వేతనాన్ని గత ప్రభుత్వం ఇవ్వలేదు. అంతేకాదు, గత 4 నెలలుగా వారిని వేతనాలూ అందడం లేదు. దాంతో వారంతా ఆర్థికంగా సతమతమవుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం నేతలు.. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్కను కలిసి గత డిసెంబర్‌లో వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే పదోన్నతులు పొందిన వారిలో 50 శాతం మందికి గుర్తింపు కార్డులను జారీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తింపునిచ్చింది. ఈ గుర్తింపు కార్డుల ఆధారంగా వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడానికి మార్గం సుగమమైంది.

అందరికీ పదోన్నతులివ్వాలి



రాష్ట్రంలో ఉన్న వీఆర్ఏల్లో కొందరు ఉద్యోగాలు పొందగా, మరో 6 వేల మంది ఎక్కడా సర్దుబాటు కాలేదు. వారందరినీ సత్వరమే సర్దుబాటు చేయాలి. సమ్మె కాలం నాటి 3 నెలల వేతనం గతంలో ఇవ్వలేదు. ఆ మూడు నెలలతోపాటు గత నాలుగు నెలల వేతనం మొత్తం 7 నెలల వేతనం వెంటనే చెల్లించాలి. పదోన్నతులు కల్పించడం హర్షణీయమే అయినా దూర ప్రాంతాలైన ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వడంతో తీవ్ర వ్యయప్రయాసాలకు గురవుతున్నాం. సీఎం, మంత్రులు మానవత్వంతో మా సమస్యలను సానుకూలతతో పరిష్కరించాలి.

రాపోలు నర్సయ్య, వీఆర్ఏల ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు

అంధుల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రభుత్వ సమాచారం బ్రెయిలీ లిపిలో అందుబాటులో ఉంచాలి : ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. వెంకటేశ్, ఎం.అడవయ్య



నవతెలంగాణ- సంగారెడ్డి/కాప్రా

అంధుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని, ప్రభుత్వ సమాచారాన్ని బ్రెయిలీ లిపిలో అందుబాటులో ఉంచాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కె. వెంకటేశ్; ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి సందర్భంగా సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో జరిగిన కార్యక్రమాల్లో వారు పాల్గొని లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.అడివయ్య మాట్లాడారు. లూయిస్ బ్రెయిలీ తన బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కండ్లు కోల్పోయి అంధుడిగా మారాడని దాంతో 1784లో పారిస్‌లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలలో ఆయన చదువుకున్నారన్నారు. అంధుల కోసం ప్రత్యేక లిపి అవసరమని భావించి.. బ్రెయిలీ లిపిని కనుగొని అంధులకు అక్షర ప్రధాతగా నిలిచాడని తెలిపారు. కాగా మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంధుల కోసం ప్రత్యేక విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల అంధత్వం కలిగిన వారికి వైకల్య ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు. సామూహిక ప్రాంతాల్లో బ్రెయిలీ లిపి అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ సమాచారం, జీవోలు, చట్టాలు బ్రెయిలీ లిపిలో ముద్రించి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అంధత్వం కలిగిన వారికి పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం. బస్వారాజు, తలారి గోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఇస్మాయిల్, జయలక్ష్మి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి. మల్లేశం, ప్రచార కార్యదర్శి మన్నే పోచయ్య, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ బాలరాజు, కిష్టయ్య, రాంచందర్, ఉపాధ్యక్షులు తుకారాం, కొణింటి నర్సిములు, శివకుమార్, రాజు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ కమలానగర్‌లోని భాస్కరరావు భవనంలో ఎన్‌పీఆర్‌డీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ కె. నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కె. వెంకటేశ్ మాట్లాడారు.

2020 నాటికి అంధత్వాన్ని నివారించాలని డబ్ల్యూహెచ్ఓ ప్రారంభించిన విజన్ 2020లో భారత ప్రభుత్వం చేరిందని గుర్తుచేశారు. ప్రపంచంలోనే అత్యధిక అంధులు ఉన్న దేశం ఇండియా అని, పిల్లల్లో అంధత్వం పెరుగుదలకు నివసిస్తున్న ప్రాంతం, కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితి కారణమవుతుందని చెప్పారు. మన దేశంలో 15 మిలియన్ల మంది అంధులున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంధుల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని కోరారు. కె. నాగలక్ష్మి మాట్లాడుతూ.. అంధత్వం కలిగిన వారిని అన్ని రంగాల్లో సమాన అవకాశలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేన్ బేగం, బాలయ్య, రమేష్, మోతి భాయ్, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలపై ప్రజావాణిలో ఫిర్యాదులు

- మల్లారెడ్డి, ప్రేమ్ సాగర్‌రావుపై భూకబ్జా ఆరోపణలు
- ప్రజాభవన్ ఎదుట బాధితుల ఆందోళన



నవతెలంగాణ - బంజారాహిల్స్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తమ భూములు కబ్జా చేశారంటూ శుక్రవారం బాధితులు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ప్రజాభవన్ ముందు ఆందోళనకు దిగారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలో సర్వేనెంబర్ 648/650లోని తమ



భూములను మల్లారెడ్డి కబ్జా చేశారంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి బాధితులు పెద్దఎత్తున వచ్చారు. శ్రీ మల్లికార్జున నగర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీలోని తమ భూములను మల్లారెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి కబ్జా చేశారని బాధితులు ఆరోపించారు. మల్లారెడ్డి నుంచి భూములను కాపాడాలని.. సీఎం రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని కోరారు.

మరో వైపు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు నుంచి తమ ప్లాట్లను కాపాడాలంటూ కాప్రా కృష్ణా నగర్ ప్లాట్ ఓనర్స్ ప్రజావాణి వద్ద నిరసన చేపట్టారు. కాప్రా సర్వేనెంబర్ 647/1, 648 ు 654లో భూమిని మంచిర్యాల ఎమ్మెల్యే కబ్జా చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

పెండ్లి బృందం కారు ఢీ... మహిళ మృతి

బంధువుల ఆందోళన, రాస్తారోకో

- భారీగా మోహరించిన పోలీసులు
- కిలోమీటర్ల కొద్దీ నిలిచిపోయిన వాహనాలు



నవతెలంగాణ-చేగుంట

పెళ్లి బృందాన్ని కారుతో ఢీకొట్టిన ఘటనలో జరిగిన దాడిలో మృతి చెందిన ఉప్పు రమ్య కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో వివాదం తీవ్ర స్థాయికి చేరుకుంది. మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి 44వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం మృతురాలి బంధువులు రాస్తారోకో, ధర్నా చేపట్టారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత కక్షలు మనసులో పెట్టుకొని, భూ తగాదాను సాకుగా చూపి పెండ్లి జరుగుతున్న సమయంలోనే గలాటా సృష్టించడానికి నిందితుడు నరేందర్ ప్రయత్నించాడని బంధువులు ఆరోపించారు. అప్పగింతల తర్వాత తన కారుతో పెండ్లి బృందాన్ని ఢీకొట్టాడని, ఈ ప్రమాదంలో రమ్య మృతిచెందడంతో పాటు మరో ఐదుగురికి గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారకుడైన నరేందర్‌ను తమకు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై బాధిత కుటుంబసభ్యులు బైటాయించారు. పారిపోతున్న నరేందర్‌ను పోలీసులు పట్టుకోకుండా వదిలేశారని, ఆయన వాహనం స్టేషన్‌లో పెట్టి ఎలా పారిపోతాడని, ఇదంతా పోలీసుల ప్రమేయం లేకుండా జరిగిందా అంటూ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు 45 నిమిషాల పాటు వారు ఆందోళన నిర్వహించడంతో మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, రామాయంపేట సీఐ లక్ష్మీ బాబు, పలు పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో ఆందోళన జరగకుండా చర్యలు చేపట్టారు. కాలనీవాసులు ఆగ్రహంతో ఉన్న కాలనీవాసులతో రామాయంపేట సీఐ మాట్లాడి, వారిని సముదాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రామాయంపేట సీఐ హామీతో ధర్నా విరమించగా భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్ క్లియర్ చేయడానికి పోలీసులకు చాలా సమయం పట్టింది. కాగా, పెళ్లి బందంపై కారుతో దాడికి దిగిన నిందితుడు ఉప్పు నరేందర్‌పై మర్డర్ కేసు నమోదు చేసినట్టు తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి తెలిపారు. పరారైన నరేందర్‌ను వెతకడం కోసం రెండు బృందాలను ఏర్పాటు చేశామని, అతని సెల్‌ఫోన్ సిగ్నల్ 300 కిలోమీటర్ల దూరంలో చూపిస్తున్నట్టు వెల్లడించారు. త్వరలోనే నిందితుడిని పట్టుకొని కోర్టుకు అప్పజెప్తామని డీఎస్పీ తెలిపారు.

'ఇథనాల్ ఫ్యాక్టరీ' రైతులతో కలెక్టర్ సమావేశం

- కమిషన్ వేసి సమీక్ష చేయాలని అధికారులకు ఆదేశం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి సరిహద్దు పంటపొలాల్లో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతులతో శుక్రవారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఫ్యాక్టరీ పనులు నిలిపి వేయాలని రైతులు కొన్ని నెలలుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పనులు నిరంతరం కొనసాగడంతో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేశారు. ఈ క్రమంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.. రైతులు, నాయకులు, ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో వివరణ కోరారు. ఫ్యాక్టరీని పూర్తిగా వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

గోదావరి నది తీరానికి అత్యంత సమీపంలో ఉండటం వల్ల మిషన్ భగీరథ నీటి సరఫరా అవుతున్న గ్రామాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెప్పారు. దీనిపై స్పందిస్తూ కలెక్టర్.. ఫ్యాక్టరీ పనులపై కమిషన్ వేసి గ్రామస్తుల సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఇటీవల నిరసన కార్యక్రమం సందర్భంగా తమపై పెట్టిన కేసులు ఎత్తేయాలని రైతులు ఎస్పీ జానకీ షర్మిలను కలిసి విన్నవించారు. కాగా, ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపేయాలని జరిగే పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తానని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు చెప్పారు.

దేశంలో ఉత్తమ పీఎస్‌గా రాజేంద్రనగర్

- అవార్డు అందుకుంటున్న సీఐ నాగేంద్రబాబు
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ట్రోఫీ అందజేత
- సీఐకు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

భారతదేశంలోనే ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా తెలంగాణ రాష్ట్రంలోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఎంపికైంది. శుక్రవారం రాజస్థాన్‌లో జరిగిన డీజీపీల సదస్సులో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేతుల మీదుగా రాజేంద్రనగర్ సీఐ నాగేంద్రబాబు ట్రోఫీని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్‌లో రాజేంద్రనగర్ సీఐకి, పోలీస్ స్టేషన్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ.. దేశంలోనే రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ్ పోలీస్ స్టేషన్‌గా ఎంపిక కావడం గర్వంగా ఉందని అన్నారు. ఈ అవార్డు.. స్టేషన్‌లో పనిచేసే ప్రతి ఒక్క సిబ్బంది కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. ఈ అవార్డుతో మాపై మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రావడానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్ ..తండ్రీకొడుకు మృతి

నవతెలంగాణ- నాగోల్



రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్ పేట్ మున్సిపాల్టీ పరిధిలో బైక్‌ను టిప్పర్ ఢీకొట్టడంతో తండ్రీ కొడుకు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా, టిప్పర్‌ను ఆప కుండా బైక్‌ను ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగి బాలుడు కాలిపోయి ప్రాణం విడిచాడు. ఇందుకు సంబంధించి నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుదాటి కుమార్(40) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు.

శుక్రవారం తెల్లవారుజామున కుమారుడు కుదాటి ప్రదీప్(13)తో కలిసి దిచక్ర వాహనంపై పాపన్నగూడ చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్‌లోని తన ఇంటికి వెళుతున్నాడు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరెల్లి పాపన్నగూడ చౌరస్తా వద్ద బైక్‌ను వెనుక నుంచి టిప్పర్ ఢీకొట్టింది. దాంతో టిప్పర్ టైర్ల కింద పడి కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. అయితే డ్రైవర్ టిప్పర్‌ను ఆపకుండా వెళ్లే ప్రయత్నంలో ద్విచక్ర వాహనాన్ని కొంత దూరం ఈడ్చుకెళ్లడంతో పెట్రోల్ ట్యాంకర్‌కు పగిలి మంటలు చెలరేగాయి. దాంతో టిప్పర్ దగ్ధం కావడంతోపాటు బాలుడు ప్రదీప్ సజీవ దహనమయ్యాడు. టిప్పర్ డ్రైవర్ పారిపోయాడు. సమాచారం అందుకున్న నాగోల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని పోలీసులు తెలిపారు. డ్రైవర్‌పై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఊరుమ్మడి బతుకులు



న్యూఢిల్లీ: చలి , పొగమంచుతో కూడిన శీతాకాలపు ఉదయం వీధిజనం కష్టాలు..

వానర కష్టాలు...



న్యూఢిల్లీ: చలికాలంలో మనుషులే గజగజ వణుకుతుంటే.. కోతుల ఆహారం అందిస్తున్న జంతు ప్రేమికుడు..

చెరుకు రైతు కన్నెర్ర



మీరట్: చెరుకు ధర సమస్యపై రైతుల నిరసన

అన్నదాత ఆగ్రహం



నోయిడా: ఎన్టీపీసీ కార్యాలయం వద్ద రైతుల ఆగ్రహం.. పోలీసు బారికేడ్లను దాటి నిరసన తెలిపేయత్నం..

రూ.50 వేల లంచం తీసుకుంటూ..

- ఏసీబీకి చిక్కిన కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణయ్య పాలవ్యాపారి నుంచి చేతివాటం



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో రెండవ అతిపెద్ద యూనివర్సిటీగా పేరొందిన వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ఆడిట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబట్టారు. వర్సిటీలోని వివిధ మెసుల్లో పాలు సరఫరా చేస్తున్న వ్యాపారి నుంచి పాల బిల్లులను పాస్ చేయడానికి ప్రతిసారి బిల్లులో 5శాతం డిమాండ్ చేసేవాడు. దాంతో విసిగిపోయిన పాల వ్యాపారి వేధిస్తున్న కృష్ణయ్యపై ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య స్వీకరించారు. ఈ క్రమంలో వర్సిటీలోని తన ఆడిట్ ఆఫీస్‌లో కృష్ణయ్య పాల వ్యాపారి దగ్గరి నుంచి రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ మాట్లాడుతూ.. పెండం రాజేందర్ అనే పాల వ్యాపారి 2021 నుంచి 2023 వరకు యూనివర్సిటీకి పాలు, పెరుగు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో 2022-23 సంబంధించిన బిల్స్ పెండింగ్‌లో ఉన్నందున రిజిస్టర్ కృష్ణయ్యను కలిసి బిల్లును ఆమోదించాలని విజ్ఞప్తి చేశాడు. ఇదే అదనుగా భావించిన రిజిస్ట్రార్ రూ.50వేల లంచం డిమాండ్ చేసినట్టుగా తెలిపారు. గతంలోనూ రూ.10 వేలు ఫోన్ పే ద్వారా కృష్ణయ్య తన దగ్గర నుంచి వసూలు చేశారని, మిగిలిన బిల్లులను పాస్ చేయడానికి రూ.50 వేలు డిమాండ్ చేస్తూ పలుసార్లు ఫోన్ చేశారన్నారు. లంచం ఇవ్వకుంటే హాస్టల్‌లో ఈ మధ్య జరిగిన రూ.2 కోట్ల కుంభకోణం విచారణతో తన బిల్లులు పాస్‌కావని పలుమార్లు బెదిరించడంతో ఏసీబీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. అనంతరం కృష్ణయ్యను అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో ప్రేవశపెట్టి రిమాండ్‌కు తరలించనున్నట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

విద్యారంగానికి తొలి ప్రాధాన్యతనివ్వాలి

- చదువుల తెలంగాణగా అభివృద్ధి చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ సూచన
- సర్కారు బడులు నిలబడాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ అన్నారు. చదువుల తెలంగాణగా అభివృద్ధి చేయాలని సూచించారు. మానవాభివృద్ధిలో ముందుండాలన్నా, ఆర్థిక రంగంల అంతరాలు పోవాలన్నా సమాజం బాగుపడాలన్నా విద్యారంగంపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నాగేశ్వర్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ విద్యారంగం మార్పువైపు అభివృద్ధి అయ్యేలా అడుగులు ఉండాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చి విద్యారంగానికి కేటాయింపులు పెంచకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేసిందన్నారు. అందరికీ నాణ్యమైన, గుణాత్మక విద్యనందించే వైపు కొత్త ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా విద్యకు 15 శాతం నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ చేశారు. తలసరి ఆదాయం పెరిగిందని చెప్పుకునే ముందు, ఆర్థిక, సామాజిక అంతరాలను గమనించాలని సూచించారు. అంతరాలు లేని అభివృద్ధే కొత్త ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. దేశంలో విద్యారంగంలో విద్యాపనితీరు సూచిక ప్రకారం తెలంగాణ 31వ స్థానంలో ఉండడం వెనుకబాటుకు నిదర్శనమని అన్నారు. విద్యలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. ఉపాధ్యాయులు మరింత చైతన్యంతో విద్యాభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రయివేటు విద్యారంగం ఎంత అభివృద్ధి అయితే విద్యలో అంతరాలు అంత పెరుగుతాయని చెప్పారు. విద్యాసంస్థల్లో, చదువుల్లో సమానత్వం సాధిస్తేనే సమాజంలో సమానత్వం వస్తుందన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలనీ, చదువుల్లో అంతరాలు పోవాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కొత్త ప్రభుత్వం బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. వాటిని భర్తీ చేయకుండా ఉన్న ఉపాధ్యాయులపైనే భారం మోపుతున్నారని వాపోయారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రతినెలా మొదటి తేదీన వేతనాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ మూడు డీఏలను ఉద్యోగులకు చెల్లించేలా ఉత్తర్వులివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యారంగం పదేండ్లుగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. పర్యవేక్షణ కుంటుపడిందన్నారు. 21 డీఈఓ, 64 డిప్యూటీ ఈఓ, 580 పైగా ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. 774 ప్రధానోపాధ్యాయులు, 10 వేలకు పైగా ఉన్నత పాఠశాలల సబ్జెక్టు టీచర్ల పోస్టులు, 10 వేలకుపైగా ప్రాథమిక పాఠశాలల టీచర్ పోస్టులు ఖాళీగాలు ఉన్నాయని చెప్పారు. కాబోయే ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చే డైట్, బీఈడీ కాలేజీల్లో 99 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. వాటిని భర్తీ చేసి విద్యారంగాన్ని బాగు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ప్రధాన సంపాదకులు పి మాణిక్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్ అరుణ, కమలకుమారి, రాష్ట్ర కార్యదర్శులు ఎ సింహాచలం, ఈ గాలయ్య, ఎస్‌వై కొండల్‌రావు, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా బాధ్యులు కె రాజారావు, శ్యాం, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవోద్యమం 'నెవర్ ఎండ్'

- అమరుల స్ఫూర్తితో ఆధునిక పోరాటం
- అభాగ్యుల ఆకలి తీర్చడమే కమ్యూనిజం : పుస్తకావిష్కరణ సభలో వక్తలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విప్లవోద్యమం ఎప్పటికీ అంతం కాదనీ, అమరుల స్ఫూర్తితో ఆధునిక పోరాటం కొనసాగుతూనే ఉంటుందని పలువురు వక్తలు స్పష్టం చేశారు. అభాగ్యుల ఆకలి తీర్చడమే కమ్యూనిజం అనీ, దానికి ఓట్లు, సీట్లతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ఎమ్ విప్లవకుమార్, ఏ విజయకుమార్ రచించిన 'నెవర్ ఎండ్'...వీరులకు మరణం లేదు...పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమురయ్య హాల్‌లో జరిగింది. తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక సభ్యులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజాకవి జయరాజ్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఎదుటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు కదిలించి, ఆదుకోవడమే కమ్యూనిజం అని చెప్పారు. ప్రస్తుతం రామాలయం, అక్షింతలు వంటి తిరోగమన శక్తుల చర్యల్ని చూస్తున్నామనీ, దానికి విరుగుడుగా జనవరి 26న జరిగే 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ పీఠికను కరపత్రాలుగా ముద్రించి, గడప గడపకూ పంచాలని చెప్పారు. తెలంగాణలో విప్లవ చైతన్యం ఉందనీ, దాన్ని ఏకతాటిపైకి తెచ్చి ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. వర్గ శత్రువులే కాదు...ఒకే వర్గానికి చెందిన వారిని కూడా ఎలా అంతం చేస్తారో ఈ పుస్తకంలో హెచ్చరికగా చెప్పారన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో ప్రస్తుతం చదివేకాలం తగ్గి, చూసే కాలం పెరిగిందనీ, వీరుల చారిత్రాత్మక పోరాటాల స్ఫూర్తి రగిల్చేలా దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పుస్తక ఆవిష్కర్త, ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ హృదయం ఉన్నవారు ఎవరైనా కమ్యూనిస్టుల ప్రభావానికి లోను కావల్సిందేనన్నారు. ప్రజలు తిరుగుబాటుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారనీ, అయితే గతంలో మాదిరి ప్రత్యక్షంగా రాకపోయినా, సమయం వచ్చినప్పుడు అండగా నిలుస్తారనీ, ఇదే ఆధునిక పోరాట ఉద్యమకాలం అని విశ్లేషించారు. దీనికి రాష్ట్రంలో ప్రభుత్వ మార్పును ఉదాహరణగా చెప్పారు. చీకటి నుంచి వెలుగుకు నిరంతరం నడుస్తూనే ఉండాలంటూ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తిని వివరించారు. ప్రముఖ కవి డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ 'నెవర్ ఎండ్' పుస్తకాన్ని ఉద్యమం మీది ప్రేమతో, జీవన సంఘర్షణ మూలాల్లోకి వెళ్లి, చారిత్రక పరిశోధనను జర్నలిస్టు కోణంలో గొప్పగా ఆవిష్కరించారని కొనియాడారు. కవి యాకూబ్ మాట్లాడుతూ ఆత్మకథలు రాయడానికి గొప్పవారే కావల్సిన అవసరం లేదనీ, ఎవరి జీవితం వారికి గొప్పదేనని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఆత్మకథలు రాసుకుంటే, వారు జీవించిన కాలం, మార్గంతో పాటు మరికొందరు వ్యక్తులు చరిత్ర పుటల్లోకి ఎక్కుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. యువ రచయిత్రి సాత్విక నన్నెబోయిన మాట్లాడుతూ ఈ పుస్తకంలోని 14 మంది వీరుల చరిత్రలు భవిష్యత్ తరాలకు వెలుగు దివ్వెలుగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. శృతి, సాగర్‌ల ఎన్‌కౌంటర్ ఘటన తన జీవితాన్ని ప్రభావితం చేసిందని చెప్పారు. పుస్తక రచయితలు ఎమ్ విప్లవకుమార్, ఏ విజయకుమార్ మాట్లాడుతూ అమరుల కుటుంబాల పరామర్శ, పుస్తక రచనకు దారితీసిన పరిస్థితుల్ని వివరించారు. కార్యక్రమానికి అమరుల కుటుంబసభ్యులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఏ వెంకటేష్, మాజీ ఉపాధ్యక్షులు భీరెడ్డి సాంబశివ, ప్రముఖ కవులు చింతల యాదగిరి, తగుళ్ల గోపాల్, దాసరి యువరాణి, నక్క అంజయ్య, అనంతోజు మోహనకృష్ణ, జేకే శ్రీనివాస్, జీ గంగాధర్‌రెడ్డి, ఆర్వీ సుబ్బు, ఈసంపల్లి బాబు, నూకల అశోక్, బొంత వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోలీస్ డ్యూటీ మీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆల్ ఇండియా పోలీస్ ఈక్వెస్ట్రియన్ 42వ ఛాంపియన్‌షిప్, మౌంటెడ్ పోలీస్ డ్యూటీ మీట్ ముగిసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో నిర్వహించిన ముగింపు వేడుకలకు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ కమాండెంట్ వీఎస్ఎం ఎయిర్ మార్షల్ ఎస్.శ్రీనివాస్ హాజరయ్యారు.

టీచర్లలో టెట్ టెన్షన్!

- ఉత్తీర్ణత అవుతామా? లేదా?
- ఏండ్ల తరబడి బోధిస్తున్నా పాసయ్యేది కష్టమే
- ఉపాధ్యాయులను వేధిస్తున్న ఎన్‌సీటీఈ నిబంధన
- ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష లేదంటున్న విద్యాశాఖ
- డీఎడ్, బీఎడ్ అభ్యర్థులతోపాటే రాయాలంటున్న అధికారులు
- ఏప్రిల్‌లో టెట్ నిర్వహణకు ఏర్పాట్లు
- మేలో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు
- విద్యాశాఖ కసరత్తు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదోన్నతుల కోసం ఎదురుచూసే టీచర్లను ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) టెన్షన్ వేధిస్తున్నది. ఎందుకంటే ఉపాధ్యాయులకు పదోన్నతులు కావాలంటే టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. ఇదే విషయాన్ని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీఈటీ) స్పష్టం చేసింది. ఉపాధ్యాయులుగా నియామకం కావాలన్నా, పదోన్నతి పొందాలన్నా టెట్‌లో ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి అంటూ ఎన్‌సీఈటీ 2010లో నిబంధనలను విడుదల చేసింది. అయితే 2015లో చివరిసారిగా రాష్ట్రంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినా ఆ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ వర్తింపచేయలేదు. ఎనిమిదేండ్లుగా పదోన్నతుల కోసం ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు పదోన్నతులు కావాలంటే ఎన్‌సీఈటీ నిబంధనల ప్రకారం హైకోర్టు ఆదేశాలతో టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అని విద్యాశాఖ ప్రకటించింది. సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ), స్కూల్ అసిస్టెంట్లు (ఎస్‌ఏ) తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణులు కావాలని స్పష్టం చేసింది. అయితే ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. కానీ ప్రత్యేక టెట్ నిర్వహించేది లేదనీ, అందరికీ ఒకే టెట్ ఉంటుందనీ, డీఎడ్, బీఎడ్ అభ్యర్థులతోపాటే ప్రస్తుత ఉపాధ్యాయులు రాయాలని విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు. ఇది ఉపాధ్యాయుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నది. టెట్‌లో ఉత్తీర్ణత అవుతామా? లేదా? అన్న ఆందోళన వారిని వేధిస్తున్నది.

2010 తర్వాత టెట్ నిర్వహించని విద్యాశాఖ

రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 1,22,386 ఉపాధ్యాయ పోస్టులున్నాయి. అందులో ప్రస్తుతం 1,03,343 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 19,043 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2010కి ముందు ఉపాధ్యాయులుగా నియామకమై బోధనలో ఉన్నారు. స్కూల్ అసిస్టెంట్లు అయితే ఎవరి సబ్జెక్టును వారే బోధిస్తారు. ఇప్పుడు పదోన్నతులు పొందాలంటే టెట్ ఉత్తీర్ణత కావాలన్న నిబంధన వారిని వేదనకు గురిచేస్తున్నది. 2010 తర్వాత ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించలేదు. వారు రాయాలని విద్యాశాఖ ప్రకటించలేదు. ఇప్పుడు టెట్ ఉత్తీర్ణత కావాలని చెప్పడంతో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉనానరు. టెట్ పేపర్-1 ఉత్తీర్ణత కావాలంటే చైల్డ్ డెవలప్‌మెంట్, పెడగాజీ, తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ చదవాలి. పేపర్-2 పాసవ్వాలంటే చైల్డ్ డెవలప్‌మెంట్, పెడగాజీ, తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ (మ్యాథ్స్, సైన్స్ అభ్యర్థులకు) లేదా సోషల్ స్టడీస్ (సోషల్ అభ్యర్థులకు) 150 మార్కుల చొప్పున పరీక్ష ఉంటుంది. అందులోనూ 150 మార్కుల్లో ఓసీలు 90 మార్కులు (60 శాతం), బీసీలు 75 మార్కులు (50 శాతం), ఎస్సీ,ఎస్టీలు 60 మార్కులు (40 శాతం) సాధిస్తేనే ఉత్తీర్ణులవుతారు. ఇందులో ఓసీలు ఉత్తీర్ణులు కావడం కొంత కష్టంగానే ఉన్నది. డీఎడ్, బీఎడ్ అభ్యర్థులు కోచింగ్‌లకు వెళ్లి సన్నద్ధమైతేనే గతేడాది సెప్టెంబర్ 15న నిర్వహించిన టెట్‌లో 3.5 శాతం మాత్రమే పాసయ్యారు. ప్రస్తుతం ఉపాధ్యాయులుగా ఉన్న వారు టెట్ ఉత్తీర్ణత పొందడం కష్టంగానే ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

టెట్ నిర్వహణకు విద్యాశాఖ ఏర్పాట్లు

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఏప్రిల్‌లో టెట్ నిర్వహించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. మేలో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని భావిస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆలోచిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించాలని అధికారులు భావిస్తున్నారు. ఇంకోవైపు డీఎస్సీ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలో 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లాస్థాయి నియామక కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ సెప్టెంబర్ ఆరో తేదీన విడుదల చేసిన విషయం తెలిసిందే. 1,77,502 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. తాజాగా ఉపాధ్యాయ ఖాళీల వివరాలను పంపాలంటూ డీఈవోలను విద్యాశాఖ ఆదేశించింది. మెగా డీఎస్సీ ప్రకటిస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అందుకనుగుణంగా 11 వేల ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

టెట్ నుంచి మినహాయింపునివ్వాలి : చావ రవి, ప్రధాన కార్యదర్శి, టీఎస్‌యూటీఎఫ్

ఉపాధ్యాయుల పదోన్నతుల్లో సంక్షోభాన్ని రాష్ట్ర ప్రభుత్వం నివారించాలి. గత ఎనిమిదేండ్లలో పదోన్నతుల్లేక టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. పదోన్నతులు పొందాలంటే ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం టెట్ ఉత్తీర్ణులు కావాలనడం ఉపాధ్యయులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. పదోన్నతులకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలి. లేదా ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేకంగా టెట్‌ను నిర్వహించాలి. అదీ వీలుకాకుంటే కనీసం ఐదేండ్ల వరకు ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణులు కావాలనే నిబంధనను విధించాలి.

టాప్‌టెన్‌లో మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ ఎ.విజయ్ ప్రకాశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఢిల్లీలో జరిగిన మూడో జాతీయ ప్రధాన కార్యదర్శుల సదస్సులో తెలంగాణకు చెందిన మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ ఏ. విజయ్ ప్రకాష్ రక్షిత తాగు నీరు విభాగంలో దేశంలోనే మొదటి పది మంది నిపుణులలో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023-24 వాల్ ఆఫ్ ఫేమ్‌లో స్థానం సంపాదించారు. 2023-2024 సంవత్సరానికి గాను నిటిఆయోగ్ ద్వారా దేశంలో తాగు నీటి సరఫరాలో విధాన పరమైన అంతరాలు, సవాళ్లను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న పద్ధతులను గుర్తించి వాటి తగిన గుర్తింపునిస్తున్నారు. అయితే దేశవ్యాప్తంగా ఈ అంశంలో పది మందిని గుర్తించగా అందులో మన రాష్ట్ర మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ విజయ్ ప్రకాష్ చోటు సంపాదించారు.



ఐదో అంతస్తు నుంచి దూకి..

- గీతం యూనివర్సిటీలో విద్యార్థిని ఆత్మహత్య
- విషాద ఛాయలో యూనివర్సిటీ
- ఆత్మహత్యపై ఆరా తీస్తున్న పోలీసులు

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం యూనివర్సిటీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. బీటెక్ విద్యార్థిని భవనం పైనుంచి దూకి శుక్రవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శిల్పా బృందావన్ కాలనీ, ఎల్లమ్మబండ కూకట్‌పల్లికి చెందిన రేణు శ్రీ (18).. పటాన్‌చెరు మండలం రుద్రారం శివారులోని గీతం యూనివర్సిటీలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. శుక్రవారం యూనివర్సిటీకి వచ్చిన రేణు శ్రీ.. సాయంత్రం కళాశాల ప్రాంగణంలోని ఐదో అంతస్తుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో.. కళాశాల సిబ్బంది, విద్యార్థులు వెంటనే పటాన్‌చెరు పట్టణంలోని ధ్రువ ఆస్పత్రికి తరలించారు. కాగా ఆమె అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరులోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి వచ్చిన తల్లిదండ్రులు మోటపర్తి లక్ష్మీ సరస్వతి, మోటపర్తి రాహులు కన్నీరు మున్నీరయ్యారు. రేణు శ్రీ ఆత్మహత్యపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా గీతం యూనివర్సిటీలో విద్యార్థిని మృతి చెందడంతో యూనివర్సిటీ విషాద ఛాయలో మునిగిపోయింది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ లాలూ నాయక్ తెలిపారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

కాంగ్రెస్‌ను బదనాం చేస్తున్నారు

- బీఆర్ఎస్ నేతలపై వీహెచ్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలకు పనిలేక 420 బుక్‌లెట్లతో కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తున్నారని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తమ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని గుర్తు చేశారు.

న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : దాడుల సందర్భంగా జర్నలిస్టుల వ్యక్తిగత డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్న సమయంలో పారదర్శకత లోపించిందని, అనుసరించాల్సిన ప్రక్రియ ఏదీ అనుసరించలేదని ఆన్‌లైన్ పోర్టల్ న్యూస్‌క్లిక్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు శుక్రవారం దర్యాప్తు సంస్థలకు, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ముందు న్యూస్‌క్లిక్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తన వాదనలు వినిపిస్తూ, "చట్టపరంగా అనుసరించాల్సిన క్రమమేదీ పాటించలేదు. ఎలాంటి పత్రాలు ఇవ్వలేదు. ఏదీ జరగలేదు." అని చెప్పారు. గతేడాది అక్టోబరులో న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ నివాసం, కార్యాలయాలపై ఢిల్లీ పోలీసులు దాడి చేసి ఆయనను యుఎపిఎ కేసులో అరెస్టు చేశారు. పిటిషనర్ ఎందుకు నేరుగా సుప్రీం కోర్టునే ఆశ్రయించారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. దానిపై సిబల్ స్పందిస్తూ, వ్యక్తిగత డిజిటల్, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకోవడంపై మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ ఫౌండేషన్ ఆఫ్ మీడియా ప్రొఫెషనల్స్, ఐదుగురు విద్యావేత్తలు పెట్టుకున్న ఇటువంటి పిటిషన్లు ఇప్పటికే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో వున్నాయని, అందుకే తాము కూడా సుప్రీంనే ఆశ్రయించామని చెప్పారు. వెంటనే కోర్టు, న్యూస్‌క్లిక్ కేసును కూడా ఆ పిటిషన్లతో కలిపివేసింది. విద్యావేత్తలు, మీడియా వ్యక్తులపై దాడులు జరిపిన సందర్భాల్లో వారి ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నప్పుడు వాటిల్లోని వ్యక్తిగత డేటాను సమగ్రతను కాపాడేందుకు సిబిఐ మాన్యువల్‌లోని ఆదేశాలకు కట్టుబడి వుండాలంటూ డిసెంబరు 14న మరో సుప్రీం బెంచ్ కేంద్రాన్ని ఆదేశించింది. కొత్త మార్గదర్శకాలు జారీ చేసేందుకు కసరత్తు జరుగుతోందని ఆ సమయంలో కేంద్రం తెలిపింది. ఇందుకు కనీసం మూడు మాసాలు పడుతుందని చెప్పింది. దాంతో ఆ పిటిషన్లపై విచారణను ఫిబ్రవరి 6కి వాయిదా వేసింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శనివారం | జనవరి 06, 2024 | www.navatelangana.com



మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐ అండ్ పి.ఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మాలల, శాలువాలతో ఘనంగా సన్మానించి.. పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట పార్టీ నాయకులు చిగిరింత దయారెడ్డి, రాజేందర్ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. నవతెలంగాణ - బడంగ్‌పేట్

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి డివిజన్‌లో క్షౌరవృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నవతెలంగాణ-2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల గొంతుకై, మంచి పరిశోధనాత్మకమైన వార్తలు రాస్తున్న నవ తెలంగాణ దినపత్రికను తప్పక ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఈ ఆవిష్కరణలో క్షౌరవృత్తిదారుల సం ఘం రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేశం, రాష్ట్ర సహాయ కార్యదర్శి నెలకంటి చందర్, కె.వి.పి.ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంధం మనోహర్, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకన్న ఉన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఉప్పల



నవతెలంగాణ -నాగోల్

బీఎన్‌రెడ్డి నగర్ సుధాకర్ రెడ్డి మెమోరియల్ అకాడమీలో శుక్రవారం సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2023ను అడిషనల్ ఎస్పీ వెంకట్రావుతో కలిసి రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ చైర్మన్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ సావిత్రి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో 20 ప్లస్ 25 ప్లస్ 30 ప్లస్ 35 ప్లస్ 40 ప్లస్ 45 ప్లస్ 50 ప్లస్ ఉమెన్ అండ్ మెన్ డబల్ 300 మెంబర్స్ ఈ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు.తర్వాత శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో సుధాకర్ రెడ్డి సతీమణి డాక్టర్ సావిత్రి ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ జరగడం, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుంచి 300 మంది బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. గెలుపు ఓటములు ముఖ్యం కాదు..టోర్నమెంట్లో ఆడడమే ముఖ్యంగా భావించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ టోర్నమెంట్లో గెలిచిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఇంటర్నేషనల్ లెవల్లో కూడా గెలుపొంది.. మన తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ట్రెజరర్ బాబు, తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి వంశీ, భద్రాద్రి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్, ఖమ్మం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉపల్ రెడ్డి, బ్యాడ్మింటన్ కోచ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలు కూల్చివేత

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్ళకుంట ప్రభుత్వ శిఖం భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్ కమిషనర్ వసంత ఆదేశం మేరకు శుక్రవారం మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు కూల్చివేశారు. ఎఫ్టీఎల్‌లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న రెండు నిర్మాణాలను గుర్తించిన గ్రామస్తులు మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో నీటిపారుదల శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్దన్, జల్‌పల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి హబీబున్నీసాలు తమ సిబ్బందితో కలిసి సర్వేనెంబర్ 164, 207, 208, 209, 210, 211, 212, 213లలో వెలసిన అక్రమ నిర్మాణాలను జేసీబీ సహాయంతో రెండు నిర్మాణాలను, ప్రహరీ గోడను కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ లో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ ఎఫ్‌టిఎల్ శిఖం భూమిలో భూ కబ్జాదారులు రాత్రి రాత్రి అక్రమ నిర్మాణాలను చేపడుతూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి, అక్రమ నిర్మాణాలను చేపట్టినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను ఎవ్వరు కొనుగోలు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్ ముఖ్య నాయకులకు అనుసరించాల్సిన వ్యూహాలపై దిశ, నిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ కలిసి మెలిసి బాగా పనిచేశారని గుర్తుచేశారు. అదే ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, కొంద్రా శ్రీనివాస్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, శైలజ రెడ్డి, లోకసాని కొండల్ రెడ్డి, కంచర్ల శేఖర్,పెంబర్తి శ్రీనివాస్, సాజిద్, వెంకటేష్ గౌడ్, పుష్పలత రెడ్డి, స్వప్న రెడ్డి పాల్గొన్నారు.

'విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఏబీవీపీ కోఠి జిల్లా కన్వీనర్ సభావట్.కళ్యాణ్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోఠి జిల్లాలోని సిటీ కళాశాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వలన విద్యార్థులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు సమయానికి రాక కళాశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సామర్థ్యాన్ని మించి ప్రయాణం చేస్తున్నారని, దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు కళాశాల నుండి తిరిగి ఇంటికి వెళ్లడానికి దాదాపు రాత్రి 9 గంటల సమయం పడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కళాశాల విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యక్షులు సజన్, నగర కార్యదర్శి రాహుల్, కళాశాల కార్యదర్శి జితేందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్, కో కన్వీనర్ సాయి, కేల్ కన్వీనర్ అరుంధతి, విద్యార్థి నాయకులు హైమావతి, చందన, రోహిత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ - హయత్ నగర్

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ముగ్గురికి జైలు శిక్ష పడినట్లు తెలిపారు. మన్సూరాబాద్‌కు చెందిన నాగేశ్వరరావుకు మూడు రోజుల జైలు శిక్ష, వనస్థలిపురానికి చెందిన మురళికి మూడు రోజుల జైలు శిక్ష, మన్సూరాబాద్ సాయి నగర్‌కు చెందిన ఓ వ్యక్తికి రెండు రోజుల జైల్ శిక్షను విధించినట్టు రంగారెడ్డి జిల్లా కోర్ట్ 6వ స్పెషల్ మెట్రోపాలిటన్ కోర్ట్ జడ్జి మంజుల వెల్లడించారు.

బ్రాంచి మేనేజర్‌గా పూర్ణిమ సేవలు అమోఘం



- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ మేనేజర్లు యూసుఫ్, బాలనాగు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తూ, బ్యాంకు లక్ష్యాలను సాధించడంలో బ్రాంచి మేనేజర్ పూర్ణిమ చేసిన కృషి అమోఘమని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజీనల్ మేనేజర్లు యూసుఫ్, బాలనాగు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం వివిధ బ్యాంకుల మధ్య విపరీతమైన పోటీ ఉన్న తరుణంలో ఖాతాదురులను కాపాడుకోవడం అంటే అంత సులువైన విషయం కాదన్నారు. కానీ బ్రాంచి మేనేజర్‌గా పూర్ణిమ బాధ్యతలు నిర్వహించిన అన్ని బ్రాంచీల్లో వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు.

రాంనగర్ తెలంగాణ గ్రామీణ బ్రాంచి మేనేజర్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పలువురు ఖాతాదారులు కూడా హాజరయ్యారు. ముఖ్య అతిథిలుగా బ్యాంకు రీజినల్ మేనేజర్లు యూసుఫ్, బాలనాగులు హాజరై ఆమెకు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన ప్రతీ ఉద్యోగి పదవీ విరమణ అనేది అతి సహజమన్నారు. అయితే విధుల నిర్వహణలో మనం సాధించిన ప్రగతిని ప్రతి ఒక్కరూ గుర్తుకు పెట్టుకునే విధంగా ఉండాలన్నారు. అప్పుడే మన తోటి ఉద్యోగులే కాకుండా ప్రతీ ఒక్కరి గుండెల్లో పదికాలల పాటు చిరస్థాయిగా నిలిచిపోతామన్నారు. పదవీ విరమణ అనంతరం ఇదే మనకు చెప్పలేనంత సంతోషాన్ని ఇస్తుందన్నారు. ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న పూర్ణిమ తన ప్రశాంత జీవితం మరింత ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ నాయకుడు రాజ్ కుమార్, రిజైర్డ్ బ్యాంకు మేనేజర్ రాంచందర్ తో పాటు మహేశ్వర్, నాగధర్, చల్లా వినోద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్ షైన్ బేకరి యజమాన్యం ప్రత్యేకంగా తీసుకొచ్చిన కేక్ ను పూర్ణిమ కట్ చేశారు

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్



- ఇస్రో సైంటిస్ట్ శివ శంకర్

నవతెలంగాణ - చైతన్యపురి

దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని ప్రముఖ ఇస్రో సైంటిస్ట్ ఇ .శివశంకర్ అన్నారు. ఆర్కేపురం పాఠశాల 13వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం పల్లవి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జెడిఓ అంకమ్మరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్ -2 ప్రయోగం ఎంతో గొప్పదని, ఆ ప్రయోగం గురించి విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. ఆ ప్రయోగాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఒక సైంటిస్ట్‌గా తన అనుభవాలను విద్యార్థులతో కలిసి పంచుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ప్రముఖ ఇంద్రజాలికుడు రామ్ అఖిల్ చేసిన ఇంద్రజాల విద్య అందరినీ అబ్బురపరిచింది. తర్వాత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అప్పారావు, లిటిల్ ఛాన్స్ ప్రిన్సిపల్ అనుపమ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగుల అరుణ రెడ్డి వర్ధంతి



నవతెలంగాణ - ఎల్బీనగర్

మహాత్మ గాంధీ న్యాయ కళాశాల చైర్మన్ గంగుల గోవర్ధన్ రెడ్డి సతీమణి గంగుల అరుణ రెడ్డి ప్రథమ వర్ధంతిని శుక్రవారం అల్కపురి స్వాగత్ గ్రాండ్ హోటల్ లో కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అరుణ రెడ్డి ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్‌గా కొంత కాలం పనిచేశారన్నారు. అంతేకాదు ఆమె ఎంతో మంది పేదలకు ఉచితంగా న్యాయ సలహాలు అందించారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి చేయూతనిచ్చారని కొనియాడారు. సమాజం కోసం అరుణ రెడ్డి తపించే వారని అన్నారు. ఆమె లేని లోటు ఎవ్వరు తీర్చలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గంగుల గోవర్ధన్ రెడ్డి, డా.గంగుల నవ్య రెడ్డి, సాయి, రామకృష్ణా పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్, బొక్క భూపాల్ రెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు అఫ్జల్, సైదులు, శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ - చైతన్యపురి

రాష్ట్రంలో విద్యుత్ ఉద్యో గులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించాలని టీఆర్ వికేఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యద ర్శులు కేవీ జాన్సన్, కోడూరి ప్రకాష్‌లు కోరారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయం నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్పందించిన మంత్రి కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు తగు నిర్ణయాలు తీసుకుంటామని భరోసా ఇచ్చి నట్లు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, జెన్ కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్, రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ వి నిరంజన్, ఎస్‌పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు ఎండి యూసుఫ్, టిఎస్ ట్రాన్స్కో కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం దేవేందర్ రెడ్డి, పి రాములు తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి



- కార్పొరేటర్ జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

ప్రభుత్వ భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని టీఎస్ఆర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 28వ డివిజన్ పరిధిలోని టీఎస్ఆర్ నగర్ కాలనీ పరిధిలో పెద్ద చెరువు కట్టను ఆక్రమించి, అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అంతే కాదు ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా..కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడం చూస్తుంటే..అధికారులపై పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ఓ పెద్ద నాయకుడి అండతోనే ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. రౌడీలలా వ్యవహరిస్తూ ప్రశ్నించిన వ్యక్తులను బెదిరించడమే కాకుండా.. ఎక్కడైనా ఎవరికైనా చెప్పుకోండి, ఎవ్వరు ఏమి చేయలేరంటూ ఇష్టానుసారంగా చెరువు కట్టను తొవ్వి నిర్మాణాలను చేపడుతున్నారని ఆరోపించారు. దాదాపు 100 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని, అధికారులు ఎప్పటికైనా వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాలనీవాసులతో కలిసి ము న్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. వినతి ఇచ్చిన వారిలో టీఎస్ఆర్‌నగర్ కాలనీవాసులు ఉన్నారు.

'లేబర్ అడ్డాలపై కనీస సౌకర్యాలు కల్పించాలి'

నవతెలంగాణ - ధూల్ పేట్

కార్మికుల లేబర్ అడ్డాలపై కనీస సౌకర్యాలు కల్పించాలని యూనియన్ సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్ కోరారు. సీఐటీయూ సౌత్ జిల్లా పరిధిలో తాడ్‌బన్ లేబర్ అడ్డాలో శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు లేబర్ అడ్డాల వద్ద మంచి నీరు, టాయిలెట్స్ వంటి ఏర్పాటు చేయాలన్నారు. సంఘం నిర్మాణానికి సభ్యత్వం చేరడం కీలకం అన్నారు. సౌత్ జిల్లాలో సీఐటీయూ సభ్యత్వం క్యాంపెయిన్‌కు మంచి స్పందన లభిస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ క్యాంపెయిన్‌లో జిల్లా కమిటీ అధ్యక్షురాలు ఎం.మీనా, నాయకులు అబ్దుల్ సత్తార్, జంగయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరంగా సమావేశమైన కౌన్సిలర్లు



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో 18మంది కౌన్సిలర్లు అత్యవసర సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు కౌన్సిలర్లు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ 18 మంది కౌన్సిలర్స్ ఒకే తాటిపైకి వచ్చి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌గా కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్‌ను ఎన్నుకునే సమాలోచనలు చేసినట్లు వెల్లడించారు. కొన్ని కారణాల వలన గైహాజరు అయిన నలుగురు కౌన్సిలర్‌లు కూడా వారికే మద్దతుగా లభించే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్లు కోశిక ఐలయ్య, కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్స్ కాకుమాను సునిల్, బాలప్ప, కంబాలపల్లి ధన్ రాజ్, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, కుంట ఉదయ్ శ్రీ గోపాల్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, రొక్కం అనిత చంద్ర శేఖర్ రెడ్డి, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, పుల్లగుర్రం కీర్తన విజయనంద్ రెడ్డి, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, తాలపల్లి సంగీత మోహన్ గుప్తా, మర్రి మాధవి మహేందర్ రెడ్డి,మేతరీ అనురాధ దర్శన్, కొంద్రు మల్లేష్, కో-ఆప్షన్ సభ్యులు కాకుమాను చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ - హస్తినాపురం

డివిజన్ పరిధిలోని సాయి ప్రకాష్ నగర్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ శుక్రవారం కాలనీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రకాష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాఘవేందర్, ప్రవీణ్, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ పటేల్, గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రనాయక్, మమత, మల్లేష్ గౌడ్, రేణుక గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉన్నత, విదేశీ చదువులపై అవగాహన'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఉన్నత విద్య, విదేశీ ఉజ్వల భవిష్యత్ చదువులపై యువతకు అవగాహన కల్పించడం అభినందనీయమని మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.పి శ్రీనివాసరావు, సెక్రెటరీ ఎం. కృష్ణ కుమార్ అన్నారు. మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల స్వయం ప్రతిపత్తి గల సంస్థ ఉన్నతి ఎం ఈ సిఎస్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్-2024ను రెండవసారి మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజ్, సైదాబాద్, హైదరాబాద్, మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాల(ఎంవిఎస్ఆర్ఈసి) శుక్రవారం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉన్నత విద్య, విదేశీ చదువులు మరియు పరీక్ష ప్రిపరేషన్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎఫ్ఏఐఆర్ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ప్రోగ్రామ్‌కు ఈ ఫీల్డ్‌లో 20 ప్రసిద్ధ అసోసియేట్ భాగస్వాములు మద్దతు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా విద్యార్థులు



ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జూపూడి సుధాకర్, ఎంఇసిఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కిలిమంజారో వెళ్లిన యువకుడికి సన్మానం



నవతెలంగాణ-కాప్రా

కిలిమంజారో వెళ్లిన సిమ్ లయన్ ఫిట్‌నెస్ వ్యవస్థాపకుడు కె.జయసింహ గౌడ్‌ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మిలు సన్మానించారు. కె.జయసింహ గౌడ్ డిసెంబర్ 27న ఆఫ్రికా దేశం టాంజానియాలోని కిలిమం జారో వెళ్లారు. పర్వతం పైకి వెళ్లడానికి 5 రోజులు పట్టింది. 1 జనవరి 2024న కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. జయసింహ గౌడ్ భారతదేశంలో ఫిట్‌నెస్‌ను ప్రోత్సహిం చడానికి సాహస యాత్రలు చేస్తున్నారు. కిలిమంజారో 19,341 అడుగులతో ప్రపంచంలోని అతిపెద్ద అగ్నిపర్వత పర్వతాలలో ఒకటి. రష్యాలోని 18642 అడుగుల ఎత్తైన ఎల్బ్రస్ పర్వతానికి కూడా వెళ్లినట్టు జయసింహ తెలిపారు.



మల్లాపూర్ శ్రీకరి మహాసన హై స్కూల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల ఆర్గనైజింగ్‌లో జరిగిన మల్టీఫెసిటెడ్ ఎక్స్పిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జేరిపోతుల ప్రభు దాస్ హాజరై మాట్లాడారు. ఇలాంటి ఎక్స్పిబిషన్ వల్ల విద్యార్థుల్లో ఉన్న టాలెంట్‌ను గుర్తించడమే కాకుండా వారి అభివద్ధికి ఎంతో దోహదపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ సాయి బాబా, పాఠశాల ప్రిన్సిపాల్ మల శనోయ్ పర్యాల్, బోర్డు సభ్యులు సుచిత్ర రేఖ, పద్మజ రేఖ, లక్ష్మీనారాయణ, జేఆర్‌కే శర్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

బీజేపీని తిరస్కరిద్దాం.. విద్యా రంగాన్ని కాపాడుకుందాం

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్
- చలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

జనవరి 12న ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే చలో పార్లమెంట్‌ను విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ పిలుపునిచ్చారు. విద్యరంగాన్ని కాపాడుకుందాం.. బీజేపీని తిరస్కరిద్దామని... నూతన విద్యావిధానాన్ని వ్యతిరే కిద్దాం.... దేశాన్ని కాపాడుదామన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో చలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యపై దాడి ప్రమాదకర స్థాయికి చేరుకుంటోందన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం, విచ్ఛిన్నం చేయడమే కాకుండా దాని స్థానంలో మతపరమైన, విధ్వంసక పథకంతో విద్య రాజ్యాంగ స్ఫూర్తికి, భావవ్యక్తీకరణ భిన్నంగా నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని కాషాయికరణకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పాఠ్య పుస్తకాల నుంచి భారతదేశం అనే దేశం పేరును తొలగించే ప్రయత్నాన్ని కూడా ప్రారంభించిందన్నారు. సిలబస్ మార్పులు చేసి ఆర్ఎస్ఎస్ భావాజాలంతో పాఠ్యంశాలు నింపే ప్రయత్నం చేస్తున్నదన్నారు. విద్యారంగంలో అన్ని కీలకమైన పోస్టులలో ఆర్ఎస్ఎస్ వ్యక్తులను నింపుతున్నారని.. క్యాంపస్ డెమోక్రసి లేకుండా చేస్తున్నారని... పోరాడుతున్న వారిపై కేసులు మోపుతున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని నియంత్రించే ప్రపంచంలోనే అతిపెద్ద ఫాసిస్ట్ సంస్థ ఆరెస్సెస్ 100వ వార్షికోత్సవం జరుపుకుంటున్నదని... ఈసందర్భంగా మన దేశంలోని విద్యారంగం, ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల విలువలపై సంఘపరివార్ శక్తులు వారి దాడులను పెంచవచ్చని అనుమానిస్తున్నట్టు పేర్కొన్నారు. అందుకే ఈ దాడుల సవాళ్ళను స్వీకరిస్తునే దేశంలో విద్యార్థి ఉద్యమాల ఊపును కొనసాగించడం అత్యవసరమన్నారు. దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల 16 విద్యార్థి సంఘాలు అన్ని ఒకే వేదికపై వచ్చి "యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా" పేరుతో యునైటెడ్ స్టూడెంట్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి భారతదేశంలో విద్య, ఉపాధి రంగాన్ని రక్షించే పోరాటాన్ని బలోపేతం చేయడంలో చేతులు కలపాలని, విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. దేశంలో ఎకతాటిపైకి వచ్చిన ఈ సంఘాలు "సేవ్ ఎడ్యుకేషన్ - రిజెక్ట్ ఎన్.ఇ.పి.". "సేవ్ ఇండియా, రిజెక్ట్ బీజేపీ" నినాదాలతో, దేశవ్యాప్తంగా ప్రచారాలు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ నెల 12న ఢిల్లీలో ఉమ్మడి పార్లమెంట్ మార్చ్ నిర్వహించాలని, యునైటెడ్ స్టూడెంట్ ర్యాలీని నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు తెలిపారు. చలో పార్లమెంట్ ర్యాలీలో విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు అరుణ్, శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మనీష్, రాకేష్, లిఖిత్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

- ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు : తాసిల్దార్ అశోక్ కుమార్



నవతెలంగాణ-కీసర

కీసర మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు నిర్మించిన వాటిని శుక్రవారం రెవెన్యూ అధికారులు జేసీబీ సహాయంతో పోలీస్ సిబ్బందితో కలిసి కూల్చివేశారు .కీసర మండలంలోని నాగారం సర్వే నెంబర్ 84లో 15 ఇండ్లను , కుందనపల్లిలోని 152 ,153 సర్వేనెంబర్లలోని 17 ఇండ్లను చీర్యాల గ్రామంలోని 224 సర్వే నెంబర్‌లోని 15 ఇండ్లను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తాసిల్దార్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కూల్చివేతలు చేయడంతో ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇంటి నిర్మాణదారులు లబోదిబోమంటూ కన్నీళ్ల పర్యమయ్యారు. కొందరు వ్యక్తులు మాటలను నమ్మి డబ్బులు ఇవ్వడం జరిగిందని ఇలా అధికారులు వచ్చి కూల్చివేతలు చేస్తారని అనుకోలేదని వాపోయారు. తాసిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరైనా అన్యక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీఐటీయూలో చేరిన 100 మంది క్యాబ్ డ్రైవర్లు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండల పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్యాబ్ డ్రైవర్లు వారి హక్కుల సాధన కోసం సీఐటీయూలో చేరారు. చేరిన వారందరికీ సీఐటీయూ జిల్లా నాయకులు చింతల యాదయ్య యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొట్టకూటి కోసం డ్రైవర్ వత్తినే నమ్ముకొని సంవత్సరాలుగా కుటుంబాలను పోషించుకున్న డ్రైవర్ కార్మికులకు కొత్తగా వచ్చిన రవాణా చట్టం శాపంగా మారిందన్నారు. దేశంలో కార్మిక హక్కుల కోసం 50 సంవత్సరాలుగా అన్ని వర్గాల కార్మికులకు అండదండలుగా నిలబడుతూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తు న్న సీఐటీయూలోకి క్యాబ్ డ్రైవర్లు చేరడం శుభ సూచకం అన్నారు కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఓలా, ఉబర్, ఆటో డ్రైవర్లకు ప్రకటించిన విధంగా బీమా వర్తింపజేయాలన్నారు. నెలకు రూ. 20 వేలు డ్రైవర్లకు జీవన భృతి కింద ఇవ్వా లని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్ సబిత, సీఐటీయూ నాయకులు, జి. బాపిరెడ్డి,గట్టు మైసమ్మ కారు ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు రాములు, జనరల్ సెక్రెటరీ తోట సమ్మయ్య ఉపాధ్యక్షులు, రుక్మారెడ్డి నరసింహ, కోశాధికారి శివారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎస్ శ్రీధర్, సీహెచ్ శ్రీకష్ణ గౌడ్, కే ప్రకాష్ మాధవరెడ్డి, అడ్వైజరు ఏ శ్రీకాంత్ , వి శ్రీనివాస్, ఈ వెంకటేష్ టి. రాంప్రసాద్ ఎస్. గురుమూర్తి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబమే పెద్ద 420

- బీఆర్ఎస్ నేతలకు కర్రు కాల్చి వాతపెట్టినా బుద్ధి మారలేదు
- మల్లారెడ్డి లాంటి అక్రమార్కుల భరతం పడతాం
- టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

ఎన్నికలలో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని.. సర్కారు ఏర్పాటై నెల రోజులు కూడా కాకముందే 420 హామీలంటూ విమర్శలు చేయడంతో బీఆర్ఎస్ నేతలను ప్రజలు ఇసడించుకుం టున్నారని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారం అనుభ వించి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన బీఆర్ఎస్‌కు ఎన్నికలలో ప్రజల తగిన రీతిలో బుద్ధి చెప్పారని అయితే దానిని జీర్ణించుకోలేని కేసీఆర్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. కొత్త సర్కారు కొలువుదీరి నెల రోజులు కూడా పూర్తి కాకుండానే మొత్తం ఏదో జరిగిపోతుందని గ్లోబెల్స్ ప్రచారానికి తెరలేపారని.. ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో కంగు తిన్నారన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో అరాచకాలు, అక్రమాలే రాజ్యామేలాయని ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ ఆస్తులు పెరిగాయి తప్ప ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఏర్పాటు అనంతరం కేసీఆర్ అతని మంత్రి వర్గ అనుచరుల ఆస్తుల లెక్కలపై దర్యాప్తు జరిపితే ఇంకా అనేక నిజాలు బయటకు వస్తాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని మేడ్చల్‌లో అనేక భూములను చేరపట్టిన మల్లారెడ్డి అక్రమాలను అన్ని బయటకు తీస్తామని శుక్రవారం ప్రజా భవన్‌లో సుమారు అరు వందల మంది మల్లారెడ్డి బాధితులు ఫిర్యాదు చేశార ంటే మల్లారెడ్డి అక్రమాలు ఎన్నో ఆలోచించాలని అన్నారు. మల్లారెడ్డి పాదం మోపిన ప్రతి చోటా భూ కబ్జాలకు పాల్ప డ్డాడని ఇంకా అనేక మంది బాధితులు రొడ్డు మీదకు వస్తారని వారందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకతను ఓట్ల రూపంలో చూపించి ప్రజలు కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని ఎన్నికలలో ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు. కొత్త సర్కారుకు బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీగా సలహాలు ఇవ్వాల్సింది పోయి విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు.

10న శామీర్‌పేట మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 10న బుధవారం ఉదయం 11:30 నిమిషాలకు మండల సర్వసభ్య సమావేశం శామీర్‌పేట ఎంపీపీ దాసరి ఎల్లుబాయి అధ్యక్షతన నిర్వహిస్తారని ఎంపీడీవో వాణి గరుదాస్ శుక్రవారం ప్రకటనలో పేర్కొ న్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.



అభయహస్తం దరఖాస్తులకు నేడు చివరి రోజు

- దరఖాస్తు చేసుకోని వారు చేసుకోవాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ప్రజా పాలన అభయహస్తం శనివారం చివరి రోజు కావడంతో ఇంకా దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న అభయ హస్తం కార్యక్రమాన్ని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. శనివారం చివరి రోజు కావున ప్రత్యేకంగా కార్తికేయ నగర్ రీడింగ్ రూమ్‌లో, హెచ్ఎంటీ నగర్ రీడింగ్ రూమ్ లో దరఖాస్తులు తీసుకోనున్నట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, ముత్యంరెడ్డి విట్టల్ యాదవ్, ప్రీతి రెడ్డి, రమేష్ గౌడ్, కట్ట బుచ్చన్న గౌడ్, లడ్డు, శివ, అషు, దేవులపల్లి యాదగిరి, స్వామి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఉప్పల్

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను రామంతపూర్ డివిజన్‌లో రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోష్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ చిక్క సత్యనారాయణ, చైర్మెన్ రామ నరసయ్య, కత్తుల సుదర్శన్ ,గుండ్ల రవి ,గంజి వేంకన్న ,ఆలే రమేష్ ,గజం మురళి ,రాపోలు శేఖర్, భిక్షమయ్య, చెన్న వీరేశం, సంగం వేణు తదితరులు పాల్గొన్నారు.



ఇంటికి లామినేషన్ పెయింట్‌గా అల్టిమా ప్రొటెక్

నవతెలంగాన-సీటీబ్యూరో

ఏషియన్ పెయింట్స్ అంటే అందమైన ఇండ్లకు పర్యాయపదంగా ఉండే బ్రాండ్, ఎల్లప్పుడు వినూత్న పరిష్కారాలను అందిస్తోంది. ఇది విప్లవాత్మకమైన బయటి గోడ పెయింట్, అల్టిమా ప్రొటెక్ అనేది అల్టిమేట్ 'లామినేషన్ పెయింట్'గా నిలుస్తుంది, ఇది భారి వర్షం, ఎండ, ధూళి నుంచి చాలా జాగ్రత్తగా కాపాడుతుంది. ఈ కొత్త ప్రకటనతో, అల్టిమా ప్రొటెక్ ఉత్తమ లామినేషన్ పెయింట్ అనే అంశాన్ని ఏషియన్ పెయింట్స్ బలపరిచింది. కొత్త అల్టిమా ప్రొటెక్ టీవీసీ ఏషియన్ పెయింట్స్ ఎండీ అండ్ సీఈఓ అమిత్ సింగల్ పలు విషయాలను పంచుకున్నారు. "అల్టిమా ప్రొటెక్‌కి సంబంధించిన మా ప్రధాన కాన్సెప్ట్ అనేది ప్రజలు తాము ఇష్టపడే వస్తువులను లామినేట్ చేసుకునే సాధారణ అవగాహన నుండి వచ్చింది. వారు దాని మన్నికను కాపాడుకొనేందుకు ఇంకా పొడిగించుకోవడానికి అలా చేస్తారు. ఇండ్లు మనకు అత్యంత ఇష్టమైన ఆస్తులలో ఒకటి. అల్టిమా ప్రొటెక్ మీ గోడలకు ఉత్తమమైన 'లామినేషన్ ప్రొటెక్షన్'గా ఉంటుంది, ఇది సంవత్సరాలుగా మా స్థిరమైన గుర్తింపుగా ఉంది. దీని ఫలితంగా వినియోగదారులు ప్రత్యేకంగా 'లామినేషన్ పెయింట్' కోసం అడుగుతున్నారు, దీనినే అల్టిమా ప్రొటెక్ అందిస్తోంది. ఈ సందేశానికి అనుగుణంగా, మా కొత్త టీవీసీ 'సూపర్ చంద్రు' అనే సంబంధిత కథనం ద్వారా లామినేషన్ రక్షణ సారాంశాన్ని నొక్కి చెబుతుంది. అల్టిమా ప్రొటెక్ అనేది మీ ఇండ్లకు నేడు అందుబాటులో ఉన్న అత్యుత్తమ లామినేషన్ పెయింట్‌గా మరింత పటిష్టమైనదని యాడ్ ఫిల్మ్ చెపుతుంది' అని తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మేయర్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు భువనగిరి ధనుంజయ మృతి చెందారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లు చర్లపల్లిలోని నివాసంలో ధనుంజయ భౌతిక కాయానికి నివాళ్లర్పించారు. అనంతరం మృతుడి స్వగ్రామం రామచంద్రాపురంలో జరిగిన అంత్యక్రియల్లో వారు పాల్గొని పాడే మోసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారిని ఓదార్చి ఎల్లవేళలా ధనుంజయ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ధనుంజయ మతి చాలా బాధాకరమని, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, పార్టీ తరపున ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా చురుకుగా పాల్గొనే వారన్నారు. వ్యక్తిగతంగా కూడా నలుగురికి సహాయ సహకారాలు అందించే వారని గుర్తు చేసుకుంటూ రామ్మోహన్ ,శ్రీదేవి యాదవ్‌లు కన్నీటి పర్యంతమయ్యారు. డివిజన్ నాయకులు కూడా ధనుంజయతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

నేడు శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహెూత్సవం

నవతెలంగాణ-కాప్రా

శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహెూత్సవం జనవరి 6న (నేడు) సాయంత్రం నాచారం డీపీఎస్ క్యాంపస్‌లో నిర్వహించనున్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామానుజ చినజీయర్ స్వామీజీ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. డీపీఎస్, పల్లవి స్కూల్స్ చైర్మెన్ మల్కా కొమరయ్య.. ఈ వేడుకకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి జీ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డా. కె.లక్ష్మణ్‌లను ఆహ్వానించారు.తెలంగాణలోని సీనియర్ రాజకీయ నేతలు, ఇతర ప్రముఖులకు మల్కా కొమరయ్య ఆహ్వానం పంపారు. తొలిసారిగా డీపీఎస్ క్యాంపస్‌లో నిర్వహించనున్న వేడుకలకు 20 వేల మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉంది.

"పేరు పేదలది పైకం పెద్దలకు"



- బోడుప్పల్‌లో సర్కారు భూములు హాంఫట్ !
- అక్రమార్కులకు ధనర్జానగా మారిన సర్కారు భూములు
- భూములను కాపాడాలని తహసీల్దారుకు వినతిపత్రం అందజేసిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన ప్రభుత్వ భూములు కబ్జా దారులకు కాసుల పంటగా మారాయి. పేదల పేరుతో పాత పట్టాలు సృష్టించి రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టి లక్షల రూపాయలు జేబులు నింపుకుంటున్నారు భూ కబ్జా దారులు. అయితే ఇందులో పేరు పేదలది కాగా పైకం మాత్రం పెద్దల జేబుల్లోకి వెళ్లడం కోస మెరుపు. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా, మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/30 వరకు గల ప్రభుత్వ భూమిపై కన్నేసిన కొందరు వ్యక్తులు పేదల పేరుతో తప్పుడు పత్రాలు సష్టించి వారిని అడ్డుపెట్టుకుని రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టి లక్షల రూపాయలు జేబులు నింపుకున్నారని స్థానికంగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

ప్రభుత్వ భూములను కాపాడేందుకు నిరంతరం పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారులకు రెవెన్యూ పనులే కాకుండా ఇతర పనులు ఉండడంతో నిరంతరం పర్యవేక్షణ చెయ్యలేక పోతున్నారనేది తెలుస్తోంది. గత రెండు నెల రోజుల క్రితం వరకు ఎన్నికల విధులు, అనంతరం ప్రజా పాలమ దరఖాస్తుల స్వీకరణ లాంటి వరుస కార్యక్రమాలతో బిజీగా ఉండే రెవెన్యూ అధికారులకు కబ్జాదారులు చేసే నిర్మాణాలు అగ్ని పరీక్షగా మారాయనే చెప్పవచ్చు.

ప్రభుత్వ భూములను కాపాడండి : సీపీఐ

ఇదిలా ఉండగా సీపీఐ నాయకుల బృందం అధ్వర్యంలో తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా నుండి కాపాడి ప్రజా అవసరాల కోసం వినియోగించుకోవాలని సీపీఐ మేడిపల్లి సమితి అధ్వర్యంలో మేడిపల్లి తహసీల్దారు హసీనాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ లాంటి పెద్ద నగరాల్లో ఉన్న కాస్త ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైతే భవిష్యత్తులో నగరానికి కావాలసిన కార్యాలయాలు, ఆట మైదా నాల నిర్మాణం లాంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కబ్జా దారుల చేర నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దండు రమేష్,భూతం ఐలయ్య, ఇస్తారి,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



అయోధ్య శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి స్వర్శ అక్షింతలు ఇంటి ఇంటికి పంపిణీ కార్యక్రమం నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని ఎస్వి నగర్, విష్ణుపూరికాలనీ, భాగ్యనగర్ కాలనీలలో నిర్వహించగా స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రసన్న కుమార్, కొత్త గోపాల్ రెడ్డి, మామిడి నవీన్ రెడ్డి, పడకంటి వీరేషం, త్రివిక్రమా రావు, కన్నూరి శ్రీధర్, విజయ్ శేఖర్, బోగి వెంకటరత్నం, కరుణాకర్ రెడ్డి, బొల్లిని రాజేష్, మేడ్చల్ వెంకటాచారి, సెల్వకుమార్, లలిత, నర్మదా,గీత,వరలక్ష్మి,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కీసర



తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 21వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం, హనుమత్ దీక్ష పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ దుర్గ ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో శుక్రవారం ఆమెకు ఆహ్వాన లేఖను అందజేశారు. కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కమిటీ చైర్మెన్ నందనంపాటి రామాంజనేయులు (రాము), విశ్వహిందూ పరిషత్ వీహెచ్‌పీ జాతీయ కోఆర్డినేటర్ రాఘవులు, విశ్రాంత లేబర్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు రాష్ట్రపతిని కలిసి కోటి హనుమాన్ చాలీసా కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ విషయంలో ద్రౌపది ముర్ము సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ కో కన్వీనర్ అశ్విని హెయిర్ ఆయిల్ ఎండీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

అల్వాల్ సీఐగా రాహుల్ దేవ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ నూతన సీఐగా రాహుల్ దేవ్ శుక్రవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాంతి భద్రతలను కాపాడుటలో అల్వాల్ పోలీస్ సిబ్బంది ముందుంటుందని ఆయన తెలిపారు. అదే విధంగా నేరాల నియంత్రణకు తమ వంతు కృషి చేస్తా మన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు ప్రజలు కూడా తమ వంతుగా పోలీసులకు సమాచారం, సహకారం అందించాలని ఆయన కోరారు.

కూకట్‌పల్లి నూతన సీఐగా కృష్ణమోహన్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న డి.కృష్ణమోహన్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ ల బదిలీల్లో భాగంగా, ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న డి.కృష్ణమోహన్ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐగా, శుక్రవారం ఆయన భాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న సురేందర్ గౌడ్ సీసీఎస్ మేడ్చల్ జోన్‌కు బదిలీ అయ్యారు.

మైనారిటీల మద్దతు బీఆర్ఎస్ కే



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్, షాపూర్ నగర్ ఇంతేజామి కమిటీ జామియా మసీద్‌లో శుక్రవారం జరిగిన సన్మాన సభ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సాధక బాధకాల్లో తోడుంటు ప్రజలకు మంచి చేసే నాయకులకే మైనార్టీ వర్గాల మద్దతు ఉంటుందని, కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ గెలుపుతో స్పష్టమైందన్నారు. రానున్న రోజుల్లో కూడా మైనారిటీలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతేజామి కమిటీ జామియా మసీద్ అధ్యక్షులు అఫ్జల్, సలహాదారులు మొహమ్మద్ నజీరుద్దీన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఒమర్, కోశాధికారి మహమ్మద్ నుస్రత్, కార్యదర్శి మహమ్మద్ మక్బూల్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మైనారిటీ అధ్యక్షులు మోయిజ్ పాల్గొన్నారు.

మతిస్థిమితం సరిగ్గాలేని మహిళ అదృశ్యం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎర్రగడ్డ మానసిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం నగరానికి వచ్చిన సరస వాణి అనే 30 యేండ్ల మహిళ అదృశ్యమైన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, అంబాజీపేట(మ) కు చెందిన మహిళకు, మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో, ఎర్రగడ్డలో చికిత్స కొరకు, తన తల్లి, భర్తతో కలిసి డిసెంబర్ 16 వ తేదీన ఉదయం సుమారు 5 గంటల సమయంలో, హైదరాబాద్‌కి రావడం జరిగింది. ఎర్రగడ్డలో దిగాల్సిన వాళ్ళు, కూకట్‌పల్లిలోని బీజేపీ ఆఫీస్ దగ్గర దిగారు. అక్కడ బస్‌లో నుంచి లగేజ్ దించే సమయంలో, మహిళ అక్కడి నుంచి ఏటో వెళ్ళిపోయింది. అప్పటి నుంచి ఆమె కోసం కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. అయితే ఇన్ని రోజులకు కూడా ఆమె ఆచూకీ తెలియకపోవడంతో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మహిళ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 8712568369 కి ఫోన్ చేసి గాని లేదా కూకట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలి



- ఇస్రో చైర్మెన్ డా.యస్.పి. సోమనాథ్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి ఉన్నత స్థానానికి ఎదిగాలని ఇస్రో చైర్మెన్ డా.యస్.పి. సోమనాథ్ అన్నారు. జేఎన్టీయూ 12వ స్నాతకోత్సవ సందర్భంగా శుక్రవారం జేఎన్టీయూ యూనివర్సిటీలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సబావత్ శ్రీను నాయక్, మెరుగు చంద్రమౌళి, ధరమ్ సోతు, శ్రీనివాస్ నాయక్‌లు, వైస్ చాన్సలర్ ప్రో.కట్టా నరసింహా రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు డాక్టరేట్ పట్టా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జన్మించి చదివే లక్ష్యంగా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రతి క్షణం కష్టపడి ఆర్థికంగా, సామాజిక వెనకబడిన గ్రామీణ నేపథ్యం నుండి కష్టపడుతూ ఉన్నత చదువులు పూర్తి చేసుకున్నారన్నారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ ప్రభుత్వ వసతి గృహాల్లో నివాసం ఉంటూ చదవు పూర్తి చేసుకున్నారన్నారు. ప్రతి క్షణం లక్ష్య సాధనతో, కృషి, పట్టుదలతో చదువుకుంటూ డాక్టోరల్ డిగ్రీ పూర్తి చేశారన్నారు. మాస్టర్ డిగ్రీ చదివే సమయంలో తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలపై విద్యార్థి నాయకులుగా ముందు వరుసలో ఉండి పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ బొట్ల బిక్షపతి, అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లగ సందీప్ కుమార్, తేజ, శ్రావణ్, సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

రిజిస్ట్రార్‌కు జేఎన్‌టీయూ జేఏసీ నేతలు వినతి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో ఎక్సామినేషన్ విభాగంలో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని జేఎన్‌టీయూ, జేఏసీ నేతలు చైర్మెన్ బొట్ల బిక్షపతి, అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, వైస్ చైర్మెన్ దరమ్ సోతు శ్రీనివాస్, కమిటీ సభ్యులు ప్రణయ్‌లతో పాటు పలువురు విద్యార్థులు శుక్రవారం రిజిస్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీలో యూనివర్సిటీలో ఎగ్జామినేషన్ విభాగంలో పలుమార్లు ప్రతిష్టలు కోల్పోతుంది కాబట్టి ఎక్సామినేష న్ విభాగంలో జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. గతంలో పలుమార్లు ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో జరిగిన అక్రమాలపై ప్రతిసారి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మాత్రమే బలి చేస్తున్నారని, దీని వెనక యూనివర్సిటీ అధికారులకు, ఎగ్జామినేషన్‌లో పనిచేసే అధికారులకు హస్తముందని అనుమానిస్తున్నారన్నారు. అసలు అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలంటే తక్షణమే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నిజాలను వెలికి తీసి అక్రమాలకు పాల్పడిన వారు అధికారులైనా, సిబ్బంది అయినా వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పై అధికారులకు సమస్యను వివరిస్తామని డిమాండ్ చేశారు. తక్షణమే యూనివర్సిటీ విసీ, రిజిస్టర్, రెక్టారైన ఉన్నతాధి కారులు స్పందించి విచారణ కమిటీని వేసి నిజానిజాలను వెలికితీస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా కఠిన నిబంధనలను విధించి విద్యార్థుల భవిష్యత్తుకు కృషి చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ జేఏసీ నేతలు చైర్మెన్ బొట్ల బిక్షపతి, అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, వైస్ చైర్మెన్ దరమ్ సోతు శ్రీనివాస్, కమిటీ సభ్యులు ప్రణయ్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్ దుర్వాసన పట్టదా..?



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ చౌరస్తాలో గల పబ్లిక్ టాయిలెట్ దుర్వాసన వెదజల్లుతోంది. పరిసరాల పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం' పేరిట...ఆర్భాటం చేసే అధికారులు, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పట్ల అశ్రద్ధ చూపుతుండట ంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక వైపు...రాష్ట్ర ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్ర మాలతో ముందుకు వెళుతుంటే.. డివిజన్‌లలో నిర్వహణ లోపం కారణం గా పబ్లిక్ టాయిలెట్ కంపుకొడుతుంది. దీనికి సంబంధించిన అధికారులు, సిబ్బంది వీటి నిర్వహణపై చేతులు ఎత్తి వేయడంతో భరించ లేని దుర్వాసన వెదజల్లుతుం డటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ఇకనైనా పబ్లిక్ టాయిలెట్ క్లీనింగ్ పై అధికారులు, పాలకులు శ్రద్ధ చూపాలని సోషల్ వర్కర్ షేర్ల అనిల్ కిషోర్ కోరుతున్నారు.



ప్రజా పాలనలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల్లో భాగంగా శుక్రవారం బోరబండ డివిజన్, రాజీనగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌడ నరిసింహ, మహేష్ కాసుల, లక్ష్మణ్, మహిళా గ్రూపుల ప్రతినిధులు ధనలక్ష్మి, సరితాయాదవ్, కృష్ణవేణి, సరళ, సుచరిత, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

బస్తీల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం



- తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ బబ్బుగూడలో ఏ.జీ.ఐ గ్లాస్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి, ముఖ్య అతిథిగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీల్లోని పేద ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ఏ.జీ.ఐ గ్లాస్ ఫ్యాక్టరీ వ్యాపార రంగంలో మరింత వృద్ధి సాధిస్తుందన్నారు. పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతి, బస్తీ అధ్యక్షుడు మాజీద్ ఖాన్, బోడ శ్రీనివాస్, రాములు, ఆరుల్, నయీం పాషా, ఆజాం, శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హంతకులకు జీవిత ఖైదు

నవతెలంగాణ-బాలానగర్

మృతదేహాన్ని ముక్కలు చేసిన హంతకులకు జీవిత ఖైదు విధిస్తూ కూకట్‌పల్లి కోర్టు తీర్పునిచ్చింది. కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వద్ద 2018లో శరీర భాగాలు లభ్యమయ్యాయి. దర్యాప్తు చేపట్టిన పోలీసులు పింకి (గర్భిణి) ని.. వికాస్ (భర్త) తో కలిసి మమతా, అనిల్, అమరకాంత్ హత్య చేసి 7 ముక్కలు చేసి పారవేసినట్టు నిర్ధారించి PD యాక్ట్ ప్రయోగించారు. తాజాగా శిక్ష విధిస్తూ 6వ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి తీర్పు చెప్పారు.



ఈ నెల 22న శ్రీరామ జన్మ భూమి ఆయోధ్యలో విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో పూజ నిర్వహించి, వచ్చిన అక్షింతలు శుక్రవారం రిట్రీట్ కాలనీలో భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సన్నాయి వాయిద్యం, భక్తి శ్రద్ధలతో శ్రీ రామ భజన చేస్తూ కాలనీలో ఇంటి ఇంటికి తిరిగి ధూపదీపలతో ఆహ్వానించి అక్షింతలు స్వీకరించి పూజ మందిరంలో ఉంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రచారఖ్ బాధ్యులు గోవిందా చార్యులు, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు రాజసింహ్మారెడ్డి, కమలాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్
- రింగ్ బస్తీలో రోడ్డు పనులు పరిశీలన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజలు ఇబ్బందులు పడకుండా సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. గత రెండు రోజుల క్రితం పాడైన రోడ్డును బాగుచెయ్యలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. వెంటనే స్పందించి అధికారులు శుక్రవారం సదరు రోడ్డు పనులు ప్రారంభించారు. సీపీఐ నాయకులతో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలకు పాటించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్ రావు, శాఖ కార్యదర్శి సుధాకర్, స్థానికులు కరణ్,పొన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఎంఎల్ఆర్ఐటీ'లో ప్రాజెక్ట్ ఎక్స్‌పో



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, హెచ్అండ్ఎస్ డిపార్ట్‌మెంట్ శుక్రవారం ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించాయి. జెడ్పీహెచ్ఎస్, దుండిగల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, మేడ్చల్ నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈవెంట్‌కు వేదికగా సీఐఈ, ఎంఎల్ఆర్ఐటీకి చెందిన విద్యార్థులు అభివద్ధి చేసిన ప్రాజెక్ట్‌ల శ్రేణిని కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం ఒక ప్రత్యేక అంశం. ప్రపంచ సవాళ్లను సాంకేతికత ఎలా పరిష్కరించగలదో ప్రదర్శిస్తూ విద్యార్థులు తమ ఆవిష్కరణలపై ఉత్సాహంగా పంచుకున్నారు. ప్రదర్శనలో ఉన్న ప్రాజెక్ట్‌లు స్మార్ట్ అగ్రికల్చర్, హెల్త్‌కేర్ టెక్నాలజీ, ఎడ్యుకేషనల్ టూల్స్‌తో సహా అనేక రకాల రంగాలను కవర్ చేశాయి. ప్రధాన అంశాలు ఏమిటంటే, త్రినేత్ర (కంటి వ్యాధి డిటెక్టర్) వివిధ వ్యాధులను గుర్తించడానికి ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తుంది. మిమిక్ అనేది వినియోగదారు స్వరాన్ని మార్చే ఒక వెబ్ అప్లికేషన్, వెబ్ వార్డెన్ వంటి అనేక ఇతర వెబ్ అప్లికేషన్‌లు కూడా అభివద్ధి చేయబడ్డాయి, ఇది హాస్టలు అవుట్‌పాస్‌లు తీసుకోవడంలో సమస్యలను పరిష్కరిస్తుంది. సబ్‌టెల్ అనేది కళాశాల లోపల స్థిర వస్తువులు, ఉపకరణాలను కొనుగోలు చేయడానికి వెబ్‌సైట్. సీఈఈ ఇన్‌చార్జి డాక్టర్ వై.బలరామ్, విద్యార్థులు సాధించిన విజయాలపై హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతి డాక్టర్ సీహెచ్.అచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ రావు, డైరెక్టర్ మర్రి శ్రేయారెడ్డి హాజరై విద్యార్థులతో మమేకమవుతూ అపారమైన ఆసక్తిని, ఉత్సుకతను కనబర్చిన విద్యార్థుల కృషిని, సజనాత్మకతను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన సందేశంలో "సీఐఈ ఇన్నోవేట్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో అత్యుత్తమ ప్రాజెక్ట్‌లను గుర్తించడం, ఆవిష్కరణల రంగాలను అన్వేషించడం కొనసాగించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా జ్ఞానాన్ని పంచుకోవడం, సమాజ వికాసానికి ఈ కార్యక్రమం స్ఫూర్తిని పెంపొందించింది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్‌లు డాక్టర్ మనోజ్, కెమిస్ట్రీ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి



- కోలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రజా పాలన " కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఆయన సందర్శించారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వారి వివరాలను అడిగితెలుసుకున్నారు. గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని అడిగితెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలుసుకున్న కోలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక కౌంటర్ ద్వారా సదరు దరఖాస్తులను స్వీకరించి వివరాలు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రోగ్రామ్ ముగిసిన వెంటనే భద్రపరిచిన అప్లికేషన్‌లను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని అధికారులను కోరారు. అనంతరం స్థానిక నాయకులు కోలన్ హన్మంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువతో సత్కరించి, పూల బొక్కెను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం యువ పారిశ్రామికవేత్తల కోసం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ మంత్రిత్వ శాఖ ఎంఎస్ఎంఈ, డీఎఫ్ఓ బాలానగర్, సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల సహకారంతో కళాశాల క్యాంపస్‌లో నిర్వహించారు. ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలు ఇన్నోవేషన్, స్టార్టప్‌ల వైపు దృష్టి సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. పి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ యువత ఉద్యోగ అన్వేషకులుగా గాక యువ పారిశ్రామికవేత్తలుగా తమ తోటి వారికి ఉద్యోగాలు కల్పించే విధంగా ఎదగాలన్నారు. దేశ జీడిపి అభివృద్ధిలో స్టార్టప్ల పాత్ర కీలకమని నేటితరం యువత నూతన స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని కోరారు. అనంతరం కేసి చౌదరి, అసిస్టెంట్ డైరెక్టర్ జీఆర్ 1, ఎంఎస్ఎంఈ,డీఎఫ్ఓ హైదరాబాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వయం ఉపాధి అవకాశాల పై ఎంఎస్ఎంఈ ఎల్లవేళల సహకరిస్తుందని ఎంఎస్ఎంఈ ప్రవేశపెడుతున్న పథకాలపై తన ప్రసంగాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ రావు, అసిస్టెంట్ డైరెక్టర్, కెవిఐసి, తెలంగాణ.ఆర్కె యాదవ్, అసిస్టెంట్. డైరెక్టర్, ఎంఎస్ఎంఈ హైదరాబాద్‌సుధీర్ వర్మ మేనేజింగ్ డైరెక్టర్, అకాడమీ ఆఫ్ స్టార్టప్స్, స్టార్టప్‌లు, వివిధ ప్రభుత్వా శాఖల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ ఎం.లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.చంద్రశేఖర్ యాదవ్, పాల్గొన్నారు.



డ్రగ్స్ కంట్రోల్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి నాంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఇన్‌స్పెక్టర్ సుధాకర్ వర్మను పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్లు కెఎబి శాస్త్రి, ఖురేషి, ఎక్సైజ్ అధికారి విజయ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రూ. లక్ష 70 వేలు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి ఎక్సైజ్ పోలీస స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ పోలీసులు లక్ష డేబై వేల రూపాయల విలువ చేసే మత్తు పదార్థాలను పట్టుకున్నారు. శుక్రవారం నాంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ సుధాకర్ వర్మ వివరాలను వెల్లడించారు. నాంపల్లిలోని నీలో ఫర్ కేఫ్ సమీపంలో మత్తుపార్థాలు సంఘరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేంకు మరాజ్‌ఖాన్ (26) అబ్దుల్ జాఫర్ (25) వ్యక్తుల అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న ఎల్ఎస్‌డి బ్లాట్ (డ్రగ్స్) మత్తు పదార్థాలను, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నా మన్నారు. మత్తు పదార్థాల విలువ లక్ష 70 వేల ఉంటుందన్నారు. నింది తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ కే.కరుణ, ఎస్ఐ సంపత్, ఎస్ఐ ప్రియాంక, హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, సీనియర్ కానిస్టేబుళ్లు మహేశ్వర రావు, రాజేష్ కుమార్, అనుష అర్చన సరిత తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే జైలుకే

ఏసీపీ శంకర్ రాజు



నవతెలంగాణ మెహదీపట్నం

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే జైలుకు వెళ్లక తప్పదని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బేగంపేట ఏసీపీ శంకర్ రాజు హెచ్చరించారు. నాంపల్లిలోని ఐసీఐసీఐ అకాడమీ ఫర్ స్కిల్ సిబ్బందికి ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో "రోడ్డు ప్రమాదాలు, నివారణ" అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రతి ఒక్కరు తప్పనిసరిగ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే అది చట్టరీత్యా నేరమవుతుందని మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లిక్ రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదని అలా వాహనాలు నడిపినచో వారికి రూ. 5వేల వరకు చలాన్, మూడు నెలల జైలు శిక్ష విధించబడుతుందని ఆయన తెలియజేశారు. ముందుగా లెర్నింగ్ లైసెన్సు తీసుకోని, డ్రైవింగ్ నేర్చుకొని తరువాత పర్మినెట్ లైసెన్స్ తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ సుమారు 6వేల మంది లైసెన్స్ లేని వారికి తమ బేగంపేట ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. వాహనాలు నిర్లక్ష్యంగా నడపటం ఎప్పటికీ ప్రమాదకరమని నిర్లక్ష్యంగా వాహనాలను నడపొద్దన్నారు. ప్రజలు సమాజంలో జరిగే నేరాల పట్ల అప్రమత్తతో వ్యవహరించి పోలీసులకు తగు తోడ్పాటును అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ శిక్షకులు రజనీకాంత్ రెడ్డి, మురళీమోహన్, 100 మంది వరకు ఉద్యోగులు పాల్గొన్నారు.

'పార్లమెంటు ఎన్నికల్లోపు కులగణన చేపట్టాలి'

- 29, 30ల్లోగా బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి
- 'ఛలో ఢిల్లీ' పేరుతో పార్లమెంట్ ఎదుట వేలాది మంది బీసీలతో భారీ ధర్నా
- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోపు కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషనల్లో రిజర్వేషన్లు కల్పించాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, లేకపోతే ఈ నెల 29, 30వ తేదీల్లో 'ఛలో ఢిల్లీ' పేరుతో పార్లమెంట్ భవనం ఎదుట వేలాది మంది బీసీలతో భారీ ఎత్తున ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.వెంకటేశ్వరి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని తమ సంఘం ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా పార్లమెంట్ ఎదుట 102 సార్లు ధర్నాలు చేపట్టడం, 66 సార్లు ప్రధాన మంత్రిని కలిసి చర్చలు జరపడం జరిగిందని, వందలాది మంది పార్లమెంట్ సభ్యులను, ప్రతిపక్ష నేతలను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని, కేంద్రానికి 18 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించామని గుర్తు చేశారు. కేంద్రం కేవలం రెండు డిమాండ్లు జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధమైన హోదా, కేంద్ర ఓబీసీ రిజర్వేషన్లను వర్గీకరించడానికి అంగీకరించి జీవోలు జారీ చేయడం జరిగిందన్నారు. కేంద్రం అంగీకరించిన నాలుగు డిమాండ్లలో రెండు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెట్‌లో బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్, పూరిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిష్కారం కాలేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే బీసీ కులగణన, పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెడతామని ప్రకటించే పార్టీకే తమ బీసీల మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం గత 76 సంవత్సరాలుగా బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులను అమలు చేయకుండా మోసం చేసిందని, బీజేపీ ఓబీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిగా చేసిందని, కానీ దేశంలోని 75 కోట్ల మంది అభివృద్ధికి ఏలాంటి న్యాయం చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పార్లమెంట్ ఎన్నికల్లోపు కులగణన చేపట్టాలని, ఈ నెల 29, 30వ తేదీల్లో తమ డిమాండ్లను నేర వేర్చకపోతే 'ఛలో ఢిల్లీ' పేరుతో పార్లమెంట్ భవనం ఎదుట ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హెచ్.వెంకటేశ్వరిని నియమించి, ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, కోట్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ, పి.సతీష్, కరుణశ్రీ, మట్ట జయంతి తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు పట్ల హర్షం

సెలూన్లు ,లాండ్రీ, దోబీ ఘాట్లు ఉచిత విద్యుత్తుకు రూ. 110 కోట్లు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సెలూన్లకు, లాండ్రీలు, దోబీ ఘాట్లు ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులకు ప్రభుత్వం 110 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రజకులకు, నాయి బ్రాహ్మణులకు దేశంలోని ఎక్కడ లేని విధంగా నెలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా 22వ హెూమ్ -2024

హైదరాబాద్ ఆర్థోపెడిక్ ఎడ్యుకేషన్ సదస్సు

సదస్సును ప్రారంభించిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా చికిత్సలు, శాస్త్ర చికిత్సలపై వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు హెూమ్ - 2024 కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో 22వ హైదరాబాద్ ఆర్థోపెడిక్ మెడికల్ ఎడ్యుకేషన్ హెూమ్-2024 సదస్సు ను హెూమ్ చైర్మెన్ డాక్టర్ వై.తిమ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఉస్మానియా దవాఖాన సూపరింటెంట్ డాక్టర్ బి నాగేందర్, సదస్సును వై తిమ్మారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా దేశంలో ప్రస్తుత వైద్యరంగంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఆ దిశగా నేటి యువ పీజీలకు ప్రస్తుత వైద్య విధానం పై అవగాహన కల్పించేందుకు హెూమ్ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఉస్మానియా దవాఖాన సూపరింటెంట్ డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు ఈలాంటి సదస్సులో పాల్గొని వైద్య విజ్ఞాన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా నిష్ణాతులైన ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు తమ అనుభవాలను తెలియపరిచేందుకు హెూమ్ కు విచ్చేసి పీజీ టీచింగ్ కోర్సులో పాలు పంచుకోవడం అభినందనీయమన్నారు. ఈ సదస్సును యువ ఆర్థోపీజీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సదస్సు సమన్వయకర్తలు డాక్టర్ జి రమేష్ , డాక్టర్ ఏ కృష్ణారెడ్డి, డాక్టర్ కే చంద్రశేఖర్, సదస్సు కమిటీ సభ్యులు డాక్టర్ రామకృష్ణ , డాక్టర్ రవి కిరణ్, డాక్టర్ బి సుదీర్ , డాక్టర్ శివరాం నాయక్ , సతీష్ చంద్ర , పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే మహిళా పోలీస్ స్టేషన్ ఉద్దేశం

సెంట్రల్ జోన్ మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగన్నాథం





నవతెలంగాణ-ముషీరాబాద్

ఆపదలో ఉన్న మహిళలకు రక్షణ భద్రత కల్పించడమే మహిళా పోలీస్ స్టేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ జోన్ మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగన్నాథం అన్నారు. అప్సాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దోమల గూడలోని వివిధ బస్తీల్లో సెంట్రల్ జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జగన్నాథం మాట్లాడుతూ. మహిళల పట్ల లైంగిక శారీరక వేధింపులు భార్యాభర్తల తగాదాలు కుటుంబ కలహాలు లాంటి ఎదుర్కొనే మహిళలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రతి చిన్న విషయానికి తగాదా పడకుండా భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకుని సంతోషంగా జీవనాన్ని గడపాలన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ల ద్వారా సమగ్ర న్యాయం జరుగుతుందన్నారు. అప్స లాంటి స్వచ్ఛంద సంస్థలు వివిధ బస్తీలలో మహిళలకు అవగాహన కొరకు తీసుకొని సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమానికి అప్స సీనియర్ కో ఆర్డినేటర్ బొట్టు రమేష్, ప్రతినిధులు శ్రావణి, లావణ్య, వివిధ బస్తీలోని మహిళలు, తదితరులు పాల్గొన్నారు

రూ. 64 లక్షలు విలువ చేసే 102 ఐ ఫోన్లు స్వాధీనం

సెంట్రల్ జోన్ డీసీపీ శరత్ చంద్ర పవర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఐ ఫోన్ లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుండి 64 లక్షలు విలువ చేసే 102 ఐ ఫోన్ లు సీజ్ చేశారు. శుక్రవారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో ఇన్ స్పెక్టర్ నరసింహరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ శరత్ చంద్ర పవార్ నిందితుల వివరాల ను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబిడ్స్ జగదీష్ మార్కెట్‌లో మొబైల్ షాప్ నడుపుతున్న అబ్దుల్లా వీరాని గత ఏడాది నవంబర్ 29న ముంబైకి చెందిన విజయ్ కుమార్, నిరావ్ రాజ్ నుండి హెూల్ సేల్‌గా ఐ ఫోన్ లు కావాలని కోరారన్నారు. వారి మాటలు నమ్మిన అబ్దుల్లా విరాని 107 ఐ ఫోన్ లను వారు చెప్పిన అడ్రెస్ కు కొరియర్ ద్వారా పంపించాడు. ఫోన్స్ అందగానే అమౌంట్ ను అకౌంట్‌కు ట్రాన్స్ ఫర్ చేస్తామని నమ్మ బలకారని తెలిపారు. అయితే మొబైల్ ఫోన్ లు రిసీవ్ చేసుకున్న నిందితులు విజయ్, నిరావ్ రాజ్ లు డబ్బులు చెల్లించకుండా మోసానికి పాల్పడ్డారు. దీనితో అబ్దుల్లా అబిడ్స్ పోలీసులకు డిసెంబర్ 8న ఫిర్యాదు చేశాడని తెలిపారు. అతని ఫిర్యాదుతో కేసు నమోదు చేసి అబిడ్స్ పోలీసులు ఎస్ఐ సుధాకర్ బృందాన్ని ఏర్పాటు చేసి గుజరాత్ కు పంపించి ఏ2 నిరావ్ రాజ్‌ను అదుపులోకి తీసుకొని అక్కడ కోర్టులో హాజరు పరిచి హైదరాబాద్ తీసుకొచ్చి విచారించగా అతని వద్ద నుండి 102 ఐ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. వాటి విలువ 64 లక్షల పైచిలుక ఉంటుందన్నారు. మరో నిందితుడు విజయ్ కుమార్ పరారీలో ఉన్నారని తెలిపారు. అతని త్వరలోనే పట్టుకుంటామన్నారు. కేసును సేదించిన పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ నరసింహారాజు, ఎస్ఐ సుధాకర్, పోలీసులు వి ఎలీషా, ఎం రవి కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల ఊరేగింపులో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్



నవతెలంగాణ - ముషీరాబాద్

అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం, ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మాన్ని నిలబెడుతుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. అయోధ్య శ్రీరామ మందిరంలో ప్రాణప్రతిష్ట పూజిత అక్షింతల ప్రత్యేక పూజల అనంతరం ఊరేగింపు మహెూత్సవం శుక్రవారం గాంధీ నగర్ డివిజన్, వివేక్ నగర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ 500వందల యేళ్ళ తరువాత, ఎంతో మంది ఆత్మబలి దానాల అనంతరం హిందూ ధర్మ విజయానికి ప్రతీకగా శ్రీ రాముని జన్మస్థలమైన అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణము ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మాన్ని నిలబెడుతుందన్నారు. అలాగే ఈ నెల జనవరి 22న శ్రీ రాముల వారి విగ్రహపునర్ ప్రతిష్ట తో మందిర ప్రారంభోత్సవాన్ని ప్రజలందరు ప్రసారమధ్యమాల ద్వారా తిలకించి పునితులు కావాలని, సాయంత్రం హిందూ బంధువులంతా తమ, తమ ఇళ్ళ ముందు 5 దీపాలు వెలిగించి అయోధ్య శ్రీ రామ మందిర ప్రారం భాన్ని గొప్ప పండుగగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ్ పరివార్, రామ మందిర నిర్మాణ నగర సయోజక్ లు, కార్యకర్తలు, బిజెపి నాయకులు పూసరాజు, వినయ్ కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ చలాన్ల రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

అబిడ్స్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎల్ .రవికుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు చెల్లింపునకు రాయితీలు ప్రకటించడం జరిగిందనీ ఈ అవకాశాన్ని వాహనదారులు వినియోగించుకోవాలని అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్ రవికుమార్ అన్నారు. శుక్రవారం అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. స్కూల్ ఆటోలు నడిపే ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలని సూచించారు. ఏ ఇతర వాహనాలను అనుమతించమని చెప్పారు. ప్రభుత్వం కల్పించిన ట్రాఫిక్ రాయితీల వివరాలు 80 శాతం రాయితీ టూవీలర్, త్రి వీలర్ వాహనాలకు 90శాతం రాయితీ ఆర్టీసీ బస్సులకు, 60శాతం రాయితీనీ ప్రకటించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని వాహనదారులు వినియోగించుకోవాలన్నారు. తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్‌లను వెంటనే చెల్లించి క్లియర్ చేసుకోవాలని సూచించారు.

ప్రదీప్ కుమార్ రంగస్థల సేవలు ప్రశంసనీయం



నవతెలంగాణ-కల్చరల్

గత ఆరున్నర దశాబ్దాలుగా రంగస్థల నటుడుగా దర్శకునిగా విశేష సేవలందిస్తున్న ప్రదీప్ కుమార్ నాటక రంగ పరిరక్షణలో తెలంగాణలో అగ్ర శ్రేణి లో నిలిచారని ప్రముఖ వక్తలు కొనియాడారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై ఉస్మానియా యూనివర్సిటీ తులసి భవన్‌లోని సాంస్కృతిక పరిశోధనా కేంద్రం అర్ధ శతాబ్ది వేడుకలు జరిగాయి. ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ బాల భాస్కర్ రంగస్థల ప్రముఖులు డాక్టర్ కొట్టే వెంకటాచారి,ప్రొఫెసర్ సక్కు భవ్యభవానీ అశోక్, సుతారపు వెంకట నారాయణ, జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొని ప్రదీప్ కుమార్ సాంస్కృతిక కేంద్రం సహకారంతో పలు కార్యక్రమాలు విశేషమనీ ఎనభై పై బడిన వయస్సులోనూ నిర్విరామంగా నటిస్తూ యువతకు నటనలో శిక్షణ ఇస్తున్నారని వివరించారు. హనుమంతు రావు స్వాగతం పలుకగా డాక్టర్ వందన కార్యక్రమ నిర్వహణ చేశారు. ఈ సందర్భంగా సిద్దేంద్ర కళా క్షేత డాక్టర్ సుధాకర్ డాక్టర్ రత్న శ్రీ శిష్య బృందం కూచిపూడి నాట్యం ఆకట్టుకుంది.

'ఉద్యమకారులకు గుర్తింపు కార్డులివ్వాలి'



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం కోసం ఒక కమిటీని వేసి ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

గత ఐదేళ్లుగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చేసిన పోరాటాలు, సభలు, సమావేశాల ద్వారానే నేడు ఉద్యమకారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్ర మాలను ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులందరూ సీఎం రేవంత్ రెడ్డిని తమ ఆత్మీయ బంధువుగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమకారు ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు ఇచ్చి, తెలంగాణ స్వరాష్ట్ర సాధకులుగా గుర్తించాలని కోరారు.ఉద్యమకారులకు పెన్షన్, ఉచిత బస్, ట్రైన్ పాస్ సౌకర్యం, ఆరోగ్య కార్డు, రూ.20 లక్షల జీవిత భీమా కేటాయించాలని, నిరుద్యోగ విద్యార్థులకు రూ.50 లక్షల వడ్డీలేని రుణాలు, విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాలలో 20 శాతం కోటా కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ పునర్నిర్మాణం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి, సీఎం ఎ.రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ కారులందరూ అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సురేందర్ రెడ్డి, నాయకులు వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, తాడూరి గగన్ కుమార్, యాలాల మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో అంతర్జాతీయ న్యూరోసైన్స్ సదస్సు ప్రారంభం

అల్ట్రాసౌండ్‌తోనే మెదడులో కణితుల ధ్వంసం
కిమ్స్ న్యూరోసర్జన్ డాక్టర్ మానస్ పాణిగ్రాహి వెల్లడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే పదేండ్లలో కాప్స్యూల్ రోబోలు మెదడులో కణితులకు శస్త్రచికిత్సల తీరునే మార్చేసే అనేక సరి కొత్త పరిణామాల గురించి చర్చించేందుకు హైదరాబాద్‌లో ఓ అంతర్జాతీయ స్థాయి శాస్త్రీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. శుక్ర, శనివారాల్లో రామోజీ ఫిలింసిటీలోను, ఆదివారం సికింద్రా బాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలోనూ ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఇందులో 12 దేశాలకు చెందిన 125 మందికి వైద్య నిపుణులు పాల్గొంటున్నారు. సదస్సు విశేషాలను కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ మానస్ కుమార్ పాణిగ్రాహి వివరించారు. గతంలో అమెరికా, యూరప్‌లలో జరిగిన ఈ సదస్సు మన దేశంలో జరగడం ఇదే మొదటిసారని ఆయన చెప్పారు. న్యూరోసర్జరీల్లో రాబోయే కొన్నేండ్లలో జరిగే పరిణామాలను తెలిపారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ "న్యూరో సంబంధిత అంశాల్లో అద్భుతమైన ప్రగతి సాధిస్తున్న ఈ తరుణంలో హైదరాబాద్‌లో సైన్‌కాన్‌కు ఆతిథ్యం ఇవ్వడం మాకెంతో సంతోషకరమైన విషయం. సమీప భవిష్యత్తులో న్యూరోసర్జరీల తీరుతెన్నులను సమూలంగా మార్చేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని ఈ సదస్సు అందిస్తుంది. మెదడులో కణితుల చికిత్సలకు అల్ట్రాసౌండ్ ఉపయోగించడం, స్ట్రోక్ కేసులలో ఏఐ సాంకేతికతను వినియోగించడం, కాప్స్యూల్ రోబోల పరిచయం లాంటివి అనూహ్యమైన మార్పులు. ఇవన్నీ రోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి" అని చెప్పారు.

విద్యాసంస్థల్లో మతపరమైన కార్యక్రమాలు నిర్వహించొద్దు

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మెన్ మల్కా కొమరయ్య పై చర్యలు తీసుకోవాలి
పీడీఎస్‌యు నాయకులు డిమాండ్

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మతపరమైన కార్యక్రమాలు చేయడం సరైనది కాదని, విద్యాసంస్థలంటే సెక్యులర్ సంస్థలుగా ఉండాలని శాస్త్ర సాంకేతిక రంగాల కు ప్రోద్భలంగా ఉండాలని కానీ ఢిల్లీ పబ్లిక్ స్కూ ల్ చైర్మెన్ మల్కా కొమరయ్య దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పీడీఎస్‌యు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మతం అనేది ప్రజల వ్యక్తిగత విశ్వాసాలకు సంబంధించిందని దానిని రాజకీయంగా వాడుకోవడం రాజ్యాంగ విరుద్ధమ న్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా ఇలాగే తన రాజకీయ అవసరాల కోసం వాడుకుంటుందని తెలిపారు. ఒకవైపు దేశంలో ఆకలి, అసమానతలు, నిరుద్యో గం, అధిక ధరలు ప్రజలను పీల్చి పిప్పి చేస్తుంటే వాటి గురించి కనీసం పట్టించుకోవడం లేదని, పదేండ్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేసిందన్నారు. అన్ని రంగాల్లో కార్పొరేట్ విధానాలను అమలు పరిచింది. దేశంలోనీ ప్రతిష్టాత్మక రంగాలన్నిం టినీ అంబానీ, ఆదాని నీరవ్ మోడీ లాంటి కార్పొరేట్, పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టారు. వీరికే లక్షల కోట్ల రూపాయలను రుణమాఫీ చేశారు. ఇంకో వైపు పేద ప్రజలపై పన్నుల భారాన్ని వేసి పీడిస్తున్నారన్నారు. దీనితో ప్రజలు కనీస అవసరాలు తీరక తల్లడిల్లిపోతు న్నారు. ఈ విధానాల మీద ప్రజలు ఐక్యం కాకుండా ఉండ డానికి బీజేపీ రామాలయ నిర్మాణాన్ని రాజకీ యాల కోసం వాడుకుంటుందని ధ్వజమెత్తారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మెన్ మల్కా కొమరయ్య మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం నుండి బీజేపీ టికెట్‌ను ఆశిస్తున్నారు. ఇక్కడ కూడా ఎలాగైనా ఎంపీగా గెలవడం కోసం తన విద్యాసంస్థలనే మత పీఠాలుగా మార్చుతున్నాడని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎలాగైతే రామ మందిరాన్ని రాజకీయాల కోసం వాడుకుం టుందో ఇక్కడ కూడా కొమరయ్య అదే పని చేస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థల్లో శ్రీరాముడు కళ్యాణం జరిపిస్తున్నాడు. దానికి మఠాధిపతి చిన్న జీయర్‌ను ఆహ్వానించాడు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరుకావాలని కోరుతున్నాడు. దీనికి భారీ ఎత్తున హెూర్డింగ్స్, కటౌట్స్ పెట్టి ప్రచారం చేస్తున్నాడు. దీనిని తన రాజకీయ లబ్దికోసం వాడుకుంటు న్నారన్నారు. మతపరమైన కార్యక్ర మాలను నిర్వహిస్తున్న మల్కా కొమురయ్య పై, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ,విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి నేడు నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించ బోయే ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణది కీలక పాత్ర



- కార్పొరేటర్ బన్నాల గీత
- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఉప్పల్

ప్రజా సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణ దినపత్రిక కీలక భూమిక పోషిస్తుందని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆమె వార్డు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో నవ తెలంగాణ పత్రిక ముందంజలో ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా.. ప్రజలకు అవసరమైన సమాచారం అందించి... ప్రభుత్వానికి ప్రజా సమస్యలు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో కుడా ఇదే రకమైన ఒరవడిని నవతెలంగాణ అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ విలేకరి గుత్తి శేఖర్, నవ తెలంగాణ సర్క్యులేషన్ ఇన్‌చార్జి భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, కొకొండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు బాలికలు అదృశ్యం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఇద్దరు బాలికలు అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నరియాన్ కాలనీలో నివాసముంటున్న అస్మాన్ బేగం,ఆమె అక్క అభేదా బేగంత ఇద్దరి అమ్మాయిలు 16 ఏండ్ల రజియా బేగం , 13 ఏండ్ల సునాయా బేగం ఈ నెల 4న సాయంత్రం 5గంటల సమయంలో తల్లి ఆస్మాన్ బేగం తాను పని చేసే ఇంటి యజమాని వద్దకు వెళ్ళి వేతనం డబ్బులు తీసుకురావాలని ఇద్దరు బాలికలను పంపింది. ఇద్దరు అమ్మాయిలు ఆ డబ్బులు తీసుకొని తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులను స్నేహితులను సంప్రదించగా సమాచారం తెలియలేదు. దాంతో బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S No.43 of 2024

Between:
Raj Gopal Bhutada and others ...... Plaintiffs
AND
MRO and another ...... Defendants
To,
All CONCERNED (Defendant No. 2)

Take notice that plaintiffs have filed above suit O.S No. 43 of 2024 on the file of Hon'ble XXI Junior Civil Judge, City Civil Court, Hyderabad seeking Decree of Declaration with respect to suit schedule property mentioned below and Hon'ble Court was pleased to permit plaintiffs to publish case summons through this newspaper against Defendant No. 2 i.e., All Concerned. Take further notice that above case O.S No. 43 of 2024 is posted on 05th February, 2024 and the Hon'ble Court directed all concerned to appear in person or through advocate on said date at 10:30 a.m and if failed to do so will be said ex-parte and matter will be decided according to law and procedure.

SUIT SCHEDULE PROPERTY

All that house bearing H.No. 7-1-437/10 admeasuring 55 square yards situated at Gangabai Harijan Basti, Srinivasa Colony East, Ameerpet, Hyderabad and bounded by:
North : House of Krishnaveni
South : Neighbour's property
East : Neighbour's property
West : 10' feet wide road

//BY ORDER OF COURT//
SUDHAKAR RAO KULKARNI
RAJESH KULKARNI
RAKESH KULKARNI
ADVOCATES
Cell : 9959360401,77991169010, 9885792197
H.No. 5-1-193, Jambagh, Hyderabad-95

PUBLIC NOTICE

It is informed to the general public that my Client Sri. N. Naganath S/o. Babu Rao informed that he had misplaced Original Regd. Sale Deed (Link) Doc. No.243/2012, dated:21-01-2012 at SRO, Champapet, pertaining to the below mentioned Schedule of Property. If anybody found the above Documents same may be intimated / hand over the same to the below mentioned office. My Client further states that he wants to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my client will proceed with the same.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Open Land bearing Plot No.60 North West Part, admg 125.0 Sq.Yds., in Sy.No.56/2, situated at Jalpally Village, Balapur Mandal, R.R.District, Under Jalpally Municipality and bounded by:
North : 25' Wide Road
South : Plot No.60 Middle Part
East : Plot No.60 North East Part
West : 25' Wide Road

Sd/- **P. Santosh Kumar**, Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers, Prakashnagar, Begumpet, Secunderabad,-16. Ph:09440067560

IN THE COURT OF HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: KUSHAIGUDA
I.A.No.89 OF 2023
IN
O.S.No. 1278 OF 2022

BETWEEN:
N.BHAGYALAXMI @ BACHU BHAGYALAKSHM ...Petitioner/Plaintiff
AND
1.KAVITA S/o Not known to the Plaintiff Aged about: Major, occ: Private Service R/o.H.No.2-9-66, Bharath Nagar, Near Sagar Grammer School, Uppal village and Mandal,Medchal - Malkajgiri District, T.S (Respondent/Defendant No.5)
2.K.SURESH S/o Not known to the Plaintiff Aged about: Major, occ: Private Service R/o.H.No.2-9-65, Bharath Nagar, Near Sagar Grammer School, Uppal village and Mandal Medchal Malkajgiri District, T.S. (Respondent/Defendant No.6)
3.C.KOTAIA S/o.Not known to the Plaintiff Aged about: Major, occ: Private Service R/o.H.No.2-9-65, Bharath Nagar, Near Sagar Grammer School, Uppal (v) and (M), Medchal Malkajgiri Dist.T.S (Respondent/Defendant No.7)

Whereas the above named Petitioner/Plaintiff has filed above cited petition to this Court the Respondents/defendant No.5,6 & 7 are hereby wanted to appear in this in person or by a pleader duly instructed on the **10th day of January 2024 at 10.30 O'Clock** in the forenoon to Show Cause of against the suit if any, failing which the said suit will be heard and determined exparty.

//By order Hon'ble Court//
M/s.BHUVANESHWARI DEVI. B
ADVOCATE & ASSOCIATES
2-2-880, Ambarpet, HYD-13
CELL: 9866224227

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD.
O.S. NO. 6056 OF 2023

Between :
S.Arjun Rao ...Plaintiff
AND
The Mandal Revenue Officer
ASIF Nagar Mandal and another ...Defendants
To,
All concerned

Please take notice that the above named Plaintiff has filed the above O.S. against you and another to declare him as Legal heir ofdeceased Late.S. Kamlabai died on 4-11-2011 and the above case is posted to 22-1-2024, for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader failing which the Hon'ble court will decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
M/S.A.CHANDRA SHEKAR
AJAY PAREKAR
T. Abhishek singh
Advocates & Associates
H.No. 14-10-151, Lower Dhoolpet, Hyderabad.
Cell:939 130 1466
630 393 7822
Counsel For Plaintiff.

మహారాజ శ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మిర్యాలగూడ పట్టణము నల్లగొండ జిల్లా తెలంగాణ రాష్ట్రము
O.S. No. 221 OF 2018

మధ్య:
వెలుగూరి వెంకయ్య .....వాది
మరియు
మన్నెం ప్రదీప్ కుమార్ .....ప్రతివాది
టూ,

మన్నెం ప్రదీప్ కుమార్, తండ్రి: వెంకట రావు, వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: డేటా ఎంట్రీ ఆపరేటర్, నివాసము: డోర్ నెం:40.11.13, 2, లేన్, రామాలయం గుడి దగ్గర, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.
మరియు
ఫ్లాట్ నెం. 102, వైభవ్ కన్స్ట్రక్షన్స్, మైత్రినగర్, కూకట్ పల్లి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

మీ పై సదరు వాది, వారికి రావలసిన బాకీ రూ.2,08,000=00 (అక్షరాల రెండు లక్షల ఎనిమిది వేల రూపాయలు) రాబట్టుట కొరకై సదరు దావాను పై కోర్ట్ లో దాఖలు చేసినారు. సదరు కేసు లో మీకు సమస్త రిజిస్టర్డ్ పోస్ట్, కోర్ట్ ద్వారా చాలా సార్లు పంపినను, తామీలు కాక వాపసు వచ్చినవి. సదరు కేసు **వాయిదా తేది: 12.01.2024 న కలదు. ఆ తేదినా ఉదయం గం.10.30 నిమిషాలకు లగాయతు** పై కోర్ట్ లో మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై జవాబు దాఖలు చేసుకోవలయును. లేనిచో సదరు కేసును మీ పరోక్షములో విచారించెదరు.

//కోర్టు వారి అనుమతి తో//

ఇట్లు
గౌరు వెంకటేశ్వర్లు,
జి. సాయి కుమార్ యాదవ్,
న్యాయవాదులు,
మెయిన్ బజార్, మిర్యాలగూడ
నల్లగొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం
సెల్: 94440421303

IN THE COURT OF HON'BLE JUNIOR CUVIL JUDGE CUM VII METROPOLITAN MAGISTRATE R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No. 449 OF 2021

Between :
Madri Chinna Rajasekhar ...Plaintiff
And
P.Bhupal Reddy &others ...Defendants
To,
1.P.Bhupal Reddy S/o Not known to Plaintiff, A/a.54 yrs, Occ: Busi ness,R/o.Kuntloor Village, Hayath nagar Mandal, At present Abdulla purmet Mandal,Ranga Reddy Dist
2.A.Narsimha, S/o: Late Laxmaiah, A/a.59 yrs, Occ:Agriculture, R/o: Gunthapally Village, Hayathnagar Mandal,At present Abdullapurmet Mandal,Ranga Reddy Dist
3.Puram Yadagiri S/o Late Buchaiah,A/a.55 yrs,Occ: Agricul ture,R/o Bramhanpally Village, Abdullapurmet Mandal, R.R.Dist ...Defendants No.1 to 3

Please take Notice that, the above said Plaintiff have filed the Suit for perpetual injunction in respect of suit schedule property against all of you and the said suit is posted **on 12-01-2024** for your appearance at **10.30 a.m.** on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
(D.VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad,Cell: 99480 97075.

IN THE COURT OF THE HON'BLE 7TH JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT HYDERABAD
O.S. NO.1526 OF 2022

Between:
CANARA BANK
(erstwhile
SYNDICATE BANK),
BORABANDA BRANCH **...PLAINTIFF**
AND
SRI. AKUMARTHI RAMESH
& Another ...DEFENDANTS

SUMMONS

To,
Sri. Swarna Kamalakara Rao,
S/o S. Chandramouli, Age 45 Years, AGI Glasspac,
P.O. Box No. 1930,
Sanath Nagar,
Hyderabad-500018,
Ph. No. 7674811057
... DEFENDANT NO.2)

Take Notice that the Plaintiff has filed the above O.S. for recovery of money of **Rs.1,00,340.84 Ps.** along with cost and subsequent interest against you. The summons/ notices sent to you have been returned un-served now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Court on **12-01-2024 at 10.30 A.M.** either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.S. will be decided as per law in your absence.

//BY ORDER OF THE COURT//
P.NAGA DURGA PRASAD
Advocate

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
O.S.No.922 of 2023

Between:
Smt.C.Shyamala & others ...Plaintiff
AND
C.Narsamma & others ...Defendants
To,
R2) Smt Anjamma W/o Mr.Ramesh Age about 53 years, Occ: Housewife, R/o.10-6-131/6, Sai Nagar Colony, Saroornagar, Hyderabad.
R3)Smt.P.Padma W/o P.Sudhakar Age about 44 years, Occ: House wife, H.No.12-11-1290/54, Warasi guda, Secunderabad.
R4)Smt K.Sujatha W/o K.Krishna, Age about 42 years, Occ: House wife, H.No.3-7-400/26, Sanjeevani Hills, Hyderaguda,Rajenderanagar, R.R.Dist. ...Defendants No.2 to 4

Take notice that the Plaintiff herein namely C.Shyamala & another has filed the above Suit for Partition and separate possession by metes and bounds before the Hon'ble Court and the same is posted **to 09-1-2024** for your appearance.
Hence you are hereby called upon to appear either in person or through Advocate **on 09- 01-2024 at 10:30 AM** before the Hon'ble Court lest the matter would be decided as per law.

//**By order of Court**//
B.Narshima
Advocate
H.No.6-5-91/1, Babul Reddy Nagar, Katedan, Rajenderanagar, Hyd.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.No.3616 of 2022
IN
A.S.S. R.NO 1345 OF 2022

Between:
Mr.G.Brahmaiah
S/oG.Ramanaiah, Age 64 yrs,Occ: Business,R/o.H.No.8-3-167/46/10 2, Susheela Sadan,Kalyan Nagar, Hyderabad ...Appellant/Defendant
AND
Smt.P.Shyamala
W/o P.Gopala Krishnaiah
R/o # 1-9/1, Prabhath Nagar, Chaitanyapuri, Hyderabad. ...Respondent/ Plaintiff
To.Mrs.P.Shyamala R/o # 1-9/1 , Prabhath Nagar,Chaitanyapuri, Hyderabad.

Please take notice that the above Appellant has filed the above Appeal against the Judgment and Decree passed by the Hon'ble IV Senior Civil Judge C.C.C. Hyderabad In O.S.No 1206 of 2018 **dt 22-03-2022**, against the above of you along with Condone delay petition I.A.No. 3616 of 2022, and the Hon'ble Court has posted the case **to 08-01-2024**, for your notice and appearance. You are hereby required to attend the Hon'ble Chief Judge C.C.C. Hyderabad, on the said date either in person or through Advocate Failing which matter will be heard Exparte. Hence this Notice

Sd/-
THOMAS JOSEPH LLOYD
Advocate
5-9-314/1, First Floor St. Josephs Cathedral Premises, Gunfoundry, Abids, Hyderabad-29, © 9849179263
Email- lloyd159@rediffmail.com

LOST OF DOCUMENTS

Donti Shilpa Reddy W/o.Rahul Reddy Donti, Resident of 8-2-293/82/1/A/120, Road Number 70, Journalist colony, Jubilee Hills, Hyderabad- 500 033. My Property documents (Ratification deed) lost near Tukkuguda, Ranga Reddy District. Sub-Registrar Maheshwaram from bearing Document No: 2221/2023 issued by the concerned department of Maheshwaram. **Contact No: 99855 20005**

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No. 958 of 2023

Between:
1)Smt.Chilukuri Ramya, W/o. Naga Venkatesh Valicharla
2)Smt.Chilukuri Sirisha, W/o. Challa Abhiram Sastry, ...Plaintiffs
AND
The Tahasildar, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District ...Defendants
To All concerned ...Defendant No.2

NOTICE

That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased **LATE .CHILUKURI VENKATESHWARA SARMA,** who died intestate on 06.10.2013, due to ill-heath by leaving behind the plaintiffs as his Legal Heirs against you and another and the above suit is pending before the Hon'ble Junior Civil Judge cum XIV Addl. M.M.Court, Ranga Reddy District At: Hayathnagar and the above suit is posted **on 24.01.2024** for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court **on 24.01.2024 at 10.30 A.M.** either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that piece and parcel of Open Plot.bearing Plot.No.201 in Sy.Nos. 233 to 236, admeasuring 300.Sq. yards or 250.8 Sq. Meters, situated at Bagh Hayathnagar Village, Hayathnagar mandal, Ranga Reddy District, Telangana State and bounded by:
NORTH: Plot No. 200
SOUTH: Plot No. 202
EAST:25ft wide Road.
WEST: Plot No.170

M/s.M.DEVENDER REDDY
Advocate
Flat No.306, Ragavendra Heavens, Road No.1, Telephone Colony, Kothapet, Hyderabad - 500 035,Cell No.9440036699,

---

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY AT: L.B. NAGAR
I.A.No.487 OF 2023
IN
I.A.No.401 OF 2022
IN
O.S.No.1206 OF 2022

Between:
1)Voggu Ramaiah (@ Oggu Ramu S/o Late Pentaiah, A/a.29 yrs Occ: Agriculture, R/o Chevella Mandal, Ranga Reddy District
2)Smt.Buchamma W/o Venkataiah D/o Late Pentaiah, A/a. 37 yrs Occ: Agriculture, R/o Antharam Village, Chevella Mandal, Ranga Reddy District
...Petitioners/ Petitioners /Plaintiffs
And
1)Oggu Buchaiah died per Lrs. No.6 to 8
2)Oggu Laxmamma Wlo Late Ramaiah.R/o.H.No.6-71,Malikarjun Colony, Chevella Village and Mandal, Ranga Reddy District
3)Mohd.Ghouse Mohiuddin S/o Late Mohd.Muneer,R/o.H.No.3-2-4 75, Chappal Bazar, Hyderabad
4)Omar Bin Fatha S/o Late Fatha Bin Mahaboob, R/o.H.No.10-1-101 0, AC Guards, Post Khairatabad, Hyderabad- 500004.
5)Voggu Venkataiah @ Oggu Venkataiah S/o Late Pentaiah. R/o.Malikarjun Colony, Chevella Mandal, Ranga Reddy District.
6)Smt.Oggu Sujatha W/o Late Oggu Buchaiah
7)Oggu Sai Kirti D/o Late Oggu Buchaiah
8)Oggu Aditya S/o Late Oggu Buchaiah Aged 9 yrs,Occ: Student, No.7 and 8 are being minors are represented by their Mother and natural guardian Smt.Voggu Sujatha.No. 6 to 8 are resident of Malikarjun Village, Chevella Mandal, Ranga Reddy District ...Respondents/Defendants

Please take notice that the above-named Petitioner/plaintiff had filed the above application to appoint respondent No. 6 as a guardian of minor respondents No. 7 and 8 in the above I.A. and suit.
That the above application is posted **on 11-01-2024 at 10.30 AM** for your appearance/through Advocate and if do not appear on the above-said date, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE COURTI//
MOHD ABDUL QUADEER
Advocate
303, 3rd floor, Thirath Towers, Road No.7, Banjara Hills, Hyd

---

IN THE COURT OF HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: KUSHAIGUDA
O.S.No.1278 OF 2022

BETWEEN:
N.BHAGYALAXMI BACHU BHAGYALAKSHMI ...PLAINTIFF
AND
1.KAVITA S/o Not known to the Plaintiff Aged about: Major, occ: Private Service R/o.H.No.2-9-66, Bharath Nagar, Near Sagar Grammer School, Uppal village and Mandal, Medchal-Malkajgiri District,T.S (Defendant No.5)
2.K.SURESH
S/o Not known to the Plaintiff Aged about: Major, occ: Private Service R/o.H.No.2-9-65, Bharath Nagar, Near Sagar Grammer School, Uppal village and Mandal Medchal Malkajgiri District, T.S. (Defendant No.6)
3.C.KOTAIAH
S/o.Not known to the Plaintiff Aged about: Major, occ: Private Service R/o.H.No.2-9-65, Bharath Nagar, Near Sagar Grammer School, Uppal (v) and (M), Medchal Malkajgiri Dist.T.S (Defendant No. 7)

Whereas the above named Plaintiff has filed Suit for Partition to this Court the defendant No. 5,6 & 7 are hereby wanted to appear in this in person or by a pleader duly instructed on the **10th day of Januaury 2024 at 10.30 O'Clock** in the forenoon to Show Cause of against the suit if any, failing which the said suit will be heard and determined exparty.

//By order Hon'ble Court//
M/s.BHUVANESHWARI DEVI. B
ADVOCATE & ASSOCIATES
2-2-880, Ambarpet, HYD-13
CELL: 9866224227

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT. L.B.NAGAR
O.S.NO.1075 OF 2020

Between:
R.Narsimha Rao ...Plaintiff
AND
G.Sravan Kumar & others ....Defendants
To,
1.Sri.Dwaram Madhava Reddy S/o.Dwaram Subba Rao Aged about: 50 years, Occ: Business, R/o.Flat No.301, Plot No.25, Fortune Siddha, Manikonda, Puppalaguda, Ranga Reddy District-500075.
2.Smt.Adala Rajani W/o.Adala Sreedhar Reddy Aged about: 53 years, Occ:House wife, R/o.H.No. 12-13-418/6, Street No.2, Taranaka-500 007. ....Defendant No.4

Take notice that the Plaintiff herein have filed the suit for Declaration; against the defendants herein. The above case is posted **to 08-02-2024** for your appearance. Hence you are hereby directed to appear before this Hon'ble Court **on 08-02-2024 at 10:30 a.m.** personally or through an Advocate, failing which the matter will be decided on merits.

(BY THE ORDER OF THE COURT)
R.RAJENDRA PRASAD
V.JAYA PRAKASH
Advocates
Address: Flat. No.301, Plot. No.42, CSR Apartments, Huda Complex, Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
I.A.NO 310 OF 2023
IN
O.S.NO.922 OF 2023

Between:
Smt.C.Shyamala & others ...Plaintiff
AND
C.Narsamma & others ...Defendants
To,
R2) Smt Anjamma W/o Mr.Ramesh Age about 53 years, Occ: Housewife, R/o.10-6-131/6, Sai Nagar Colony, Sarornagar, Hyderabad.
R3)Smt.P.Padma W/o P.Sudhakar Age about 44 years, Occ: House wife, H.No.12-11-1290/54, Warasi guda, Secunderabad.
R4)Smt.K.Sujatha W/o K.Krishna, Age about 42 years, Occ: House wife, H.No.3-7-400/26, Sanjeevani Hills, Hyderaguda,Rajenderanagar, R.R. Dist. ...Defendants No.2 to 4

Take notice that the Plaintiff herein namely C.Shyamala & another has filed the above Suit for Partition and separate possession by metes and bounds before the Hon'ble Court and the same is posted **to 09-1-2024** for your appearance.
Hence you are hereby called upon to appear either in person or through Advocate **on 09-01-2024 at 10:30 AM** before the Hon'ble Court lest the matter would be decided as per law.

//**By order of Court**//
B.Narshima
Advocate
H.No.6-5-91/1, Babul Reddy Nagar, Katedan, Rajenderanagar, Hyd.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT: KUKATPALLY
O.S.NO. 1261 OF 2022

Between:
Akthar Hussian rep by his GPA holder Md. Abbas Khan ...Plaintiff
AND
I.Sudarshan Rao & others ...Defendants
To
D2).K.Satya Ajay Varma, S/o. K.Gurraju, Aged about 41 years. Occ: Business, R/o.H.No.155, Teachers Colony, Tirumalgherry, Sec'bad.
D4).T.Upender Reddy, S/o.T.Bal Reddy, Aged about 52 years, Occ: Business, R/o.Plot no.367, Road No.22. Jubilee Hills, Hyderabad.
D5).A.Naveen Kumar Reddy, S/o, Ramchander Rao, Aged about 52 years, Occ: Business.R/o.H.No. 155, Teachers Colony, Tirumalgherry, Sec'bad.

Please take notice that, the plaintiff in O.S.No.1261 Of 2022, on the file of the Senior Civil Judge, Ranga Reddy District At: Kukatpally, filed a suit for Perpetual Injunction against you and other defendants, wherein the Hon'ble Court was pleased to Ordered publication to serve the summons to you and the same is posted **to 31-01-2024 at 10.30 AM,** for your appearance as such make it convenient to appear before the Hon'ble court, if you fail to appear before the Hon'ble court the matter will be decided on merits. Hence the Notice

(By order of the Court)
M/S.G.MADHUSUDAN REDDY
MALLU VISHNU VARDHAN REDDY
O/o. Flat no. 107, City central Apartments, Beside South India Shopping Mall, Margadarshi Colony. Kothapet, Hyderabad-35

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.P. NO. 1287 of 2023

Between:
Mohammed Shoheb ...Petitioner
And
Mr.Tammu Subramanyam & others .....Respondents
To,
1.Mr.Tammu Subramanyam, S/o Tammu Pedda Venkateswarlu aged Major Occ: Owner of Crime Vehicle, R/o 6-6-9-1, Raju Colony, near ICICI ATM, Balanagar Medchal, Hyderabad Respondent.1

Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case **on 16-02-2024 .at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.S.RAVI KRISHNA KUMAR,
Advocate
Malakpet, Hyderabad

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM -XIV ADDL: METROPOLITAN MAGISTRATE AT HAYATHNAGAR
O.S.No. 251 OF 2015

Between:-
Nakka Kistaiah @ Krishna Yadav .....Plaintiff
AND
1. Siddenki Ram Reddy S/o S.Pratap Reddy Aged about 38 yrs Occ; Business R/o H.No 3-26, Pedda Amberpet village, Hayathnagar Mandal, RR.Dist.
2. Ch. Brahmachary S/o Ch. Chiranjeevulu Aged about 58 Yrs Occ; Employee, R/o H.No 4-47/2, Bhoomreddy Nagar Colony, Almasguda Saroornagar, R.R.Dist.
3. Smt Chiluvoji Chandrakala W/o late Ch. Ramachry Aged about 54 yrs, Occ; Housewife R/o H.No 15-1-35, Old Feelkhana, Osmangunj, Hyderabad. ....Defendants
To
Ch. Brahmachary S/o Ch. Chiranjeevulu Aged about 58 Yrs Occ; Employee, R/o H.No 4-47/2, Bhoomreddy Nagar Colony, Almasguda Saroornagar, R.R.Dist.

NOTICE

Please take notice that the plaintiff has filed suit against you for Declaration of Title and plaintiff had deposited the process for your appearance but your avoiding to receive the Court Notice from this Hon'ble Court in the above case, so please take notice through this paper publication and appear before this Hon'ble court on **29.01.2024** at 10:30 AM either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE
(BY ORDER OF THE COURT)
Sd/-
E. RAMESH CHANDRA GOUD
S. NAGESH KUMAR
Advocate
H.No: 16-11-741/D/78, SBH Colony, Moosarambagh, Hyderabad-36
Cell:9848933669.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S.No. 596 of 2023

Between:
1)Smt.Kanta Heda,W/o.Late Sri Kishan Heda,A/a.62 yrs, Occ: Housewife,
2)Smt.Sheetal Bajaj,D/o.Late Sri Kishan Heda,A/a.44 yrs, Occ: Housewife,
3)Sri.Sanjay Heda, S/o.Late Sri Kishan Heda,A/a. 42 yrs, Occ: Private Employee,
4)Sri.Sandeep Heda,S/o. Late Sri Kishan Heda,A/a.40 yrs, Occ: Private Employee,
All R/o.H.No.2-1-5/21, Plot No. 21, PLR Luxury Homes,Upperpally, Rajendra Nagar, Ranga Reddy District-500048. ...Plaintiffs.
And
1)The Mandal Revenue Officer, Rajendranagar Mandal, Ranga Reddy District.
2) All Concerned ...Defendants.
To,
All Concerned

That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of deceased Kishan Heda, who died **on 30-01-2022.** That the above suit posted **on 05-02-2024** for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court **at 10: 30 AM on 05-02-2024** either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

//**By Order of the Court**//
V.NISHANTH REDDY
Advocate
H.NO.6-2-68/1, Shivarampally, Rajendranagar Mandal,Ranga Reddy District.No.9700263873.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM II ADDL. DISTRICT & SESSIONS JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT : AT: MEDCHAL
M.V.O.P.No. 60 of 2022

Between:
B.Shankaraiah .....Petitioner
And
Venkata Seshagiri Illapu & another .....Respondents
To
R-1. Venkata Seshagiri Illapu, S/o. Muli Naidu, Aged Major, Occ: Owner & Driver of the crime vehicle, R/o. 146, APIIC Colony IDA, Jeedimetla- 500 055.

Take notice that the petitioner herein has filed the above M.V.O.P. for compensation against you and another, due to injuries sustained by him in a road accident which occurred on 15-06-2011. The above case is posted to **09-01-2024** for your appearance. Hence you are hereby directed to appear before this Hon'ble Court on **09-01-2024** at 10.30 a.m. personally or through an advocate, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s.Y.RAVINDER REDDY
Advocate,
H.No. 12-13-1153, St.No.11, Tarnaka, Secunderabad
Counsel for the Petitioner

IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTIRCT JUDGE: RANGA REDDY DISTRICT: AT : L.B. Nagar
O.S.No. 842 OF 2022

BETWEEN :-
Smt. Ayesha Bee and 13 others .....Plaintiffs
And
Syed Pasha and 18 others .....Defendants
To.
07. SRI. NAGULAPATI VENKATA RAMANA S/o N. Venugopal Rao, aged about: 54 years, Occupation: Business, R/o H.No. 7-1-63/4/1/104, D.K. Road, Ameerpet, Hyderabad. Aadhar No. 8993 1735 5174
15. SRI. J. MALLESH S/o J. Srvaiah, aged about 47 years, Occupation: agriculture R/o Madhapur Village, Hyderabad.
17. SRI. P. LAXMA REDDY S/o Late P. Pulla Reddy aged 64 years, Occupation: Agriculture, R/o Hayathnagar Village, Ranga Reddy District.

Please take notice that the above suit filed by the plaintiffs against Syed pasha and 18 others on the file of the IX Addl. District Judge Ranga Reddy District at: L.B. Nagar for partition and separate possession in respect of plaint schedule property, as per the court order the plaintiffs issued summons to defendants No. 7,15 and 17 through publication in Nava Telangana daily news paper for your appearance on **23-01-2024 at 10-30 A.M.** before the above said court. Please make it convenient and attend on said date either in person or through an advocate; otherwise, the matter will be decided in your absence as per law.

(ORDER OF THE HON'BLE COURT)
S.BALVANTH REDDY TS/2101/94
ADVOCATE.
H.No. 8-1-284/OU/591, O.U.Colony, Shaikpet, Hyderabad-500 104.
Ph: 9010298777.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY AT: L.B. NAGAR
I.A.No.253 OF 2023
IN
I.A.No.402 OF 2022
IN
O.S.No.1206 OF 2022

Between:
1)Voggu Ranaiah @ Oggu Ramu S/o Late Pentaiah. A/a.29 yrs Occ: Agriculture,R/o Chevella Mandal, R.R.Dist
2)Smt.Buchamma W/o Venkataiah D/o.Late Pentaiah, A/a.37 yrs Occ: Agriculture.R/o Antharam Village, Chevella Mandal R.R.Dist
...Petitioners/ Petitioners /Plaintiffs
1)Oggu Buchaiah died per Lrs. No.6 to 8
2)Oggu Laxmamma W/o Late Ramaiah.R/o.H.No.6-71,Malikarjun Colony,Chevella Village and Mandal,R.R.Dist
3)Mohd. Ghouse Mohiuddin S/o Late Mohd.Muneer,R/o.H.No.3-2-4 75, Chappal Bazar, Hyderabad
4)Omar Bin Fatha S/o Late Fatha Bin Mahaboob,R/o.H.No.10-1-101 0, AC Guards, Post Khairatabad, Hyderabad- 500004.
5)Voggu Venkataiah @ Oggu Venkataiah S/o Late Pentaiah. R/o Malikarjun Colony, Chevella Mandal,R.R.Dist
6)Smt.Oggu Sujatha W/o Late Oggu Buchaiah
8)Oggu Aditya S/o Late Oggu Buchaiah Aged 9 yrs,Occ: Student, No.7 and 8 are being minors are represented by their Mother and natural guardian Smt.Voggu Sujatha.No.6 to 8 are resident of Malikarjun Village, Chevella Mandal, Ranga Reddy District ...
...Respondents/Defendants

Please take notice that the above-named Petitioner/plaintiff had filed the above application to bring the legal heirs of late Oggu Buchaiah on record.
That the above application is posted **on 11-01-2024 at 10.30 AM** for your appearance/through Advocate and if do not appear on the above-said date, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE COURT//
MOHD ABDUL QUADEER
Advocate
303, 3rd floor, Thirath Towers, Road No.7, Banjara Hills, Hyd

---

IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTIRCT JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B. Nagar
I.A. No. 690 OF 2022
IN
O.S.No. 842 OF 2022

BETWEEN:-
Smt. Ayesha Bee and 13 others .....Petitioners/Plaintiffs
And
Syed Pasha and 18 others ..... Respondents /Defendants
To.
07. SRI. NAGULAPATI VENKATA RAMANA S/o N. Venugopal Rao, aged about: 54 years, Occupation: Business, R/o H.No. 7-1-63/4/1/104, D.K. Road, Ameerpet, Hyderabad. Aadhar No. 8993 1735 5174

Please take notice that the above suit filed by the plaintiffs against Syed pasha and 18 others on the file of the IX Addl. District Judge Ranga Reddy District at: L.B. Nagar for partition and separate possession in respect of plaint schedule property, in said suit the petitioners filed above for ad- interim injunction and in said I.A. as per the court order notice in above I.A. No. 690/2022 to respondent No. 7 through publication in Nava Telangana daily news paper for your appearance on **23-01-2024** at 10-30 A.M. before the above said court. Please make it convenient and attend on said date either in person or through an advocate; otherwise, the matter will be decided in your absence as per law.

(ORDER OF THE HON'BLE COURT)
S.BALVÁNTH REDDY TS/2101/94
ADVOCATE.
H.No. 8-1-284/OU/591, O.U.Colony, Shaikpet, Hyderabad-500 104.
Ph: 9010298777.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, AT WARANGAL
OS.No. 453 of 2022

Between:-
Md. Rahamath Ali ...Platitiff
And
Dudekula Ahmedi Begum & others ...Defendants
To
DEFENDANT NO.2: Syed Pasha, So. Abdul Azeez, Age: 36 years, Docu Business, R/o: H.No.2-119, Khazi Galli, Shamshabad, Hyderabad. Cell No.739635 94449.
DEFENDANT NO.3 Syed Shabuddin, 5/o Khasim Saheb, Age: 46 years, Occu. Business, R/cH.No.4-16B/L/A, Ahmed Nagar, Shamshabad Hyderabad. Cell No. 9347445025 and 9100390374

Please take notice that the plaintiff has filled the above suit for recovery of money, against you & others. The above case is postes **06.02.2024** for your appearance: Merefore you are hereby directed to appear before the Hon'ble court on **08-02 2024** at **10:30-**ent falling which Dhe matter will be decided in your atulence.

//BY THE ORDER OF THE COURT//
CH.SWAMYNATHAN
ADVOCATE
H.NO.12-1-70. S.V.N.ROAD, WARANGAL

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | జనవరి 06 2024 | www.navatelangana.com

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12,10, 3లో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నట్లు పలువురు స్థానికులు తెలిపారు. దీంతో శుక్రవారం ట్రాఫిక్ అధికారులు బంజారా హిల్స్ ట్రాఫిక్ సీఐ హరి అద్వైత్ తదితరులు పాల్గొని నిత్యం ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్న సాధారణ జనం ఇచ్చిన ఫిర్యాదుల మేరకు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3లోని తాత్కాలికంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పరుస్తున్న తోపుడుబండ్లను అక్కడ నుంచి తరలించినట్లు తెలిపారు.



దారుషిఫా బ్లైండ్స్ బాలురల పాఠశాల యందు జరిగిన లూయిూ బ్రెయిలీ జన్మదిన వేడుకల్లో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ, ఎమ్మెల్సీ రియాజుల్ హసన్ ఆపంది, హైదరాబాద్ డీఈవో రోహిణి, బహదూర్‌పురా డీప్యూటీ ఈవో ముఖరం, డిప్యూటీ ఐవోఎస్ హరినారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు మంగ, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందాడి వెంకరెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

-నవతెలంగాణ-సిటీబ్యూరో

శృతిమించుతున్న ఆగంతుకుల చేష్టలు

- భయభ్రాంతులకు గురౌతున్న పీహెచ్డీ విద్యార్థినీలు
- హాస్టల్‌లో పర్యటించిన వీసీ, రిజిస్ట్రార్‌లు
- మా వ్యక్తిత్వలను కించపరుస్తున్నారు
- కేర్ టెకర్స్ నిర్బంధం, నాన్ బోర్డర్స్‌ను వద్దంటే ఎలా : డెరెక్టర్ ప్రొ.కళ్యాణలక్ష్మి..

నవతెలంగాణ-ఓయు

ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్డీ విద్యార్థినీలు తమకు కనీస రక్షణ కరువైందంటూ ఉద్యమిస్తున్న విషయం తెల్సిందే. ఈ నెల 3న గుర్తు తెలియని ఆగంతుకుడు వసతి గృహంలోకి వచ్చి వికృత చేష్టలతో విద్యార్థినీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, గతంలో కూడా చాలా సార్లు జరిగిన సంఘటనలను ఓయూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేదని పీహెచ్డీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో గురువారం మధ్యాహ్నం 12గంటల నుంచి అర్ధ రాత్రి 12 గంటల వరకు వసతి గృహం ఎదుట వారు రాస్తారోకో నిర్వహించారు. గురువారం అర్ధ రాత్రి ఓయూ ఏసీపీ హామీతో వారు ఆందోళన విరమించారు. శుక్రవారం ఉదయం వసతి గృహన్ని ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మి నారాయణలు పర్యటించారు. విద్యార్థులు తమ గోడు వెళ్ల బోసుకున్నారు. నియంత్రణ చర్యలు చేపట్టనున్నట్లు వీసీ హామీ ఇచ్చారు. మరొక వైపు శుక్రవారం ఉదయం నుండి వసతిగృహం చుట్టుపక్కల వెనుక వైపు ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, వెనుక గత కొంతకాలంగా వెనుక వైపు కొందరు గత కొంతకాలంగా వెనుక వైపు ఉన్న చెట్లల్లో కొంతమంది మద్యం, దూమపానం సేవిస్తూ వికృత చేష్టలు చేస్తున్నారని, సైకోలు అక్కడ సంచరిస్తున్నారని, అరుపులు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు వెల్ల డించారు. దీనితో అక్కడ వారి రాకపోకలకు ఉన్న రహదారి మూసి వేసి, వెనువైపు నాలుగు లైట్స్ ఏర్పాటు చేశారు. ప్రహరీ వెనుక వైపు ఒక వాచ్‌మేన్, గార్డ్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం ఓయూ వీసీ ఈ అంశంపై ఓయూ బిల్డింగ్ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారని తెలిసింది. మరొక వైపు విద్యార్థులు మాత్రం సమస్యలు పరిష్కరించాలని అడిగితే వ్యక్తిత్వన్ని కించపరిస్తున్న అణచివేతకు గురి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఓయూ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్‌ల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల పుటేజీలు పరిశీలిస్తు దర్యాప్తు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు.

సిబ్బందిని నిర్బంధించారు..నాన్ బోర్డర్స్ వద్దంటే ఎలా : డెరైక్టర్ ప్రొ.కళ్యాణ లక్ష్మి



పలుమార్లు కేర్‌టెకర్‌ను నిర్బంధించారు. ఇక వసతి గృహంలో నాన్ బోర్డర్స్ అనుమతి ఇవ్వమని అంటే ఇలా చేస్తున్నారని, బుధవారం రాత్రి 6గం.కు గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కొంత అనుమాన స్పందంగా కనిపించాడని దీంతో సెక్యూరిటీ గార్డ్ పట్టుకునే ప్రయత్నంలో ఆ వ్యక్తి పరార యినట్లు తెలిపారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనలను మాకు చెప్ప కుండ ఉన్నతాధికా రులకు వారే ఫిర్యాదు చేస్తున్నారని, మా పట్ల కనీసం మర్యాద లేకుండా ఉంటారన్నారు. కాస్త మందలిస్తే మాపైనే నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. అయినా కానీ వారి రక్షణకు కృషి చేస్తున్నామన్నారు.



మూడుసార్లు ఆగంతుకుడు వచ్చాడు..ప్రశ్నిస్తే మీరు పిల్లలు కాదు, పిల్ల తల్లులు అంటారు

నక్కపద్మ (పీహెచ్డీ, సోషియాలజీ)



ఇప్పటివరకు మూడు సార్లు ఆగంతుకుడు వచ్చాడని, ఎన్ని రాత్రులు నిద్రలేని రాత్రులు గడిపామని, చాలాసార్లు భయభ్రాంతులకు గురవు తున్నామన్నారు. ప్రశ్నిస్తే అసలు మీ రు పిల్లలు కాదు పిల్లల తల్లులు అంటూ కించాపరుస్తున్నారు. ఇక మా వ్యక్తిత్వన్ని దిగజారుస్తున్నారు. పీహెచ్డీ టైటిల్స్ రాయడం రాదు. మీరు ఎక్కడికి వెళ్తున్నారో మాకు తెలుసునని అమర్యాదగా మాట్లాడు తున్నారన్నారు, మాగైడ్స్‌కు చెప్పడంఇలా చేయడం ఏమిటని అసంతృప్తి వ్యక్తం చేశారు.

పెండ్లయిన విద్యార్థులకు రూమ్స్ ఇవ్వరా ? ఇదేం వివక్ష : ఎన్.లత విశ్వజన్ (పీహెచ్డీ, సోషియాలజీ)



నిన్న వీసీ ఇక్కడి వచ్చి పెండ్లి అయిన వాళ్ళు ఇక్కడ ఉండొద్ద అనడం సరికాదన్నారు. పెండ్లయిన విద్యార్థులు ఎక్కడ ఉండి పరిశోధన చేయా లని ప్రశ్నించారు. తక్షణమే డెరైక్టర్, కేర్ టెకర్స్ తొలగిం చాలన్నారు. మాలోనే ఇద్దరు విద్యార్థులు అధికారులకు కోవర్టులుగా ఉంటూ సమాచా రాన్ని ఇవ్వడం మా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలుగుతోందన్నారు. వీసీ భవన్ చుట్టు సెక్యూరిటీ, ముళ్ల కంచెలు ఉన్నాయని, మాకు రక్షణ కోసం ఏ చర్యలు తీసుకున్నారన్నారు

డెరైక్టర్ ఇక్కడ సూటబుల్ కాదు : సిరిపెళ్ళి జాన్సీ (పీహెచ్డీ, బయో టెక్నాలజీ)



డెరైక్టర్ అందుబాటులో ఉండరు..కనీసం ఫోన్ చేసిన స్పందించరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేవా దృక్పథంతో మాకు అందుబాటులో ఉండే వారినే డెరైక్టర్‌గా నియమించాన్నారు. వసథిగృహం వెనుక రాత్రి పూట కనీసం లైట్స్, సీసీ కెమెరాలు ఉండవని తెలిపారు. పోలీసులు స్పందించి రాత్రి పూట పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆగంతుకుడు వచ్చి డోర్స్ కిటికీలు కొడుతూ అసభ్యంగా ప్రవర్తించి మాట్లాడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.



పరిస్థితి సమ స్యలు ఉంటే రోడ్ల పైకి రావద్దని, మీడియా ముందుకు వెళ్లొదని వీసీ అంటారు. సమస్యలు పరిష్కరిస్తే మేము ఎందుకు రోడ్లు ఎక్కుతామని వారు ప్రశ్నించారు.

తినక పోయిన మెస్ బిల్స్ ..అలేఖ్య (పీహెచ్డీ)



తినక పోయిన మెస్ బిల్స్ వస్తుంది. మెస్‌బిల్స్ రాకుండా ఉండాలంటే రూమ్ ఖాళీ చేయాలి అంటున్నారు. రూ మ్ లేకుంటే ఆడపిల్లలము ఎక్కడ ఉండి పరిశోధన చేయాలని వారు ఆవేదన చెందుతున్నారు. పీహెచ్డీ విద్యా ర్థుల్లో 80శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యా ర్థు లకు ఇక్కడ పీహెచ్డీ వాళ్లకే ఇలా ఉంటే ఇక పీజీ విద్యార్థుల పరిస్థితి ఏమిటన్నారు.

సైన్సు కాలేజ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-ఓయు

ఓయూలో సైన్స్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏబీవీపీ ఓయూశాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ బ్లాక్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమ స్యల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పృథ్వితేజ, స్టేట్ వర్కింగ్ కమిటీ మెం బెర్స్ జీవన్, రాజు, కమల్ సురేష్, తోట శ్రీనివాస్, యూనివర్సిటీ నాయకులు సాయి, దృహాన్, పాల్గొన్నారు.

బాధలు చెప్తే డైరెక్టర్ హేళన చేయడం ఏంటి

ఓయూ ఎస్ఎఫ్ఐకార్యదర్శి రవి నాయక్

గత నెల రోజుల నుండి గర్ల్స్ నాణ్యమైన భోజనం అదించడం లేదు,సమయానికి సెంటినరి హాస్టల్ టిఫిన్ అందడం లేదు. మరుగుదొడ్లు దుర్వాసన సమస్యతో బాధపడుతు న్నారు. 700 గర్ల్స్ ఒకే హాస్టల్ లో ఉంటే లిఫ్ట్ పని చేయడం లేదు.కనీసం రెండవసారి కర్రీ ఇవ్వని దుస్థితి నెలకొంది. ఓయూ లేడీస్ హాస్టల్ ఇద్దరు ఆగంతుకులు దూరి గర్ల్స్ రూమ్స్ డోర్స్ కొట్టి బయటకు రండి అనడం ఇక్కడ ఉన్న భద్రత కు నిదర్శనం. సైకోల నుండి కాపాడలని గతంలో డెరైక్టర్ దృష్టికి తీసుకు పోయిన ఫలితం లేదు.విద్యార్థులకు అందుబాటులో లేని డెరైక్టర్‌ను తొలగించి, అక్కడ నిమా ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

పేదలు ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు చలికి ఇబ్బందులు పడకూడదు అనే ఉద్దేశ్యంతో శు కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ దుప్పట్లను పంపిణీ చేశారు. అదే విధంగా న్యూసిటీ కాలనీ ముస్లిం మైనారిటీ నాయకుడు ఆధ్వర్యం పలువురికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జంపన్న ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈయనతో పాటు షకీబ్ ఇతర మైనార్టీ నాయకులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా షకీబ్ మాట్లాడుతూ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అభినందిస్తూ గత 8 సంవత్సరాలుగా పేద ప్రజలకు సేవను అందించడం అభినందనీయమని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పేద ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు. సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, జమీల్, గణేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

ఫార్మా డెయిరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఓయూ



జంటనగరాలకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ విబ్సన్‌ఫార్మా వార్షిక డెయిరీని గురువారం సితాఫల మండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ విబ్సన్ ఫార్మా వార్షిక డెయిరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ఫార్మా రంగంలో అధునాతన మార్పులు చోటు చేసుకుంటున్నాయని, రోగులకు మేలు చేకూర్చేలా అన్ని సంస్థలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విబ్సన్ ఫార్మా సంస్థ తనవిశిష్ట సేవలను అంది స్తోందని, సేవా కార్యకలాపాలు కూడా నిర్వహించడం ప్రశంసనీయమని పద్మారావుగౌడ్ పేర్కొనారు. విబ్సన్ ఫార్మ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ), బీఆర్ఎస్ సీనియర్ నేత శ్రీ సుంకు రామచందర్ మాట్లాడుతూ లాభాపేక్షతో కాకుండా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలి పారు. బీఆర్ఎస్ యువనేత కిరణ్‌కుమార్‌గౌడ్‌తో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు ఇంటింటికీ చేర్చాం



నవతెలంగాణ-ఓయూ

పేదలను ఆదుకొనేందుకు నిరంతరం శ్రమిస్తామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రతి ఇంటికీ తమ వంతు సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. అడ్డగుట్టకు చెందిన శ్రీనివాస్, పార్సీగుట్టకు చెందిన విజయ్ కుమార్‌లు అనారోగ్యంతో సతమతమవుతూ సితాఫలమండీలోని ఎంఎల్ఏ కార్యాలయాన్ని తగిన సాయం కోసం ఆశ్రయించగా వెంటనే స్పందించిన పద్మారావుగౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారావారికి శ్రీనివాస్‌కు రూ.1.50 లక్షలు, విజయ్ కుమార్‌కు రూ.లక్ష మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఎల్ఓసీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లా డుతూ సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రజలు తమ సమస్యలకు తమ కార్యాలయాన్ని సంప్రదించ వచ్చునన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ: శ్రీనివాస‌నగర్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో సహకరిస్తామని సికింద్రాబాద్ ఎంఎల్ఏ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అనంతరం ఆలయం నిర్వాహకులు ముద్రించిన వార్షిక క్యాలెండర్‌ను ఆయన శుక్రవారం సితాఫలమండీలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో పారా అథ్లెట్ల క్రీడాకారులకు ఘనసత్కారం



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రసూల్‌పూరాలోని ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో పారా అథ్లెట్ల క్రీడాకారులను సత్కరించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా నటి, నిర్మాత లక్ష్మి మంచు, ఏఎంఎఫ్ ట్రస్టీ, పాస్ట్ మిసెస్ ఇండియా, ఎంటర్‌ప్రెన్యూర్ శిల్పారెడ్డి, ఎన్ఎండీసీ చైర్మెన్ అమితవ్ ముఖర్జీ, జేఎన్‌వీ సౌత్ రీజియన్ హెడ్, డిప్యూటీ కమిషనర్ టీ గోపాల్ కృష్ణ, ఏఎంఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతాలు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ వంటి అంతర్జాతీయ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు,



ఆసియా క్రీడల్లో పాల్గొని పారాలింపిక్స్ 2024కు అర్హత సాధించిన వారిని ఘనంగా సన్మానించారు. గెలుపొందిన క్రీడాకారులను ఈ సందర్భంగా వారు అభినందించారు.

అపజయంతో కుంగిపోవద్దు

- ధైర్యంగా ముందుకు సాగితే..విజయం మీదే :
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏ విషయంలోనైనా ఫెయిల్ అయితే కుంగిపోకుండా మరలా ప్రయత్నిస్తే తప్పక విజయం సాధిస్తారని హైదరాబాద్ జిల్లా కలె క్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా సం క్షేమ అధికారి, వారి సిబ్బంది అనాథ పిల్ల లను ఇస్రో, చెన్నై, ఇతర ప్రాంతాలకు విజ్ఞాన యాత్రకు తీసు కొని వెళ్ళి వచ్చిన సంద ర్భంగా శుక్రవారం యూసుఫ్ గూడలోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పా టు చేసిన సమావేశానికి ము ఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. పుస్తకాలు ఒకవైపు విజ్ఞానాన్ని అందిస్తే పరిసరాలు, తోటి విద్యా ర్థులతో చర్చించడం..ఇలాంటి విజ్ఞాన యాత్రల వలన మరింత విజ్ఞానం వస్తుందన్నారు. ప్రత్యక్షంగా చూడటం వలన ఆ విషయాలు ఎప్పటికీ మర్చిపోరని.. అవి మెద డులోనే నిక్షిప్తమై ఉంటాయన్నారు. ఇస్రోలోని శాస్త్రవేత్తలూ ఒకప్పుడు చిన్న చిన్న పాఠశాలల్లో చదివే గొప్పవాళ్లు అయ్యారన్నారు. కానీ వారు చదువును చాలా ఇష్టంగా చదివి ఆ స్థాయికి ఎదిగారని, మనమూ ఇష్టంతో చదివితే ఆ స్థాయిలో ఉండవచ్చున్నారు. ఏదైనా చేయాలని తపన, పట్టుదల ఉంటే తప్పక విజయం సాధించవచ్చని కలెక్టర్ అన్నారు. వందశాతం కష్టపడి చేసినప్పుడు మీరు అనుకున్నది సాధిస్తారన్నారు. మీరం దరూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలని కలెక్టర్ ఆకాం క్షించారు. ఈ యాత్ర విజయవంతం చేసినందుకు జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వరరావు, సిబ్బందిని అభినందించారు.



కేసీఆర్ కప్ బ్రోచర్స్ విడుదల

నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో ఓయూలో నిర్వహించనున్న కేసీఆర్ కప్-2024 టోర్నమెంట్ బ్రోచర్స్‌ను గురువారం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కొంపెల్లి నరేష్ మాట్లాడుతూ ఆస్తకి కలిగే విద్యార్థులు క్రీడా త్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని క్రీడోత్సవాలను విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు,నాగరాజు,హరికాంత్, పాల్గొన్నారు.

ఓయూ ఇంగ్లీష్ హెడ్ విజయాకు సన్మానం

నవతెలంగాణ-ఓయూ



ఓయూ ఆర్ట్స్ కళశాల ఆంగ్ల విభాగం హెడ్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొ. భూక్య .విజయను గురువారం రిసర్చ్ స్కాల ర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రీసెర్చ్ స్కాలర్‌ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ జాతి అభ్యున్నతి కోసం ఒకరి విషయాలు మరొకరికి చెప్ప కుండా అందరి ఎదుగుదలలో తమ వంతుగా పాత్ర ఉండాలని, అందరూ ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టార్స్ విద్యార్థి సం ఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.కొర్ర ఈశ్వర్ లాల్, పారిశ్రామిక వేత్త,స్కాలర్, విష్ణు రామావత్, డాక్టర్ కవిత, డాక్టర్ ఎన్.బాలు నాయక్, ఇంజ నీరింగ్ రీసెర్చ్ స్కాలర్ భూఖ్య రవీందర్ , నవీన్ నాయక్ పాల్గొన్నారు.



శుక్రవారం జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలో రికాగ్నైస్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ స్కూల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ శాసనసభ్యులు, హైదరా బాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ వారి కార్యాలయంలో నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆయన ఆవిష్కరిం చారు.ఈ కార్యక్ర మంలో ఆగస్టిన్, ఉమామహేశ్వర్‌రావు, కుత్బుదిన్, ఎన్ విజయ్ కుమార్ శ్రీకాంత్ సుధాకర్ రమణ గోపాల్ రావు దస్తగిరి అంజనారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వాస్తవాలు కథనాలు వెలుగులోకి తేవాలి





- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో బంజారా హిల్స్ ఏసీపీ సుబ్బయ్య, పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్, షేక్ పేట తహసీల్దార్



నవతెలంగాణ-బంజారా హిల్స్

వాస్తవాలు కథనాలు వెలుగులోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ బాధ్యత సమా జంలో అత్యధికంగా ఫోర్త్ ఎస్టేట్‌గా పేరున్న మీడియాపైనే ఎక్కువగా ఉందని బంజారాహిల్స్ ఏసీపీ సుబ్బయ్య, పంజాగుట్ట ఏసిపి మోహన్‌కుమార్‌లు అన్నారు. వారు మాట్లా డుతూ సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని వాస్తవ కథనాలు కనుమరుగు కాకుండా చూసే బాధ్యత కూడా మీడియాపై ఉందని తెలి పారు. శుక్రవారం బంజారాహిల్స్ ఏసీపీ సుబ్బయ్య ఇన్‌స్పె క్టర్ సతీష్‌లతో కలిసి నవతెలంగాణ విలేఖరి ఎం రఘు నాథ్, ప్రతినిధి రమేష్ పంజాగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్, అలాగే షేక్పేట్ తాసిల్దార్ అనితరెడ్డిల చేతుల మీదుగా 20 24వ సంవత్సర నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



- విద్యాసంస్థల్లో మతపరమైన కార్యక్రమాలు చేయడం సరైన పద్ధతి కాదు : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మతపరమైన కార్యక్రమాలు చేయడం సరైన పద్ధతి కాదని, విద్యా సంస్థలు అంటే సెక్యులర్ సంస్థలగా ఉండాలని.. శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సలంగా ఉండాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) కోరింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. విద్యాసంస్థల్లో విజ్ఞానం ఆసక్తిని పెంచే కార్యక్రమాలు చేయాలని, ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చైర్మెన్ కొమరయ్య అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా రని హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, ఆశోక్ రెడ్డి విమర్శించారు. మతం అనేది ప్రజల వ్యక్తిగత విశ్వా సాలకు సంబంధించిదని వారు గుర్తుచేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మెన్ కొమరయ్య మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుంచి బీజేపీ టికెట్ ఆశిస్తున్నారని, ఎలాగైనా గెలవడం కోసం తన విద్యాసంస్థను మతపీఠాలుగా మార్చుతున్నా రని పేర్కొన్నారు. ఈ దేశంలో నరేంద్ర మోడీ ఎలాగైతే రామమందిరాన్ని రాజకీయం కోసం వాడుకుంటున్నారో హైదరాబాద్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మెన్ కొమురయ్య అలాగే చేస్తున్నారని వారు మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల్లో శ్రీరాముడు కళ్యాణం జరిపిస్తున్నారని, దీనికి ముఖ్యఅతిథిగా చిన్న జీయర్ స్వామిని ఆహ్వానించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరుకావాలని హైదరాబాద్‌లో పెద్దపెద్ద హోర్డింగ్ పెట్టారని వివరించారు. హైదరాబాద్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించబోయే కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ తరపున లెనిన్, ఆశోక్ రెడ్డి డిమాండ్ చేశారు.



ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమే

మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసి కూడా చాలా మంది దానికి బానిసలుగా మారిపోతున్నారు. జీవితమే నాశనం చేసుకుంటున్నారు. దాని నుండి బయటకు రాలేని పరిస్థితుల్లో చిక్కుకుపోతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అయినా వారికి సంబంధం లేదూ. భార్యా, పిల్లల గురించి అసలే ఆలోచించరు. అలా మద్యానికి బానిసైన భర్తను ఎలా మార్చుకోవాలో అర్థం కాక ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చింది 32 ఏండ్ల శిల్ప.

శిల్పకు ముగ్గురు పిల్లలు. 18 ఏండ్లు ఉన్నప్పుడు నిఖిల్‌ని ప్రేమించి పెండ్లి చేసుకుంది. అప్పట్లో అతను డ్రైవర్‌గా పని చేసేవాడు. తల్లిదండ్రులు గ్రామంలో ఉండేవారు. నిఖిల్ మాత్రం హైదరాబాద్ వచ్చి పని చేసుకుంటున్నాడు. శిల్ప వాళ్ళ ఇంటికి దగ్గర్లోనే ఉండేవాడు. ఇద్దరి మధ్య పరిచయం ప్రేమగా మారింది. మొదట్లో వీరి ప్రేమను ఇంట్లో వారు అంగీకరించలేదు. దాంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి కేసు పెట్టారు. ఇద్దరూ మేజర్లు కావడంతో సంఘం పెద్దలతో మాట్లాడి పెండ్లి చేశారు. కాకపోతే ఇద్దరూ తమ కుటుంబాన్ని కూడా చూసుకోవాలని పెద్దలు నచ్చజెప్పారు. అలా అని లెటర్ కూడా రాయించుకున్నారు.

నిఖిల్‌కి కానీ, శిల్పకు కానీ అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ళు ఎవ్వరూ లేరు. కాబట్టి కచ్చితంగా వాళ్ళు కుటుంబ సభ్యులను కూడా చూసుకోవాలి. దానికి ఇద్దరూ ఒప్పుకొని పెండ్లి చేసుకున్నారు. ఏడాది వరకు ఇద్దరూ బాగానే ఉన్నారు. తర్వాత అనారోగ్యంతో శిల్ప తండ్రి చనిపోయాడు. శిల్ప తల్లిని తన ఇంటికి తీసుకొచ్చింది. నిఖిల్ కూడా కొన్ని రోజులు ఆమెతో బాగానే ఉన్నాడు. వాళ్ళ జీవితంలోకి పాప వచ్చింది. దాంతో ఖర్చులు పెరిగాయి. కుటుంబంలో గొడవలు మొదలయ్యాయి. బాధ్యతలు మర్చిపోయి నిఖిల్ మద్యానికి అలవాటు పడ్డాడు. ఇలాంటి పరిస్థితుల్లో రెండో పాప పుట్టింది. గొడవలు మరింత పెరిగి పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టించారు. ఆ పంచాయితీ నిర్ణయం ప్రకారం శిల్ప కూడా ఉద్యోగం చేయడం ప్రారంభించింది. తల్లి ఇంట్లో వుంటూ పిల్లల్ని చూసుకునేది. అంతా బాగానే ఉంది కదా అనుకుంటున్న సమయంలో నిఖిల్ ఉద్యోగం పోయింది.

శిల్పకు వచ్చిన జీతంతోనే ఇల్లు గడవాలి. మరో ఉద్యోగం చూసుకోమని అత్తా, భార్యా పదే పదే అడగటంతో వారి మధ్య గొడవలు మరింత పెరిగాయి. తాగొచ్చి శిల్పను కొట్టేవాడు. ఇక మూడో సారి శిల్పకు బాబు పుట్టాడు. వేరే ఉద్యోగం చూసుకున్నా వచ్చిన జీతం కుటుంబ ఖర్చులకు సరిపోయేది కాదు. ఈ విషయం పైనే ఇంట్లో ఒక రోజు పెద్ద గొడవ జరిగింది. దాంతో నిఖిల్ ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు. ఇప్పటికి అతను ఇల్లు వదిలి వెళ్ళి ఎనిమిది నెలలు అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో అర్థం కాక శిల్ప తల్లిని తీసుకుని ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చింది. దాంతో మేము నిఖిల్‌కు ఫోన్ చేసి పిలిపించాము.

శిల్ప చెప్పిన దాని గురించి నిఖిల్‌ని అడిగితే 'నాకు తాగే అలవాటు అసలు మొదటి నుండి లేదు. పెండ్లి తర్వాత వాళ్ళ కుటుంబ సభ్యులే అలవాటు చేశారు. అయినా నేను రోజూ ఏమీ తాగను. శిల్ప వాళ్ళ అమ్మ నాతో గొడవ పెట్టుకున్నపుడు మాత్రమే తాగుతాను. ఎంత మంచిగా చూసినా చూడడం లేదు, డబ్బులు ఇవ్వడం లేదు అంటూ ఇద్దరూ నాపై గొడవ పడి బూతులు తిడుతుంటారు. ఒక్కోసారి ఇద్దరూ కలిసి కొడతారు. అందుకే ఇంట్లో నుండి వెళ్ళిపోయాను. కానీ నా పిల్లలను చూడకుండా ఉండలేకపోయాను. దాంతో తిరిగి వస్తే మళ్ళీ కొట్టారు. ఇప్పుడు నన్నేం చేయమంటారు. నా తల్లిలాంటిదని మా మామయ్య చనిపోతే అత్తను మా ఇంటికి తీసుకొచ్చుకున్నా. మా అమ్మానాన్న ఊర్లో కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. అయినా వాళ్ళు మాకు అవసరమైనప్పుడు డబ్బులు కూడా పంపిస్తారు. అంతేకాదు బియ్యం, కూరగాయలు, పప్పులు కూడా పంపిస్తారు. నేను ఇప్పటి వరకు వాళ్ళకు ఒక్కపైసా ఇవ్వలేదు. మేమిద్దరం పని చేస్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితి. ఇక నేను ఇంటికి ఎలా పంపిస్తాను. కానీ వాళ్ళు మాత్రం వచ్చిన డబ్బు మొత్తం మీ అమ్మానాన్నకు పంపిస్తున్నావంటూ గొడవ చేస్తారు. నన్ను మా వాళ్ళతో మాట్లాడనీయరు. పని నుండి ఇంటికి వచ్చిన వెంటనే బూతులు తిట్టడం మొదలుపెడతారు. అన్నం కూడా పెట్టరు. అందుకే నేను బయటే తిని తాగి వస్తాను. నేను తాగితేనే వాళ్ళకు సమాధానం చెప్పగలను. లేదంటే వాళ్ళతో మాట్లాడటం కష్టం. అందుకే తాగుతాను. ఒక సారి నా బట్టలు కూడా తీసి బయట పడేశారు. ఇక నేను వారితో కలిసి ఎలా ఉంటాను. అందుకే ఇంట్లో నుండి వెళ్ళిపోయాను. ఇప్పుడు మీ దగ్గరకు వచ్చి నేనే వాళ్ళను వదిలి వెళ్ళిపోయానని కంప్లెయింట్ ఇచ్చారు. మీరే మాకు న్యాయం చేయండి' అంటూ తన మాటలు ముగించాడు.

'బాగా తాగి వచ్చి గొడవ చేస్తుంటే ఇంట్లో నుండి వెళ్ళిపొమ్మన్నాను. అంతే దానికే వెళ్లిపోతే నేను నా పిల్లలతో ఎలా బతకాలి. అందుకే మీ దగ్గరకు వచ్చాను' అంది శిల్ప. దాంతో ఇద్దరినీ కూర్చోబెట్టి 'నిఖిల్ నువ్వు తాగకుండా మంచిగా ఉండాలి. అప్పుడు వాళ్ళు కూడా గొడవ చేయరు. అలాగే మీరిద్దరూ కలిసి డీ-అడిక్షన్ కేంద్రానికి వెళ్ళి ట్రీట్‌మెంట్ తీసుకోండి. నెమ్మదిగా తాగడం మానెయ్యాలి. తాగడం వల్లనే మీ మధ్య ఇన్ని సమస్యలు వస్తున్నాయి' అని చెప్పారు.

శిల్పతో 'నువ్వు కూడా భర్తగా అతనికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాలి. అతను ఈ అలవాటు నుండి బయట పడాలంటే నీ సహకారం చాలా అవసరం. అతన్ని రెచ్చగొట్టే మాటలు అనకుండా మంచితనంతో మార్చుకోండి. ఇంటికి వచ్చిన వెంటనే గొడవ పడడం, తిట్టడం, అన్నం పెట్టకుండా ఉండటం లాంటివి చేస్తే మీ మధ్య సమస్యలు మరింత ఎక్కువవుతాయి. పిల్లలకు తల్లిదండ్రులు ఇద్దరూ అవసరం. అప్పుడే వారి భవిష్యత్ బాగుంటుంది. మీ గొడవలతో వారి జీవితం నాశనం చేయొద్దు. మీ అమ్మ నీతో ఉండవచ్చు కానీ అతని తల్లిదండ్రులతో అతన్ని మాట్లాడనీయకపోవడం కరెక్ట్ కాదు. పైగా వాళ్ళు మీకు ఎంతో సహాయం చేస్తున్నారు. అలాంటి వాళ్ళను దూరం పెట్టడం మంచి పద్ధతి కాదు. అప్పుడప్పుడు పిల్లల్ని తీసుకొని ఊరికి వెళ్ళొస్తూ ఉండు' అని చెప్పారు.

చివరగా 'మీరిద్దరూ మారాలనుకుంటున్నారు. మంచిగా ఉండాలనుకుంటున్నారు. కాబట్టి ఇద్దరూ మేము చెప్పినట్టు వింటే మీ భవిష్యత్‌తో పాటు మీ పిల్లల భవిష్యత్ కూడా బాగుంటుంది' అని చెప్పాము. దానికి ఇద్దరూ ఒప్పుకున్నారు.

కొంత కాలం తర్వాత శిల్ప వచ్చి 'నిఖిల్ ఇప్పుడు తాగడం మానేశాడు. నన్నూ, పిల్లల్ని బాగా చూసుకుంటున్నాడు. మా పెద్దపాపను హాస్టల్లో చేర్పించాము. మేమిద్దరం ఉద్యోగాలు చేస్తున్నాం. మా అమ్మ పిల్లలను చూసుకుంటూ ఇంట్లోనే ఉంటుంది' అని సంతోషంగా చెప్పింది.

నిఖిల్ చికిత్స, కౌన్సిలింగ్ తీసుకుంటూ తాగుడు నుండి బయట పడ్డాడు. అలా అతను ఆ మత్తు నుండి బయట పడేందుకు రెండేండ్లు పట్టింది. కుటుంబం కూడా అతనికి ఎంతో సహకరించింది. నిఖిల్ కూడా ఈ వ్యసనం నుండి బయట పడాలని బలంగా కోరుకున్నాడు. ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యం అని నిరూపించాడు. అందరూ ఇలా తమ వ్యసనాల నుండి బయట పడాలని భావిస్తే కుటుంబాల్లో సమస్యలు చాలా వరకు తగ్గిపోతాయి.



నువ్వు కూడా భర్తగా అతనికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాలి. అతను ఈ అలవాటు నుండి బయట పడాలంటే నీ సహకారం చాలా అవసరం. అతన్ని రెచ్చగొట్టే మాటలు అనకుండా మంచితనంతో మార్చుకోండి. ఇంటికి వచ్చిన వెంటనే గొడవ పడడం, తిట్టడం, అన్నం పెట్టకుండా ఉండటం లాంటివి చేస్తే మీ మధ్య సమస్యలు మరింత ఎక్కువవుతాయి. పిల్లలకు తల్లిదండ్రులు ఇద్దరూ అవసరం. అప్పుడే వారి భవిష్యత్ బాగుంటుంది.

ఇవి ప్రాణాంతకం కావచ్చు..

ప్రతి స్త్రీ జీవితంలో గర్భం అనేది చాలా ముఖ్యమైన సమయం. ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. తల్లి, పుట్టబోయే బిడ్డ ఇద్దరి ఆరోగ్యం కోసం ఈ సమయంలో తల్లి శరీరంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు చెబుతున్నారు. అందుకోసం కొన్ని ఆంక్షలను పాటించాల్సి వస్తుంది. నడవడం, నిద్రపోవడం, తినడం, రోజువారీ అలవాట్లు, వీటన్నింటికీ ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ముఖ్యం. కాబట్టి, ఈ సమయంలో ఆరోగ్యంగా ఉండటానికి గర్భిణీ స్త్రీ చేయకూడని కొన్ని పనులు ఏంటంటే...

- గర్భధారణ సమయంలో ఉడికించని మాంసం, పొగబెట్టిన సీఫుడ్, పచ్చి గుడ్లు, మెత్తని జున్ను, పాశ్చరైజ్ చేయని పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి.
- కెఫిన్ తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలలో అధిక రక్తపోటు, తరచుగా మూత్రవిసర్జన, హృదయ స్పందన రేటు పెరుగుతుంది.
- మెడిసిన్ గర్భధారణ సమయంలో తీసుకుంటే పిండానికి హాని కలిగించే కొన్ని మందులు ఉన్నాయి. కాబట్టి ఏదైనా ఔషధం తీసుకునే ముందు తప్పకుండా మీ వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.
- పెయింట్లలో పెద్ద మొత్తంలో విష రసాయనాలు, హానికరమైన ద్రావకాలు ఉంటాయి, ఇవి గర్భిణుల ఆరోగ్యానికి అత్యంత హానికరం, పిండానికి హాని కలిగిస్తాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండాలి



- గర్భధారణ సమయంలో అసౌకర్యంగా అనిపించే బూట్లు ధరించవద్దు. అది సురక్షితం కాదు. ముఖ్యంగా హీల్స్ చెప్పులు వాడకపోవడమే ఉత్తమం. ఇవి శరీరంలోని నరాల మీద ఒత్తిగిడి పెంచి సమస్యలకు దారితీస్తాయి.
- ధూమపానం, మద్యం సేవించడం వంటి హానికరమైన అలవాట్లు తల్లి, పిండానికి చాలా హాని కలిగిస్తాయి. నిరంతర ధూమపానం గర్భస్రావం, అకాల ప్రసవం, ఇతర సమస్యలకు కూడా దారితీస్తుంది.
- ఎక్కువసేపు నిలబడటం లేదా కూర్చోవడం గర్భిణులకు పాదాల వాపు, సిర సమస్యలకు కారణమవుతుంది. కూర్చోవడంలో సమస్య ఉంటే, ఎప్పటికప్పుడు కాస్త విరామం తీసుకుంటూ ఉండాలి. అదే పనిగా కూర్చుని ఉండకూడదు. కూర్చున్నపుడు కూడా మధ్య మధ్యలో పాదాలను కదిలిస్తూ ఉండాలి. కదలిక లేకుండా అలాగే ఉంచేయ కూడదు.

కురులకు మేలు

ఆహారపు అలవాట్లలో తేడా నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం కారణంగా జుట్టు రాలిపోవడం సహజం. అలాగే రసాయనాలు కలిపిన షాంపులు వాడటం ద్వారా కేశాలకు ముప్పు తప్పదు. అయితే ఆలూ రసంతో కేశాలను సంరక్షించుకోవచ్చునని అంటున్నారు నిపుణులు.

- కేశాల సంరక్షణకు ఇది మెరుగ్గా పనిచేస్తుంది. ఇందులోని పోషకాలు జుట్టు పెరుగుదలకు తోడ్పడతాయి. ఆలూ రసాన్ని మాడుకు పట్టించి మసాజ్ చేయడం ద్వారా జుట్టు పెరుగుతుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.



- ఆలూ రసాన్ని, నిమ్మరసాన్ని చేర్చి మాడుకు రాస్తే జుట్టు వత్తుగా పెరుగుతుంది. మాడుపై తేమ నిలుస్తుంది. - నిమ్మరసం, ఆలూ రసాన్ని సమానంగా తీసుకుని మాడుకు రాస్తే జుట్టు రాలే సమస్యంటూ వుండదు.
- ఆలూ రసాన్ని 15 నిమిషాల పాటు మాడుకు పట్టించి మసాజ్ చేస్తే రక్తప్రసరణ మెరుగవుతుంది.
- ఆలును శుభ్రం చేసుకుని తురుముకోవాలి. తర్వాత ఆ తురుమును మిక్సీలో రుబ్బుకుని వడగట్టుకోవాలి. ఆ జ్యూస్‌కు మాడుకు పట్టిస్తే జుట్టుకు మంచిది.

సావు తెచ్చిన సంత

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన డీసీఎం ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాలకు చెల్లాచెదురుగా పడిపోయాయి. అదే సమయంలో ఆటో బైక్‌పై పడటంతో.. పలువురికి గాయాలయ్యాయి. మృతులు మేడిగడ్డ తండా, నందారం, బీబీనగర్ తండావాసులుగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతదేహాలను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మేరకు కేసు దర్యాప్తులో ఉంది. ఈ ఘటనతో 44వ జాతీయ రహదారిపై ఇరువైపులా భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కాగా మృతుల బంధువులు, స్థానికులు జాతీయ రహదారిపై ధర్నా చేశారు. సంత జరిగే రోజు ట్రాఫిక్ నిర్వహణ సరిగా చేయలేదంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన డీసీఎంకు నిప్పు పెట్టారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

ఎమ్మెల్యే దిగ్భ్రాంతి..

బాలానగర్ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం విషయం తెలిసి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులకు సూచించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా అదానీ

(మొదటిపేజీ తరువాయి)

డాలర్లు (దాదాపు రూ.64వేల కోట్లు) పెరిగి 97.6 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ.8.10 లక్షల కోట్లు)చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేష్ అంబానీ సంపద విలువ 97 బిలియన్లు(దాదాపు రూ.8 లక్షల కోట్లు)గా నమోదయ్యింది. అదానీ కంపెనీలు కృత్రిమ విలువకు పాల్పడుతున్నాయని.. అనేక ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నాయని 2023 జనవరిలో హిండన్‌బర్గ్ రిపోర్టు చేయడంతో అదానీ కంపెనీల షేర్లు అమాంతం పడిపోయాయి. గతేడాదిలో స్టాక్ మార్కెట్‌లో ఆయన కంపెనీలు దాదాపు 150 బిలియన్ల డాలర్ల (దాదాపు రూ.12 లక్షల కోట్లు)మార్కెట్‌ను ఆయన కోల్పోయాయి. దీంతో బిలియనీర్ల జాబితాలో స్థానం అమాంతం పడిపోయింది.అదానీ గ్రూపునపై వచ్చిన ఆరోపణలకు ఆధారాలు లేవని సెబీ తన దర్యాప్తులో పేర్కొనడం.. సుప్రీంకోర్టు కూడా అదే తరహాలో స్పందించడంతో తిరిగి అదానీ కంపెనీల స్టాక్స్‌కు మద్దతు లభించింది. విచారణను ప్రత్యేక దర్యాప్తు బందం (సిట్) లేదా సిబిఐకి బదిలీ చేయడానికి సుప్రీం నిరాకరించింది. కాగా.. పెండింగ్‌లో ఉన్న రెండు కేసులను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని సెబీకి సూచించింది. దీంతో అదానీ గ్రూప్ షేర్లు రెండు రోజులుగా పరుగులు పెట్టాయి. అంతర్జాతీయంగా గౌతం అదానీ 12వ స్థానంలో నిలువగా.. ముకేష్ అంబానీ 13వ స్థానంలో ఉన్నారు.

అమెరికాలో 4 రోజుల్లో 400 మరణాలు

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల కాల్పుల ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి ప్రాణాలు బలిగొంటున్నారు. మరోవైపు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులే కాల్పులకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టిన తొలి నాలుగు రోజుల్లోనే దేశ వ్యాప్తంగా 400 మంది తూటాలకు బలైనట్లు రికార్డులు చెబుతున్నాయి. దీనిపై అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తీవ్రంగా స్పందించారు. వాటిని ఎలా అణచివేయాలో తెలుసన్నారు. దేశ వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించడంతోపాటు, గతంలో అమలు చేసిన ఆయుధ నిషేధాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు. దేశ వ్యాప్తంగా దీనిని అమలు చేసేందుకు, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉండాలన్నారు.

అయోవా రాష్ట్రంలోని పెర్రీ హై స్కూల్‌లో గురువారం 17 ఏళ్ల విద్యార్థి తరగతి గదిలోనే కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా స్కూల్ ప్రిన్సిపల్‌తో సహా ఐదుగురికి తీవ్రంగా గాయాలయ్యాయి. అప్రమత్తమైన అక్కడి సిబ్బంది బాలుడిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో తరగతి గది భీతావహంగా మారింది.

మద్రాసు హైకోర్టు నిర్ణయం సరైనదే !

న్యూఢిల్లీ : ఎలాంటి శాఖ కేటాయించకుండా మంత్రిగా వి.సెంథిల్ బాలాజీని కొనసాగించడంపై నిర్ణయించుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌దేనంటూ ఈ విషయంపై తాను ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా, బంతిని ముఖ్యమంత్రి కోర్టులోకే నెడుతూ మద్రాసు హైకోర్టు తీసుకున్న వైఖరి సరైనదేనని సుప్రీంకోర్టు శుక్రవారం పేర్కొంది. ఉద్యోగం కోసం ముడుపులు కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసు మంత్రి సెంథిల్ బాలాజీపై నమోదైంది. "ఆదేశాలు సరైనవే.. మద్రాసు హైకోర్టు తీసుకున్న నిర్ణయంతో మేం ఏకీభవిస్తున్నాం. ఎలాంటి జోక్యం అవసరం లేదు. పిటిషన్ డిస్మిస్ చేయబడింది." అని బెంచ్‌కు నేతృత్వం వహిస్తున్న జస్టిస్ ఎఎస్ ఓఖా పిటిషనర్ ఎం.ఎల్ రవిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

సెంథిల్ బాలాజీని ప్రభుత్వంలో కొనసాగించేందుకు గల అవకాశాలపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రిని హైకోర్టు కోరింది. "పోర్టుఫోలియో లేకుండా ఒక మంత్రిని ప్రభుత్వంలో కొనసాగించడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే... రాజకీయ ఒత్తిళ్ళు అనేవి ప్రజల నైతికత, సుపరిపాలన లేదా స్వచ్ఛమైన పాలన, రాజ్యాంగ నైతికత ప్రమాణాల కన్నా ఎక్కువేమీ కాదు." అని వ్యాఖ్యానించింది. మంత్రిని ఏకపక్షంగా డిస్మిస్ చేసే విచక్షణాధికారం గవర్నర్‌కి లేదని హైకోర్టు చేసిన వ్యాఖ్యలతో జస్టిస్ ఓఖా కూడా ఏకీభవించారు. ఒక మంత్రికి సంబంధించి తాను సంతృప్తి చెందడం లేదని గవర్నర్ భావించినట్లైతే, ముందుగా ముఖ్యమంత్రిని సంప్రదించాకే తన విచక్షణాధికారాలను ఉపయోగించుకోవాలి. అంతేకానీ ఏకపక్షంగా చేయరాదు. ప్రస్తుత కేసులో, ముఖ్యమంత్రి సమ్మతిని తీసుకునే ప్రయత్నం గవర్నర్ ఎన్నడూ చేయలేదు" అని మద్రాసు హైకోర్టు తన సెప్టెంబరు 5 నాటి ఉత్తర్వుల్లో పేర్కొంది.

తొలుత సెంథిల్ బాలాజీని విద్యుత్, ఎక్సైజ్ శాఖ మంత్రిగా తొలగిస్తూ తక్షణమే అమల్లోకి వచ్చేలా గతేడాది జూన్ 29న ఆదేశాలు జారీ చేసిన గవర్నర్ కొద్ది గంటల వ్యవధిలోనే మొదట జారీ చేసిన ఆదేశాలను నిలుపు చేస్తూ రెండోసారి ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాలను రవి సవాలు చేశారు. మంత్రి తొలగింపును నిలుపుచేస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, రాజ్యాంగాన్ని తీవ్రంగా ఉల్లంఘించడమేనని రవి పేర్కొన్నారు. "గవర్నర్‌గా బాధ్యతలు నిర్వరిస్తున్న ఆయన తన ఆదేశాలను వెనక్కి తీసుకోలేరు. మంత్రిని తొలగించాలంటూ ఆదేశించడానికి బదులుగా హైకోర్టు కేవలం మంత్రి విషయంలో నిర్ణయం తీసుకోవాలంటూ మాత్రమే ముఖ్యమంత్రికి సూచించింది." అని పిటిషనర్ తన పిటిషన్‌లో వాదించారు. సెంథిల్ బాలాజీ శాఖలను ఆర్థిక మంత్రి తంగమ్ తెన్నరసుకి బదలాయిస్తూ, బాలాజీని పోర్టుఫోలియో లేని మంత్రిగా కొనసాగించాలని కోరుతూ ముఖ్యమంత్రి, గవర్నర్‌కు గతేడాది జూన్ 16న లేఖ రాయడంతో ఈ ప్రహసనం ఆరంభమైంది. అదే రోజు గవర్నర్ తెన్నరసుకి శాఖలను బదలాయించారు. కానీ సెంథిల్ బాలాజీ క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కొంటున్నందున మంత్రిగా కొనసాగించడాన్ని వ్యతిరేకించారు. అదే రోజు సెంథిల్ బాలాజీ శాఖలు వేరే వారికి కేటాయించబడ్డాయని, ఆయన ఎలాంటి పోర్టుఫోలియో లేకుండా మంత్రిగా కొనసాగుతారంటూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన జారీ చేసింది. దీంతో గవర్నర్ జూన్ 29న మంత్రి బాలాజీని తొలగిస్తూ తొలుత ఆదేశాలు జారీ చేయడం, ఆ వెంటనే వాటిని నిలుపుచేస్తూ రెండోసారి ఆదేశాలు జారీ చేయడం జరిగాయి.

మణిపూర్ హింసపై సీపీఐ(ఎం) అఫిడవిట్

న్యూఢిల్లీ : మణిపూర్‌లో మైతీ-కుకీ ఘర్షణలను కట్టడి చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం, ఇంటెలిజెన్స్ విభాగం వైఫల్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, సీపీఐ(ఎం) మణిపూర్ రాష్ట్ర కమిటీ మణిపూర్ హింసపై విచారణా కమిషన్‌కు ఒక అఫిడవిట్‌ను అందచేసింది. ఇండో-మయన్మార్ సరిహద్దుకు ప్రభుత్వం కంచె వేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసింది. ఇంఫాల్ వెస్ట్ జిల్లా మేజిస్ట్రేట్ ద్వారా సీపీఐ(ఎం) మణిపూర్ కార్యదర్శి కామ్రేడ్ క్షేత్రిమయుమ్ శాంటా 37పేజీల ఈ అఫిడవిట్‌ను అందచేశారు. సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి విచారణా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం మణిపూర్ ప్రెస్ క్లబ్‌లో మీడియానుద్దేశించి క్షేత్రిమయుమ్ శాంటా మాట్లాడారు. మణిపూర్ హింసకు సంబంధించిన సంఘటనల సమాహారం, ఘర్షణకు గల కారణాలు, ఈ హింసకు బాధ్యులుగా ఎవరిని నిర్ధారించాలి అనే విషయాలను అఫిడవిట్‌లో పంచుకున్నట్టు తెలిపారు. శాంతి భద్రతలను అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిన కారణంగా ప్రజలు పడిన ఇబ్బందులను సీపీఐ(ఎం) ప్రముఖంగా ప్రస్తావించినట్టు శాంటా పేర్కొన్నారు. హింసను నియంత్రించడంలో ప్రభుత్వ యంత్రాంగం, ఇంటెలిజెన్స్ విఫలమయ్యాయన్న విషయాన్ని ముఖ్యమంత్రే స్వయంగా అంగీకరించారని శాంటా గుర్తు చేశారు. మణిపూర్ హింసపై వచ్చిన అనేక వార్తా కథనాలను కూడా అఫిడవిట్‌తో పాటూ అందచేసినట్టు తెలిపారు. వేలాదిమంది ప్రజలు నిర్వాసితులు కావడం, గ్రామాలపై దాడులు, 200మందికి పైగా మరణాలు, సున్నితమైన ప్రాంతాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఇలా అన్నింటికీ సంబంధించిన వార్తలను అందచేసినట్టు తెలిపారు.

లైలాంగ్ విషాదం నేపథ్యంలో మణిపూర్ లోయలో ఏఎఫ్ఎస్‌పీఏను తిరిగి విధించాలంటూ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ మాట్లాడడం చూస్తుంటే అది బెదిరింపుగా వుందని, ఖండించదగ్గ అంశమని శాంటా పేర్కొన్నారు. ప్రభుత్వం గనుక ముందస్తు చర్యలు తీసుకుని వుంటే అసలు మణిపూర్‌లో హింస చోటు చేసుకుని వుండేది కాదని అన్నారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సీఎం వ్యాఖ్యలకు 10 ప్రతిపక్ష పార్టీల ఖండన

రాష్ట్రంలో సాయుధ బలగాల ప్రత్యేకాధికారాల చట్టాన్ని (ఎఎఫ్ఎస్‌పిఎ) తిరిగి విధించాలంటూ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను పది ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. కాంగ్రెస్, ఆప్, ఏఐటీసీ, ఏఐఎఫ్‌బీ, ఎస్ఎస్(యూబీటీ), సీపీఐ, సీపీఐ(ఎం), ఆర్ఎస్‌పీ, ఎన్‌సీపీ, జేడీ(యూ)లు ఈ మేరకు ఒక ప్రకటన చేశాయి.


అరేబియా సముద్రంలో మరో నౌక హైజాక్‌కు యత్నం

న్యూఢిల్లీ : అరేబియా సముద్రంలో లైబీరియన్ జెండాతో కూడిన ఓడను హైజాక్ చేసేందుకు ప్రయత్నం జరిగిందన్న సమాచారం అందగానే భారత నావికాదళం సత్వరమే స్పందించింది. 15 మంది భారతీయులతో సహా 21మంది సిబ్బందిని ఆ నౌక నుంచి సురక్షితంగా తరలించింది. ఈ మేరకు శుక్రవారం భారత నావికాదళం ఒక ప్రకటన జారీ చేసింది. హైజాక్ సమాచారం అందగానే ఐఎన్ఎస్ చెన్నైను దారి మళ్ళించి ఆ ప్రాంతంలో మొహరించామని, సముద్ర జలాల గస్తీ విమానం శుక్రవారం ఉదయం ఆ నౌకలోని పరిస్థితులను పర్యవేక్షించిందనీ, నౌకలోని సిబ్బందితో కాంటాక్ట్‌ను ఏర్పరచుకుందని తెలిపింది. తర్వాత తమ మారిటైమ్ కమాండోలు ఆ నౌకను అడ్డగించి అందరినీ రక్షించారని తెలిపింది. ప్రస్తుతం సిబ్బంది అంతా సురక్షితంగానే వున్నారని పేర్కొంది. భారత నావికాదళం సమర్ధవంతంగా కలగచేసుకోవడంతో హైజాక్ యత్నాన్ని వారు విరమించారని నేవీ ప్రకటన తెలిపింది.

తిరిగి లైబీరియన్ నౌకలో విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించి, ప్రయాణం సాగేలా ఐఎన్ఎస్ చెన్నై చర్యలు తీసుకుంటోందని ఆ ప్రకటన తెలిపింది. గురువారం సాయంత్రం గుర్తు తెలియని ఐదారుగురు సాయుధులు నౌకలోకి ఎక్కారంటూ లైబీరియన్ నౌక, యుకె మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌కు సందేశం పంపిందని భారత నేవీ అంతకముందు ఒక ప్రకటనలో తెలిపింది. ఐఎన్ఎస్ చెన్నై అవసరమైన సాయాన్ని అందించడానికి నౌకకు సమీపంగా వెళుతోందని తెలిపింది. మొత్తంగా పరిస్థితి అంతా బాగానే వుందని, ఇతర సంస్థలు, బహుళ జాతి బలగాల సమన్వయంతో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు నేవీ తెలిపింది. ఈ నౌకలో భారతీయ సిబ్బంది కూడా వున్నారు. ప్రస్తుతం వీరందరూ నౌకలోని స్ట్రాంగ్ రూమ్‌లో కూర్చుని వున్నారు. వారితో కమ్యూనికేషన్ వుందని చెప్పారు. ఈ ప్రాంతంలో ఇది రెండో హైజాకింగ్ సంఘటన. గత నెల్లో మాల్టా వెళుతున్న నౌకను కూడా సోమాలియా సముద్ర దొంగలు ఇలాగే హైజాక్ చేశారు. ఈ సంఘటనల నేపథ్యంలో భారత నావికాదళం సెంట్రల్, ఉత్తర అరేబియా సముద్ర జలాల్లో సముద్ర జలాల గస్తీని పెంచింది. బలగాల సంఖ్యను కూడా పెంచింది.

మళ్లీ కరోనా విజృంభణ

(మొదటిపేజీ తరువాయి)



మృతి చెందినట్టు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో 4,423 యాక్టివ్ కేసులున్నాయి. కాగా, దేశవ్యాప్తంగా కేరళలో 1,249, కర్నాటక 1,240, మహారాష్ట్ర 914, తమిళనాడు 190, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ 128 చొప్పున యాక్టివ్ కేసులు నమోదయ్యాయి.

విభేదాలు..దుర్భాషలు...

(మొదటిపేజీ తరువాయి)

అసహనాన్ని, అసంతృప్తిని వ్యక్తం చేశారు. 'ఇంకెంత కాలం తప్పులను దాస్తారు.. మా నోళ్లకు తాళాలెందుకు వేస్తున్నారు... ఇలా అయితే అంతా మీరే చూసుకోండి...' అంటూ ఆయన అక్కడి నుంచి విసురుగా వెళ్లిపోవటం గమనార్హం. సన్నాహక సమావేశంలో మాజీ స్పీకర్లు మదుసూదనాచారి, పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డితోపాటు చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీలు పాల్గొన్నారు.

నేడు 'పెద్దపల్లి'పై సమీక్ష...

శనివారం పెద్దపల్లి ఎంపీ స్థానంపై సమీక్ష నిర్వహించనున్నారు. ఎంపీ వెంకటేశ్ నేతగానితోపాటు ఆ నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఈ సన్నాహక సమావేశానికి హాజరుకానున్నారు. కాగా శుక్రవారం నాటి సమీక్షకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కాలేదు. అలసటతోపాటు జ్వరంతో బాధపడుతుండటం వల్లే ఆయన రాలేదని పార్టీ వర్గాలు తెలిపాయి.

సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు

(మొదటిపేజీ తరువాయి)

పండుగకు ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి చార్జీల పెంపు ఉండదని తెలిపారు. సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం అమల్లో ఉంటుందన్నారు. మహిళలు విధిగా జీరో టికెట్లు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో టీఎస్ఆర్టీసీ సీఓఓ డాక్టర్ రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కష్ణకాంత్, వెంకటేశ్వర్లు, సీటీఎం(ఆపరేషన్స్) జీవన్‌ప్రసాద్, సీఎంఈ రఘునాథ్‌రావు, సీపీఎం ఉషాదేవి, సీటీఎం (కమర్షియల్) సుదర్శన్, సీఈఐటీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ సెలెక్టెడ్ లంచ్

(మొదటిపేజీ తరువాయి)

2022 మధ్య భారత్‌లో క్రైస్తవులపై దాడులు నాలుగు రెట్లు పెరిగాయి. అనేక సందర్భాల్లో పోలీసులు నేరస్థులపై కాకుండా హింసకు గురైన వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తారని యునైటెడ్ క్రిస్టియన్ ఫోరమ్‌కి చెందిన మైఖేల్ తెలిపారు. "ప్రధానిగా ఎవరికైనా రిసెప్షన్‌ను నిర్వహించడం కచ్చితంగా ఆయన హక్కులో ఉన్నప్పటికీ.. ఆయన క్రైస్తవులపై ఒక్క దాడినీ ఖండించనప్పుడు సహజంగానే ఈ రిసెప్షన్ ఉద్దేశాన్ని ప్రశ్నిస్తారు. ఆయన ఏసుక్రీస్తును ప్రశంసిస్తూ, క్రైస్తవ సమాజం సేవల గురించి అనర్గళంగా మాట్లాడుతున్నప్పటికీ, ఈ రోజు దేశంలోని క్రైస్తవుల పరిస్థితిపై ఆయన పశ్చాత్తాపం చెందటం కానీ, సానుభూతిని పంచుకోవటం కానీ చేయలేదు" అని సదరు ప్రకటన పేర్కొన్నది. క్రిస్మస్ రిసెప్షన్‌కు ఆహ్వానించబడినవారు ఎంపిక చేసిన క్రైస్తవుల సమూహమని స్పష్టం చేసింది. ప్రధాని నుంచి ఆహ్వానం వచ్చినప్పుడు, మణిపూర్, ఇతర ప్రాంతాలలో క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని వారు ఆ ఆహ్వానాన్ని మర్యాదపూర్వకంగా తిరస్కరించడానికి ఇక్కడ ఒక అవకాశం ఉన్నదని వివరించింది.

రాహుల్ ద్వి శతకం

తిలక్ వర్మ అజేయ సెంచరీ నాగాలాండ్‌తో రంజీ పోరు



సోవిమా (నాగాలాండ్)

పసికూన నాగాలాండ్‌పై హైదరాబాద్ పంజా విసిరింది. రాహుల్ సింగ్ (214, 157 బంతుల్లో 23 ఫోర్లు, 9 సిక్స్‌లు) డబుల్ సెంచరీతో దుమ్మురేపగా, కెప్టెన్ తిలక్ వర్మ (100 నాటౌట్, 112 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ శతకంతో చెలరేగాడు. రాహుల్, తిలక్‌లకు ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (80, 109 బంతుల్లో 12 ఫోర్లు) జత కలవటంతో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో తొలి మ్యాచ్‌లో నాగాలాండ్‌పై తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన హైదరాబాద్ 76.4 ఓవర్లలో 474/5 పరుగులకు డిక్లేరేషన్ ప్రకటించింది. చందన్ సహని (23), ప్రజ్ఞయ్ రెడ్డి (19), రవితేజ (21 నాటౌట్) రాణించారు. తొలి రోజు చివరి సెషన్లో బ్యాటింగ్‌కు వచ్చిన నాగాలాండ్ 439 పరుగుల వెనుకంజలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో 11 ఓవర్లలో 35/1తో పోరాడుతోంది.

సఫారీ టూర్ సక్సెస్!

● మూడు ఫార్మాట్లలో భారత్ అజేయం ● సవాల్ దీటుగా ఎదుర్కొన్న రోహిత్‌సేన



ఆసియా జట్లను ఎప్పుడూ పరీక్షించే, సవాల్ విసిరే విదేశీ పర్యటనలు దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా. ఆసీస్, కివీస్ సహా ఇంగ్లాండ్ గడ్డపై భారత్ టెస్టు సిరీస్ విజయాలు సాధించింది. 32 ఏండ్లుగా అందని ద్రాక్షగా కొనసాగుతుంది సఫారీపై టెస్టు సిరీస్ విజయం. రోహిత్‌సేన ఈ ప్రయత్నంలో సిరీస్ సాధించలేదు. కానీ సఫారీ పర్యటనలో అజేయ రికార్డుతో అదరగొట్టింది. వన్డే, టీ20, టెస్టు ఫార్మాట్లలో ఏ సిరీస్‌లోనూ భారత్ ఓడలేదు. టీ20, టెస్టు సిరీస్‌లు సమం కాగా.. వన్డే సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. వైట్, రెడ్ బాల్ ఫార్మాట్లలో రోహిత్‌సేన అదరగొట్టగా.. టీమ్ ఇండియా సఫారీ పర్యటన విజయవంతంగా ముగిసింది.

నవతెలంగాణ క్రీడావిభాగం



దక్షిణాఫ్రికా పర్యటనలో టెస్టు సిరీస్ విజయం భారత్‌కు కలగానే కొనసాగుతుంది. గతంలో ఎం.ఎస్ ధోని ఇక్కడ టెస్టు సిరీస్‌ను సమం చేసుకుని ఉత్తమ ఫలితాన్ని అందుకున్నాడు. ఇప్పుడు రోహిత్ శర్మ సైతం టెస్టు సిరీస్‌ను డ్రా చేసి దిగ్గజ సారథి సరసన నిలిచాడు. సఫారీ పర్యటనలో టెస్టు సిరీస్ కోల్పోని భారత కెప్టెన్లుగా ధోని, రోహిత్ నిలిచారు. 2023 ప్రపంచకప్ బాధ నుంచి కోలుకుంటూ దక్షిణాఫ్రికాలో అడుగుపెట్టిన భారత్.. అంచనాలను అందుకుంది. మూడు ఫార్మాట్లలో మెప్పించింది. సవాల్‌తో కూడిన పరిస్థితుల్లో ఎదురొడ్డి నిలిచింది. పరాజయానికి సాకులు వెతికే పని చేయకుండా, ప్రతి సవాల్ సంధించేందుకు మార్గాలు అన్వేషించింది. కెప్టెన్ రోహిత్, కోచ్ ద్రవిడ్ ద్వయం ఈ అంశంలో విజయవంతం అయ్యారు. 2023-24 దక్షిణాఫ్రికా పర్యటనను భారత్ అత్యంత విజయవంతంగా ముగించింది. మూడు మ్యాచుల టీ20 సిరీస్ 1-1తో సమం, మూడు మ్యాచుల వన్డే సిరీస్ 2-1తో భారత్ కైవసం అయ్యాయి. గాంధీ-మండేలా టెస్టు సిరీస్‌ను ఇరు జట్లు పంచుకున్నాయి.

అసమానం : ఆధునిక క్రికెట్‌లో విదేశీ టెస్టు విజయాలు అనగానే రిషబ్ పంత్ గుర్తొస్తాడు. ఇటీవల భారత్ అందుకున్న అద్వితీయ విజయాల్లో అతడి పాత్ర మరువలేనిది. సఫారీ పర్యటనకు గేమ్ చేంజర్ రిషబ్ పంత్ లేకుండానే వెళ్లింది భారత్. సీనియర్ పేసర్ మహ్మద్ షమి సైతం గాయంతో దూరమయ్యాడు. బ్యాట్‌తో మ్యాచ్ గమనాన్ని వేగంగా మార్చగల దీరుడు పంత్, పదునైన పేస్, స్వింగ్‌తో రెండో ఇన్నింగ్స్‌లో ప్రభావం చూపే షమి దూరం కావటం టెస్టు జట్టుపై ప్రతికూల ప్రభావం చూపించింది. కెఎల్ రాహుల్ సెంచూరియన్ టెస్టులో వరుసగా రెండోసారి శతకంతో మెరిసినా.. రెండో సారి బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ 131 పరుగులకే కుప్పకూలింది. రోహిత్, విరాట్, గిల్ వంటి నాణ్యమైన బ్యాటర్లతో కూడిన లైనప్ పేకమేడలా కూలింది. ఇటువంటి కఠిన పరిస్థితుల్లో గతంలో పంత్ జట్టును ఆదుకున్నాడు. బుమ్రా, సిరాజ్‌కు మూడో పేసర్ మద్దతు లేకపోవటం సెంచూరియన్‌లో భారత్‌కు కోలుకోలేని దెబ్బతీసింది. ఈ రెండు సమస్యలను భారత్ కేప్‌టౌన్‌లో అధిగమించింది. తొలుత బంతితో మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరుగగా.. ఆ తర్వాత జశ్‌ప్రీత్ బుమ్రా సైతం ఆరు వికెట్ల ప్రదర్శన పునరావృతం చేశాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే పేసర్లు భీకర స్థాయిలో చెలరేగిన టెస్టులో టీమ్ ఇండియా పైచేయి సాధించింది. ఊరించే ఛేదనలోనూ రోహిత్‌సేన మార్క్ చూపించింది. ఐదు సెషన్లలో ముగిసిన కేప్‌టౌన్‌లో భారత్ అసమాన విజయం సాధించింది. 2021 గబ్బా టెస్టు విజయంతో కేప్‌టౌన్ గెలుపును పోల్చవచ్చు.

టెస్టు జట్టుకు ఇద్దరు ప్రతిభావంతులైన క్రికెటర్లు సైతం దొరికారు. బ్యాటింగ్ విభాగంలో యశస్వి జైస్వాల్, బౌలింగ్ విభాగంలో ముకేశ్ కుమార్ ఆకట్టుకున్నారు. సెంచూరియన్ టెస్టులో సిరాజ్, బుమ్రాలకు ఛేంజ్ ఓవర్ బౌలర్‌గా ప్రసిద్ కృష్ణ విఫలమయ్యాడు. కానీ కేప్‌టౌన్‌లో బుమ్రా, సిరాజ్ బ్యాటర్లపై ఉంచిన ఒత్తిడిని ముకేశ్ రెట్టింపు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో సఫారీ టాప్ ఆర్డర్‌ను కంగారు పెట్టిన ముకేశ్ భారత్‌కు నాల్గో పేస్ ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు గట్టి అడుగు వేశాడు. వీరేందర్ సెహ్వాగ్ తర్వాత ఆ స్థాయిలో ఓపెనర్‌గా ప్రభావం చూపిన బ్యాటర్ కనిపించడు. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఆ స్థానం భర్తీ చేయగలడనే నమ్మకం ఏర్పడింది.



సెంచూరియన్ సహా కేప్‌టౌన్ తొలి ఇన్నింగ్స్‌లో నిరాశపరిచినా.. కీలక నాల్గో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ కదం తొక్కాడు. తొలి ఇన్నింగ్స్‌లో 0 సున్నా పరుగులకే 6 వికెట్లు చేజార్చుకున్న ఒత్తిడి వెంటాడుతుండగా.. స్వల్ప లక్ష్యాన్ని ఎదురుదాడి వ్యూహంతో కరగదీశాడు. రానున్న స్వదేశీ, విదేశీ టెస్టులకు యశస్వి జైస్వాల్, ముకేశ్ కుమార్‌లు భారత్‌కు కీలక పాత్ర పోషించనున్నారు.

సవాల్‌కు సై : దక్షిణాఫ్రికాలో భారత పర్యటన పిచ్ స్వభావంపై ఆసక్తికర చర్చకు తెరతీసింది. భారత్, దక్షిణాఫ్రికా తొలి టెస్టు ఏడు సెషన్లలో, రెండో టెస్టు ఐదు సెషన్లలోనే ముగిసింది. ఓవరాల్‌గా టెస్టు సిరీస్ 12 సెషన్లలో సమాప్తమైంది. ఓ టెస్టు మ్యాచ్‌లో 15 సెషన్లు ఉంటాయి. ఓవరాల్ సిరీస్‌లో సైతం అన్ని సెషన్ల ఆట అవసరం పడలేదు. అయినా, ఇంగ్లీశ్ మీడియా నుంచి ఎటువంటి విమర్శలు వినిపించటం లేదు. భారత్‌లో స్పిన్ మాయలో మూడు రోజుల్లో టెస్టు ముగిస్తే.. పిచ్‌పై గోల చేసే మీడియా, మాజీ క్రికెటర్లు.. సఫారీ పిచ్‌లపై పెదవి విప్పలేదు. ఇదే సమయంలో భారత క్రికెట్ వివేకంతో వ్యవహరించింది. సఫారీ టెస్టు పిచ్‌లపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ స్వయంగా.. ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా సిద్ధం చేసిన పిచ్‌ను ఓ సవాల్‌గా స్వీకరిస్తామని ప్రకటించాడు. తొలి బంతి నుంచే పేస్, స్వింగ్‌కు అనుకూలించగా అభ్యంతరం లేనప్పుడు.. స్పిన్ అంశంలోనూ ఉండకూడదని విమర్శకులకు గట్టిగానే చెప్పాడు. సెంచూరియన్‌లో డీన్ ఎల్గర్, కెఎల్ రాహుల్.. కేప్‌టౌన్‌లో ఎడెన్ మార్‌క్రామ్ శతకాలు సాధించినప్పుడు.. ఇంకా పిచ్‌పై గోల చేయటం ఏంటని సైతం రోహిత్ అన్నాడు. ప్రపంచ టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఐదు సెషన్లలో, 107 ఓవర్లలో ముగిసిన టెస్టు మ్యాచ్ కేప్‌టౌన్ ఒక్కటే. అయినా, భారత క్రికెట్ ఈ సవాల్‌ను క్రీడాస్ఫూర్తితో స్వీకరించింది. సఫారీ కంచుకోట కేప్‌టౌన్‌ను బద్దలు కొట్టింది. అజేయంగా దక్షిణాఫ్రికా పర్యటన నుంచి స్వదేశానికి పయనం కానుంది.

ఇక ఇంగ్లాండ్ 'పరీక్ష' : సఫారీ పర్యటన విజయవంతం చేసుకున్న టీమ్ ఇండియా ఇక స్వదేశంలో మరో కఠిన సవాల్‌కు సిద్ధం కావాల్సి ఉంది. జనవరి 25 నుంచి ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచుల టెస్టు సిరీస్ ఆడనుంది. హైదరాబాద్‌లో భారత్, ఇంగ్లాండ్ టెస్టు జరుగనుంది. చివరి టెస్టుకు ధర్మశాల ఆతిథ్యం ఇవ్వనుంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో రెండు సార్లు ఫైనల్స్‌కు చేరుకున్న టీమ్ ఇండియా.. ముచ్చటగా మూడోసారి ఫైనల్ బెర్త్ రేసులో ముందుంది. సొంతగడ్డపై ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల్లోనూ భారత్ విజయం సాధిస్తే.. ఐసీసీ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో టీమ్ ఇండియా అగ్రస్థానం మరింత పదిలం అవనుంది. సఫారీ సక్సెస్‌లో ఉన్న భారత్.. సొంతగడ్డపై ఇంగ్లాండ్ 'టెస్టు'కు సై అంటోంది.

జూన్ 9న భారత్, పాక్ ఢీ



న్యూయార్క్‌లో దాయాదుల సమరం ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ షెడ్యూల్



న్యూఢిల్లీ : అంచనాలు నిజమయ్యాయి. అభిమానులు ఊహించినదే ఐసీసీ చేసింది!. దాయాది జట్లు భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో చోటు చేసుకున్నాయి. భారత్, పాకిస్థాన్ పొట్టి ప్రపంచకప్‌లో జూన్ 9న న్యూయార్క్ వేదికగా తలపడనున్నాయి. ఈ మేరకు 2024 టీ20 ప్రపంచకప్ షెడ్యూల్‌ను ఐసీసీ శుక్రవారం విడుదల చేసింది. 20 జట్లు పోటీపడుతున్న మెగా ఈవెంట్ జూన్ 1న ఆరంభ మ్యాచ్‌తో మొదలై, జూన్ 29న బార్బడోస్‌లో ఫైనల్స్‌తో ముగియనుంది. 2024 టీ20 ప్రపంచకప్‌కు వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. టీ20 ప్రపంచకప్‌లో 20 జట్లు పోటీపడుతుండగా, తొమ్మిది వేదికల్లో 55 మ్యాచులు జరుగనున్నాయి. వెస్టిండీస్‌లోని బార్బడోస్, ట్రినిడాడ్, గుయానా, ఆంటిగ్వా, సెయింట్ లూసియా సహా అమెరికాలోని న్యూయార్క్, లాడర్‌హిల్, టెక్సాస్‌లు ప్రపంచకప్‌కు వేదికగా నిలువనున్నాయి. ప్రపంచకప్‌లో గ్రూప్ దశ మ్యాచులు జూన్ 1-18 వరకు జరుగనుండగా.. సూపర్8 మ్యాచులు 19-24 వరకు, సెమీఫైనల్స్ 26-27 వరకు జరుగుతాయి. టీమ్ ఇండియా తన తొలి మ్యాచ్‌లో పసికూన నేపాల్‌ను ఢీకొట్టనుంది. న్యూయార్క్‌లో జూన్ 5న నేపాల్‌తో ఆడనుంది. అదే వేదికపై పాకిస్థాన్‌తో 9న, యుఎస్‌ఏతో 12న ఆడనుంది. జూన్ 15న ఫ్లోరిడాలో కెనడాతో చివరి గ్రూప్ మ్యాచ్‌లో తలపడనుంది. భారత్ గ్రూప్ దశ మ్యాచులు అన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోనే జరుగనున్నాయి.

టీ20 ప్రపంచకప్ గ్రూప్‌లు :

గ్రూప్-ఏ : భారత్, పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, అమెరికా

గ్రూప్-బి : ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, నమీబియా, స్కాట్లాండ్, ఓమన్

గ్రూప్-సి : న్యూజిలాండ్, వెస్టిండీస్, అఫ్ఘనిస్తాన్, ఉగాండ, న్యూగునియా

గ్రూప్-డి : దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నేపాల్

స్కూల్ గేమ్స్‌లో మెరిసిన వ్రితి

హైదరాబాద్ : 67వ జాతీయ స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ స్విమ్మర్ వ్రిత అగర్వాల్ మెరిసింది. న్యూఢిల్లీల జరిగిన పోటీల్లో అండర్-19 బాలికల విభాగంలో రెండు బంగారు పతకాలు కొల్లగొట్టింది. 800మీ ఫ్రీస్టయిల్, 400మీ ఫ్రీస్టయిల్‌లో వ్రితి అగర్వాల్ పసిడి ప్రదర్శన చేసింది. వ్రితి అగర్వాల్‌ను జియాన్‌స్పోర్ట్స్ డైరెక్టర్, కోచ్ జాన్ సిద్ధికి అభినందించారు.



అద్భుతమైన స్నేహాన్ని చాటే

దేవుడే తన చేతితో..సాంగ్



అల్లరి నరేష్, నాగార్జున

నాగార్జున అక్కినేని నటిస్తున్న లేటెస్ట్ సినిమా 'నా సామిరంగ'. దీనికి ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. ఆయన స్వరపరిచిన మొదటి పాట మెలోడియస్ చార్ట్‌బస్టర్ అయితే, టైటిల్ నెంబర్‌గా ఉన్న రెండవ పాట మ్యాసీగా అలరించింది.

తాజాగా శుక్రవారం మూడవ సింగిల్ 'దేవుడే తన చేతితో' అనే పాటని విడుదల చేశారు నాగార్జున, అల్లరి నరేష్ మధ్య ఉన్న స్నేహం గురించి హృదయాన్ని హత్తుకునే పాట ఇది. విజువల్స్ చిన్నప్పటి నుండి వారి బంధాన్ని చూపుతున్నాయి. వారి ప్రయాణం మనసుని కదిలించేలా ఉంది. వారి బంధం చాలా బలంగా ఉంది. చంద్రబోస్ రాసిన సాహిత్యం స్నేహం గురించి గొప్పగా తెలిపింది. శాండిల్య పిసాపాటి అద్భుతంగా ఆలపించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 14న విడుదల కానుంది.

నవచిత్రం

ఫిబ్రవరి 9న ఈగల్ రిలీజ్


రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా ఈనెల 13న విడుదల చేయాలని మేకర్స్ ముందు నుంచి సన్నాహాలు చేశారు. అయితే ఐదు చిత్రాలు పండగకు రావడంతో థియేటర్స్ రద్దీ ఏర్పడింది. ఈ క్రమంలో సినీ పరిశ్రమ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ చిత్రాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నారు నిర్మాతలు. ఈ నేపథ్యంలో కొత్త రిలీజ్ డేట్‌ని వెల్లడించారు. ఫిబ్రవరి 9న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు.

'మన తెలుగు సినిమా సంక్షేమం కోసం ఒక అడుగు వెనక్కి వేస్తున్నాం. రావడంలో కొద్ది మార్పు, షాట్ అండ్ టార్గెట్‌లో కాదు. ఈగల్ ఫిబ్రవరి 9 నుంచి..' అని రవితేజ ట్వీట్ చేశారు 'ఈగల్' కొత్త రిలీజ్ డేట్‌ను తెలియజేస్తూ..'బాగు కోసం బరిలో రద్దీ తగ్గించాం. మొండోడి మనసు పుట్ట తేనె. సంక్రాంతి బరి నుంచి 'ఈగల్'ను ఫిబ్రవరికి తీసుకొచ్చాం. అందరూ చూడాల్సిన జనరంజక చిత్రం ప్రదర్శించడానికి అంతే మొత్తంలో థియేటర్లు కావాల్సి ఉంటుంది. దర్శకుడు, టీమ్ పనిని ప్రేక్షకులు చూసి మెచ్చుకోవడానికి ఇరుకులేని వేదిక, సమయం కావాలి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకున్నారు. మారింది తేదీ మాత్రమే మాసోడి మార్క్ కాదు' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాత : టీజీ విశ్వ ప్రసాద్, సహ నిర్మాత : వివేక్ కూచిభొట్ల.



రవితేజ

అదృష్టంగా భావిస్తున్నా..




వెంకటేష్ నటించిన తన 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ బోయనపల్లి నిర్మించిన ఈ చిత్రం ఈనెల 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత వెంకట్ బోయనపల్లి మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- వెంకటేష్ నాకు ఇష్టమైన హీరో. నానితో 'శ్యామ్ సింగరాయ్' సినిమా చేస్తున్న సమయంలో శైలేష్ కొలను 'హిట్' ట్రైలర్ చూశాను. అది నాకు, నానికి చాలా నచ్చింది. అప్పటికే నాకు శైలేష్‌తో పరిచయం ఉంది. వెంకటేష్‌తో కలిసి సినిమా చేస్తే బావుంటుందని అనుకున్నాం. వెంకటేష్‌కి శైలేష్ కథ నెరేట్ చేయటం, వాళ్ళిద్దరి వేవ్ లెంత్ చక్కగా కలవడంతో 24 గంటల్లో ప్రాజెక్ట్ ఓకే అవ్వడం చాలా సర్‌ప్రైజ్‌గా అనిపించింది. వెంకటేష్ 75వ చిత్రం చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను.
- నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, ఆండ్రియా ఇలా భారీ తారాగణం ఉండటంతో బడ్జెట్ పరంగా ఎక్కువ ఖర్చుతో కూడుకున్నదే. అయితే ఈ కథ చాలా పెద్దది. కథ అనుకున్నప్పుడే ఇది ఎక్స్‌పెన్సివ్ మూవీ అని తెలుసు. కథకు తగట్టుగా చాలా గ్రాండ్‌గా నిర్మించాం. సంక్రాంతికి ఫ్యామిలీ కథలు రావడం వేరు. ఇలాంటి యాక్షన్ కథలు రావడం అరుదు కదా అని చాలా మంది అడుగుతున్నారు. కానీ 'సైంధవ్' చూస్తున్నప్పుడు అందులోని అద్భుతమైన ఎమోషన్ కన్నీళ్లు తెప్పిస్తుంది. సినిమా చూసి బయటికి వస్తున్నప్పుడు ప్రేక్షకుడి కళ్ళల్లో గొప్ప భావోద్వేగంతో కూడిన కంటతడి కనిపిస్తుంది. ఇది న్యూ ఏజ్ యాక్షన్‌తో కూడిన మంచి ఫ్యామిలీ సినిమా.
- వెంకటేష్ సినిమా అవుట్‌పుట్ పట్ల చాలా ఆనందంగా ఉన్నారు. దీంతో ప్రమోషనల్ ఈవెంట్స్‌ని చాలా ఎంజాయ్ చేస్తూ చేశారు. సహజంగా ఒక సినిమా విజయం సాధించిన వెంటనే హీరోలకు, దర్శకులకు నిర్మాతలు అడ్వాన్స్‌లు ఇస్తుంటారు.. అయితే ఆ ధోరణికి నేను దూరం. ఎందుకంటే నేను ఇష్టమైన వ్యక్తులతో పని చేయాలని భావిస్తాను. నాని నాతో రెండు సినిమాలు చేసి నన్ను నిర్మాతని చేశారు. అలాగే వెంకటేష్ అంటే కూడా చాలా ఇష్టం. నాకు ఇష్టమైన ఇద్దరి హీరోలతో కలిసి సినిమాలు చేశాననే ఆనందం ఉంది.
- 'వెంకీ 75' వేడుక ఆలోచన హీరో రానాది. సినిమా మొదలు పెట్టినప్పుడే స్పెషల్ ఈవెంట్ చేయాలని అనుకున్నాం. ఆ క్రెడిట్ రానాకి దక్కుతుంది.
- సంక్రాంతి బరిలో నుంచి 'ఈగల్' వాయిదా వేయడం హీరో రవితేజ, మేకర్స్ గొప్పదనం. ఇది అందరికీ బెనిఫిట్ అవుతుందని భావిస్తున్నాం.
- వెంకటేష్, నానితో మల్టీ స్టారర్ చేయాలనే ఆలోచనలో ఉన్నాను. ఇద్దరూ నాకు బాగా ఇష్టమైన హీరోలు. ఇద్దరితో విడివిడిగా సినిమాలు చేశాను. వారిద్దరితో మల్టీస్టారర్ మూవీ చేయాలనేది నా డ్రీమ్. మంచి కథ కోసం నేను ప్రయత్నిస్తా. ఎవరు చేసినా ఎంజాయ్ చేస్తాను.

- నిర్మాత వెంకట్ బోయనపల్లి

ఎవరూ ఊహించని ఆట



గీతానంద్, నేహా సోలంకి

గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన చిత్రం 'గేమ్ ఆన్'. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి ఈ సినిమాను నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది.

ఈ సందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లాడుతూ, 'ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలకు, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలో మిగతా పాటలు, ట్రైలర్ రిలీజ్ చేస్తాం. 'రథం' ఫేమ్ గీతానంద్ ఈ చిత్రంతో హీరోగా నెక్స్ట్ లెవల్‌కు వెళ్తాడన్న నమ్మకం ఉంది. నేహా సోలంకి తన అందంతో పాటు అభినయంతో ఆకట్టుకుంటుంది. దర్శకుడు దయానంద్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు. కీలక పాత్ర పోషించిన మధుబాల గతంలో ఎన్నడూ చేయని పాత్ర ఇందులో చేశారు. న్యూఏజ్ కథతో రూపొందిన ఈ చిత్రం అందరికీ కనెక్ట్ అవుతుంది' అని తెలిపారు. 'ఈ చిత్రంలో పాత్రలన్నీ గ్రే షేడ్‌లో ఉంటాయి. తన జీవితాన్ని చాలించాలనుకునే ఓ వ్యక్తి రియల్ టైమ్ సైకలాజికల్ గేమ్‌లోకి ఎలా ప్రవేశించాడు?, గేమ్‌లోని టాస్క్‌ను ఎలా స్వీకరించాడు? అసలు ఆ గేమ్ ఎంచుకోవడానికి కారణం ఏమిటి?, ఈ గేమ్ ఎవరు ఆడిస్తున్నారు? అనే అంశాలతో ఈ సినిమా తెరకెక్కింది. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి' అని దర్శకుడు దయానంద్ చెప్పారు.

'కన్నప్ప'తో విష్ణు తనయుడు అవ్రామ్ ఎంట్రీ



తనయుడు అవ్రామ్‌తో విష్ణు

విష్ణు మంచు నటిస్తూ నిర్మిస్తున్న 'కన్నప్ప' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్ర బృందం న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుని ఇటీవలే ఇండియాకు తిరిగి వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి మరో అప్డేట్‌ను మేకర్లు ఇచ్చారు. ఇప్పటి వరకు ఈ చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, మోహన్ బాబు వంటి హేమాహేమీలు నటిస్తున్నారని ప్రకటించి సర్‌ప్రైజ్ చేసిన మేకర్స్ శుక్రవారం మంచు వారి నుంచి మూడో తరం కూడా ఈ సినిమాలో నటిస్తున్నారని తెలిపారు.

మోహన్ బాబు వారసుడిగా విష్ణు రాగా, విష్ణు వారసత్వంగా అవ్రామ్ మంచు ఈ సినిమాతో వెండితెరకు పరిచయం అవుతున్నారు. తన ఐదేళ్ళ కొడుకు అవ్రామ్ సినీ రంగ ప్రవేశాన్ని అద్భుతమైన దృశ్యకావ్యమైన 'కన్నప్ప'తో విష్ణు మొదలుపెట్టారు. తన కొడుకు సినీ ఎంట్రీ పై విష్ణు స్పందిస్తూ, 'ఈ 'కన్నప్ప' సినిమాకు నా జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. నా కొడుకు అవ్రామ్ కీలక పాత్రలో నటించడం చాలా గర్వకారణం. ఇది కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు. ఇది మా కుటుంబం మూడు తరాల కలయికతో వస్తోన్న అరుదైన చిత్రం. 'కన్నప్ప' ప్రతి ఒక్కరికీ ఒక చిరస్మరణీయ అనుభూతిని కలిగిస్తుంది. ఇది మా కుటుంబంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది' అని అన్నారు.

టైటిల్ సాంగ్ సందడి షురూ..



శివ కందుకూరి

శివ కందుకూరి హీరోగా 'భూతద్దం భాస్కర్ నారాయణ' సినిమా రూపొందుతోంది. స్నేహాల్ జంగాల, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో టీజర్ ప్రేక్షకుల్లో మరింత క్యూరియాసిటీ పెంచింది.

శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి టైటిల్ సాంగ్‌ని తాజాగా మేకర్స్ రిలీజ్ చేశారు. శ్రీచరణ్ పాకాల స్వరపరిచి, స్వయంగా పాడిన ఈ పాట చాలా క్యాచీగా ఉంది. పురుషోత్తం రాజ్, సురేష్ బనిశెట్టి రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టరైజేషన్‌ని ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశాయి. పాటలో విజువల్స్ చాలా ఎట్రాక్టీవ్‌గా ఉన్నాయి. రాశి సింగ్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో అరుణ్ కుమార్, దేవి ప్రసాద్, వర్షిణి సౌందరరాజన్, శివ కుమార్, షఫీ, శివన్నారాయణ, కల్పలత ఇతర కీలక పాత్రలు పోషించారు. ఫిబ్రవరిలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

బిజినెస్

గతేడాది 7,931 యూనిట్ల అమ్మకాలు : ఆడి



న్యూఢిల్లీ : ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ ఆడి 2023లో 89 శాతం వృద్ధితో 7,931 యూనిట్లను విక్రయించినట్లు వెల్లడించింది. 2015 తర్వాత ఇవే అత్యధిక అమ్మకాలని పేర్కొంది. గతేడాది డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 94 శాతం వృద్ధితో 2,401 కార్లను విక్రయించినట్లు తెలిపింది. గతేడాది ఆడి క్యు3 స్పోర్ట్ బ్యాక్, ఆడి క్యు8 ఇ-ట్రాన్, ఆడి క్యు8 స్పోర్ట్ బ్యాక్ ఇ-ట్రాన్ మోడళ్లను ఆవిష్కరించామని ఆడి ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు. ఇదే జోరు 2024లోనూ కొనసాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

కొత్త చెతక్ ఇవి స్కూటర్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో శుక్రవారం భారత మార్కెట్లోకి కొత్త వర్షన్ చెతక్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. బ్లూ కలర్‌లో ఫ్రంట్ డిస్క్ బ్రేక్‌తో పాటు పూర్తిగా రెట్రో డిజైన్‌తో దీన్ని ఆవిష్కరించింది. ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 127 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదని బజాజ్ ఆటో తెలిపింది. ఇంతకుముందు మార్కెట్లో ఉన్న బజాజ్ చేతక్ స్కూటర్ 2.88 కిలోవాట్ల బ్యాటరీ, సింగిల్ చార్జింగ్ తో 113 కిలోమీటర్ల దూరం ప్రయాణ సామర్థ్యం కలిగి ఉంది. కొత్త చేతక్ బజాజ్ ఇవి గంటకు 73 కిలో మీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

భారత వృద్ధి తగ్గొచ్చు

- ఐక్యరాజ్య సమితి అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తు ఏడాది 2024లో భారత్ 6.2 శాతం వృద్ధిని నమోదు చేసే అవకాశాలున్నాయని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. 2023కు అంచనా వేసిన 6.3 శాతం వృద్ధితో పోల్చితే స్వల్పంగా తగ్గనుందని ప్రపంచ ఆర్థిక పరిస్థితి-అవకాశాలు 2024 రిపోర్ట్‌లో పేర్కొంది. ప్రస్తుత ఏడాదికి దేశీయ గిరాకీ, తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభించనుందని తెలిపింది. భారత్‌లో ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో వృద్ధి నమోదవుతుందని పేర్కొంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే వర్ధమాన దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. పలు అనిశ్చితి కారణాల వల్ల 2024లో ప్రపంచ వృద్ధి 2.4 శాతానికి తగ్గొచ్చని అంచనా వేసింది. 2023లో 2.7 శాతం వృద్ధిని అంచనా వేసింది.

ఫోన్‌పే కొత్త సీఈవో రితేష్ పాయ్



న్యూఢిల్లీ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక ఫోన్‌పే తన ఇంటర్నేషనల్ పేమెంట్స్ బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా రితేష్ పాయ్‌ను నియమించింది. అంతర్జాతీయ విస్తరణపై దృష్టి కేంద్రీకరించింది. ఇంతక్రితం బ్రిటన్‌కు చెందిన టెర్రాపేలో ప్రాడక్ట్స్ అండ్ సొల్యూషన్స్ విభాగానికి ప్రెసిడెంట్‌గా పని చేసేవారు. యస్ బ్యాంక్‌లో సీనియర్ గ్రూప్ ప్రెసిడెంట్, చీఫ్ డిజిటల్ ఆఫీసర్‌గా కూడా పని చేసిన అనుభవం ఉంది. తమ అంతర్జాతీయ వృద్ధి ప్రణాళికలకు నాయకత్వం వహించడానికి రితేష్ తమతో చేరినందుకు సంతోషంగా ఉందని ఫోన్‌పే చీఫ్, వ్యవస్థాపకుడు సమీర్ నిగమ్ పేర్కొన్నారు.

'పృథ్వీ'కి రూ.4,797 కోట్లు

- ఇకపై అయోధ్యలో 'మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం'
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ :2021-26 నుంచి ఐదేళ్లలో రూ.4,797 కోట్ల వ్యయంతో భూ శాస్త్రాలకు సంబంధించి కొనసాగుతున్న ఐదు ఉప-పథకాలతో కూడిన "పృథ్వీ విజ్ఞాన్"కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రివర్గ సమావేశం ఉప-పథకాలను కలుపుతూ భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనను ఆమోదించింది. అయోధ్య విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించి దానికి "మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం, అయోధ్యధామ్" అని పేరు పెట్టే ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొదటి దశలో విమానాశ్రయం ఏటా 10 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించగలరు. రెండవ దశ తరువాత మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తుంది. రూ.1,450 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో అత్యాధునిక విమానాశ్రయం మొదటి దశ అభివృద్ధి చేయబడింది. విమానాశ్రయం టెర్మినల్ భవనం 6,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. టెర్మినల్ భవనం ముఖభాగం అయోధ్యలో రాబోయే శ్రీరామ మందిరం ఆలయ నిర్మాణాన్ని వర్ణిస్తుంది.

జపాన్ ప్రధానికి మోడీ లేఖ

న్యూఢిల్లీ : జపాన్‌లో ఈ నెల 1న సంభవించిన ఘోరమైన భూకంప నేపథ్యంలో ఆ దేశ ప్రధానమంత్రి ఫ్యూనియో కిషిడాకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేఖ రాసారు. జపాన్ ప్రజలకు భారత దేశం తరపున సంఘీభావం తెలియజేశారు. జపాన్‌కు అండగా ఉంటామని తెలిపారు. జపాన్‌తో సంబంధాలను భారత్ ఎల్లప్పుడూ విలువైనదిగా పరిగణిస్తుందని పేర్కొన్నారు. భూకంపం సమయంలో సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. 'జనవరి 1న జపాన్‌లో సంభవించిన భారీ భూకంపం గురించి తెలుసుకుని నేను చాలా బాధపడ్డాను, ఆందోళనకు గురయ్యాను' అని లేఖలో మోడీ తెలిపారు. జపాన్‌ను ఈ నెల 1న 7.6 తీవ్రతతోపాటు వరస భూకంపాలు వణికించాయి. శుక్రవారానికి ఈ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 92కు పెరిగింది. మరో 242 మంది గల్లంతయ్యారు. సహాయక చర్యల్లో సమారు 4,600 మంది సిబ్బంది పాల్గొంటున్నారు.

హిజ్బుల్ ఉగ్రవాది జావెద్ అహ్మద్‌కు ఏడు రోజుల పోలీస్ కస్టడీ

న్యూఢిల్లీ: హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది జావేద్ అహ్మద్ మట్టుకు ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు ఏడు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. శుక్రవారం ఉదయం ఢిల్లీ స్పెషల్ పోలీసులు జావేద్ అహ్మద్ మట్టును అరెస్ట్ చేశారు. అనంతరం పాటియాలా హౌస్ కోర్టులో ప్రవేశపెట్టగా, జావేద్ అహ్మద్‌కు ఏడు రోజులపాటు ఢిల్లీ ప్రత్యేక విభాగం పోలీసుల కస్టడీకి అప్పగించింది. జమ్ముకశ్మీర్‌లో పలు ఉగ్రవాద దాడుల వెనుక జావేద్ అహ్మద్ మట్టు హస్తం ఉందంటూ పలు కేసులు ఉన్నాయి.

దబోల్కర్ హత్య కేసులో బెయిల్‌పై పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ : హేతువాది నరేంద్ర దబోల్కర్ హత్య కేసులో నిందితుడికి బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆయన కుమార్తె వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. 'ఈ పిటీషన్‌ను స్వీకరించడానికి మాకు ఎటువంటి కారణం కనిపించడం లేదు' అని జస్టిస్ ఎంఎం సుందరేష్, ఎస్‌విఎస్ భట్టిలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన దబోల్కర్‌ను 2013 ఆగస్టు 20న పూణేలో మోటారుసైకిల్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు కాల్చి చంపారు. హంతకులను సచిన్ అందూరే, శరద్ కలస్కేర్‌గా గుర్తించిన సిబిఐ వారి అరెస్టు చేసింది. ఈ తరువాత కలస్కేర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ హత్యకు సహకరించిన న్యాయవాది సంజీవ్ పులనేకర్‌ను, అతని సహాయకుడు విక్రమ్ భవేలను కూడా సిబిఐ అరెస్టు చేసింది.

సంక్షేమ పథకాల రద్దుకు సర్కారు కుట్ర

లబ్దిదారుల పక్షాన నిరసన కార్యక్రమాలు : బీఆర్ఎస్ పార్టీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలకు లబ్ది చేకూరుస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ విమర్శించింది. ఈ రద్దును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేయనున్నట్టు ఆయన పార్టీ ప్రకటించింది. గహలక్ష్మి, దళిత బంధు, గొర్రెల పంపిణీ తదితర పథకాల లబ్దిదారుల తరఫున ప్రభుత్వంపైన ఒత్తిడి తేనున్నట్టు తెలిపింది. దళిత బంధు, గొర్రెల పంపిణీ రద్దు చేయడం అంటే బలహీనవర్గాలకు, దళితులకు తీరని ద్రోహం చేసినట్టేనని విమర్శించింది. పట్టణాలకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్ చార్జులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నాయకులు హరీశ్ రావు శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన అనేక పథకాలను కేవలం రాజకీయ అక్కసుతో రద్దు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లలో లక్షలాది మందికి ఉపయోగపడి, వారి జీవితాల్లో మార్పు తెచ్చిన కార్యక్రమాలను సైతం కేవలం రాజకీయ దురుద్దేశంతో పక్కన పెడుతున్నదని విమర్శించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా .. ప్రభుత్వమనేవ్యవస్థ శాశ్వతమని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు, నిధులు, సైతం రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మికి ఎంపికై ఇప్పటికే అధికారిక పత్రాలు అందుకున్న వారి పరిస్థితి ఏంటో చెప్పకుండా ఆ పథకాన్ని రద్దు చేశారని విమర్శించారు.

అలాంటి లబ్దిదారులు కోర్టులను ఆశ్రయించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకం లక్షలాది మంది యాదవుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా కలిగించిందని తెలిపారు.

అలాంటి పథకాన్ని రద్దు చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు.

ఎన్నికల ముందు దళిత బంధుకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ దాన్నీ రద్దు చేయాలని చూస్తున్నదని ఆరోపించారు.

ఇలాంటి చర్యలు బడుగు, బలహీన వర్గాలతో పాటు దళితులకు తీరని అన్యాయం చేసినట్టేనని విమర్శించారు. నియోజకవర్గాల వారీగా నిరసనలు చేపట్టాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

జాతీయ స్థాయిలో మరోసారి సిద్దిపేట. మాజీ మంత్రి హరీశ్ రావు ట్వీట్

జాతీయ స్థాయిలో మరోసారి మన సిద్దిపేట సత్తా చాటిందంటూ అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దక్షిణ భారతదేశంలోనే అగ్రస్థానంలో సిద్దిపేట నిలిచిందని పేర్కొన్నారు. చెత్త సేకరణ, నిర్వహణల్లో చేపట్టిన వినూత్న విధానాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆ పట్టణానికి జాతీయ స్థాయి అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ దిశగా గొప్ప సహకారం అందించిన పట్టణ ప్రజలకు, కృషి చేసిన కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులను ఆయన అభినందించారు.

దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యాన్ని ఆపాలి

ఉత్తర భారతీయుల వలసలకు అడ్డుకట్ట వేయాలి
దక్షిణ భారత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు 'సౌత్ సేన' లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యానికి అడ్డుకట్ట వేయాలని కోరుతూ దక్షిణ భారత రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులకు సౌత్ సేన అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రమేష్, సభ్యులు జగదీష్ శుక్రవారం లేఖలు రాశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, పాండిచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామికి లేఖలు రాశారు.

ఉత్తరాది వలసల కారణంగా దక్షిణాది ప్రజలు ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలు కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది మంది ఇక్కడ వ్యాపారులుగా స్థిరపడి దక్షిణాది వ్యాపారస్తులను దెబ్బతీస్తున్నారని తెలిపారు. ఉత్తర భారతీయుల వ్యాపార సంస్థల్లో స్థానికులకు ఉపాధి కల్పించకుండే వివక్ష చూపిస్తున్నారని చెప్పారు. ఉత్తర భారతీయుల ఆధిపత్యాన్ని ఎదుర్కొనేందుకు సౌత్ సేన ఏర్పడిందని తెలిపారు. దీనికి దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని వారు కోరారు. దక్షిణ భారతదేశంలో ఉత్తర భారతీయుల వలసలకు అడ్డుకట్ట వేయాలనీ, అన్ని కంపెనీల్లో దక్షిణ భారతీయులకు మాత్రమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనీ, సినిమాల్లో దక్షిణ భారతీయులకే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసెస్ అధికారుల్లో దక్షిణ భారతీయులకే కీలక స్థానాలను అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరగనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే భవిష్యత్తులో దక్షిణ భారతదేశానికి రాజకీయ, ఆర్థిక నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

తమిళులకు రాజకీయ స్వయంప్రతిపత్తి


- 13ఎ సవరణకు శ్రీలంక అధ్యక్షుడు మద్దతు

కొలంబో : రాజకీయ స్వయంప్రతిపత్తి కోసం తమిళులు దీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్‌ను పరిష్కరించేందుకు భారత్ ప్రతిపాదించిన 13వ సవరణకు శ్రీలంక అధ్యక్షుడు రానిల్ విక్రమసింఘె మద్దతిచ్చారు. 1987లో భారత్-శ్రీలంక ఒప్పందం తర్వాత ఈ 13వ సవరణను తీసుకువచ్చారు. దాన్ని అమలు చేయాలని భారత్, శ్రీలంకపై ఒత్తిడి తెస్తోంది. తమిళులకు అధికారాలను వికేంద్రీకరించాలని 13ఎ కోరుతోంది.

జాఫ్నాలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ విక్రమసింఘె, అధికారాల వికేంద్రీకరణ కేవలం రాజకీయ భావనగా వుండదని, అదొక ఆర్థికపరమైన వాస్తవికత అని అన్నారు. అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం ద్వారా 1987లో శ్రీలంక రాజ్యాంగంలో 13ఎ భాగమైంది.

తమ సాంప్రదాయ మాతృభూమిగా తమిళులు చెప్పుకునే ఉత్తర, ఈశాన్య ప్రాంతాలను తాత్కాలికంగా విలీనం చేయడంతో 9 ప్రావిన్స్‌లకు 9 ప్రావిన్షియల్ కౌన్సిళ్లను ఏర్పాటు చేశారు. 13వ సవరణ నిబంధనలను మనం పరిశీలించినట్లైతే, స్థానిక ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు చేయడానికి మంచి అవకాశం వుంది. ఆ వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోకుండా, వాళ్లే చొరవ తీసుకునేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.

హైకోర్టుకు వంద ఎకరాలు సర్కార్ జీవో జారీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ కొత్త హైకోర్టు బిల్డింగులను కట్టేందుకు వీలుగా ప్రభుత్వం వంద ఎకరాలను కేటాయించింది. వ్యవసాయ శాఖకు చెందిన భూమిని న్యాయ శాఖకు బదిలీ చేస్తూ ప్రభుత్వం గత నెల 31న జీవో నెంబర్ 55ను జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ప్రేమావతి పేట్ , బుద్వేల్ గ్రామం పరిధిలో ఉన్న 100 ఎకరాలను హైకోర్టు ప్రాంగణం కోసం కేటాయిస్తున్నట్టు పేర్కొంది. కొత్త సీఎం రేవంత్‌రెడ్డిని ఇటీవల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, ఇతర జడ్జీలు కలిసి హైకోర్టుకు భూమి కేటాయింపుపై నిర్ణయం వెంటనే తీసుకోవాలని కోరారు, ఇప్పుడున్న హైకోర్టు బిల్డింగులు శిథిలావస్థకు చేరుకున్నాయనీ, కొత్తవి నిర్మించాలని జడ్జీలు చెప్పగానే సీఎం సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాన్ని హైకోర్టు న్యాయమూర్తులు పరిశీలించారు. ఇప్పుడు జీవో కూడా వెలువడింది.

ధరణిపై వైఖరి చెప్పండి-హైకోర్టు

ధరణి పోర్టల్ తప్పులతడకగా ఉందనే పిటిషన్ల విచారణ సమయంలో హైకోర్టు ప్రభుత్వం ముందు ప్రధాన అంశాన్ని హైకోర్టు ప్రభుత్వం ముందు ఉంచింది. ఆ పోర్టల్ వ్యవహారంపై ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలియజేయాలని కోరింది. దాన్ని కొనసాగిస్తారా? తీసేస్తారా? ఏ విషయమూ వివరించాలని అడిగింది. రంగారెడ్డి జిల్లా గండిపేటకు చెందిన జైహింద్‌రెడ్డి, మరొకరు వేసిన పిటిషన్లను జస్టిస్ లక్ష్మణ్ శుక్రవారం విచారించారు. ప్రభుత్వ వైఖరిని బట్టి తమ ముందున్న పిటిషన్‌పై విచారణ కొనసాగిస్తామని చెప్పారు. విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేసింది.

ఎమ్మెల్సీ నామినేషన్ వివాదంపై విచారణ వాయిదా

దాసోజు, కుర్ర పిటిషన్లను విచారించిన హైకోర్టు

తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసేందుకు గవర్నర్ నిరాకరించడంపై బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించింది. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదంతో ప్రభుత్వం నామినేట్ చేసిన ఎమ్మెల్సీలను గవర్నర్ తిరస్కరించడాన్ని వాళ్లిద్దరూ హైకోర్టులో సవాల్ చేశారు. వీటిని ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. ఆర్టికల్ 171 ప్రకారం క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీల్లేదని పిటిషనర్ల వాదన. రాజ్యాంగంలోని 361 అధికరణ ప్రకారం పిటిషన్లకు విచారణ అర్హత లేదని గవర్నర్ తరపు న్యాయవాది ప్రతివాదన. ప్రభుత్వం కూడా గవర్నర్ నిర్ణయంపై సమీక్ష చేయడానికి వీల్లేదని చెప్పింది. దీంతో కోర్టు విచారణను ఈ నెల 23కి వాయిదా వేసింది.

ఇజ్రాయిల్ భీకర దాడులు

- జోర్డాన్‌లో పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు
- లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు



గాజా : గాజాలో ఇజ్రాయిల్ తన దాడులను మరింత ఉధృతం చేసింది. ప్రజలందరూ దక్షిణ ప్రాంతం నుండి వలస వెళ్లిపోయేలా శరణార్ధుల శిబిరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు కొనసాగుతున్నాయి. డేర్ ఎల్ బాలా, నుస్రత్, అల్ మఘజి, బురెజి శరణార్థ శిబిరాలపై భారీగా బాంబు దాడులు జరిగాయి. ఖాన్ యూనిస్ నగరంలో 32మంది మరణించగా, రఫాలో ఐదుగురు చనిపోయారు. గత మూడు నెలల్లో చిన్నారులు మహిళలుసహా 22,600మంది మరణించగా, 58వేల మంది గాయపడ్డారు. ఇజ్రాయిల్ ట్యాంకులు ప్రజలను దారుణంగా చంపివేస్తున్నాయి.

తొలుత సెంట్రల్ గాజా సురక్షిత ప్రాంతమని ఇజ్రాయిల్ ఆర్మీ ప్రకటించింది గాజా నగరం, ఉత్తర ప్రాంతం నుండి సెంట్రల్ గాజాకు వెళ్లిపోవాల్సిందిగా కూడా ఆదేశించింది. ఇప్పుడు అక్కడ కూడా వైమానిక దాడులను భీకరంగా జరుపుతోంది. గురువారం నాటి పరిస్థితి దారుణంగా వుండడంతో మళ్లీ అక్కడ నుండి వలస వెళ్లిపోవడానికి ప్రజలు సిద్ధపడుతున్నారు. సెంట్రల్ గాజాలో భీకరంగా దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయిల్ మిలటరీ, సాయుధ వాహనాలు ఆ ప్రాంతంలోకి లోపలకంటా చొచ్చుకుపోతున్నాయి. శతఘ్నులు, వైమానిక దాడులతో పాటుగా, డ్రోన్‌లతో కూడా దాడులు జరుగుతున్నాయి. రఫాలో నెలకొన్న మానవతా సంక్షోభం అంతర్జాతీయ సమాజం, భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థల్లో మిగిలివున్న విశ్వసనీయతకు పరీక్ష అని పాలస్తీనా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది.

సెంట్రల్ గాజాతో గాజా నగరాన్ని అనుసంధానిస్తున్న వంతెనపై ఇజ్రాయిల్ బలగాలు బాంబు దాడులు జరిపి, ధ్వంసం చేశాయి. దాడికి గురవుతున్న ప్రాంతాల నుండి ఖాళీ చేయాల్సిందిగా ఒక పక్క ప్రజలను కోరుతున్నారు. మరోపక్క మానవతా కారిడార్‌లుగా ఉపయోగిస్తున్న ఆ రోడ్లపైనే దాడులు చేసి వారిని చంపేస్తున్నారు.

లెబనాన్-ఇజ్రాయిల్ సరిహద్దుల్లో ఘర్షణలు

లెబనాన్-ఇజ్రాయిల్ సరిహద్దు 120 కిలోమీటర్ల పొడవునా ఘర్షణలు, దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. వరుసగా వైమానిక దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయిల్, హిజ్బుల్లా మిలటరీ మౌలిక సదుపాయాలను, లాంచ్ సైట్‌లను ధ్వంసం చేయడమే తమ లక్ష్యమని చెబుతోంది. ఉత్తర ఇజ్రాయిల్‌లోని తమ ఇళ్లకు వెళ్లాలంటే వేలాదిమంది ఇజ్రాయిలీలకు ఇదొక్కటే మార్గం కావడంతో సరిహద్దు నుండి వైదొలగాల్సిందిగా హిజ్బుల్లా కార్యకర్తలను కోరుతోంది. గాజాపై ఇజ్రాయిల్ దాడులను ఆపితేనే సరిహద్దు వద్ద పరిస్థితుల గురించి తాము చర్చిస్తామని హిజ్బుల్లా తేల్చి చెబుతోంది.

అమ్మాన్‌లో భారీ ప్రదర్శనలు

పాలస్తీనియన్లకు మద్దతుగా జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. శుక్రవారం ప్రార్థనలు ముగిసిన వెంటనే ప్రదర్శన ప్రారంభమైంది. ఇజ్రాయిల్ తక్షణమే కాల్పుల విరమణ చేయాలని ప్రదర్శకులు నినదించారు.

గోపిపై చర్యలు తీసుకోండి

: పలువురు పార్మాసిస్టుల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మసీ కౌన్సిల్‌లో విధులు నిర్వహిస్తున్న గోపిపై చర్యలు తీసుకోవాలని పలువురు ఫార్మాసిస్టులు డిమాండ్ చేస్తున్నారు. ఫార్మసీ విద్యను అభ్యసించిన వారు తమ సర్టిఫికెట్లు రెన్యూవల్ చేసుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌కు వస్తుంటారు. అయితే నిర్దేశించిన ఫీజు కంటే చాలా ఎక్కువ మొత్తంలో ఇస్తే వెంటనే రెన్యూవల్ చేయడం లేదంటే స్లాట్లు కేటాయించకుండా కొంత మంది సిబ్బంది వేధిస్తున్నారని ఫార్మాసిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని మారుమూల ప్రాంతాల నుంచి కూడా వచ్చే వారిని వెనక్కి పంపిస్తుండటం గమనార్హం. అక్కడే ఉన్న కొంత మంది కార్యాలయంలోని జిరాక్స్ సెంటర్ వద్దకు వెళ్లాలని చెప్పడం, అక్కడికెళితే కార్యాలయంలో పని చేస్తున్న గోపీతో పాటు నగేష్ అనే వ్యక్తుల ఫోన్ నెంబర్లు ఇచ్చి వారికి కాల్ చేయాలని సూచిస్తున్నట్టు పేరు చెప్పడానికి ఇష్టపడని బాధితులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. అఫిడవిట్ కు రూ.200, గెజిటెడ్ సంతకానికి రూ.500.... ఇలా వచ్చే ఫార్మాసిస్టుల పరిస్థితిని బట్టి వసూలు చేస్తున్నారు. రెన్యూవల్ మొత్తానికి రూ.760 కన్నా ఎక్కువగా ఖర్చు కాకున్నా రూ.వేలల్లో వసూలు చేస్తూ, లంచాలు ఇవ్వని వారిని ఏండ్ల తరబడి వేధిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సకాలంలో రెన్యూవల్ చేయకపోవడంతో ఉద్యోగాలకు అర్హత కోల్పోతున్నట్టు చెబుతున్నారు. ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ అండదండలు ఉండటంతోనే సిబ్బంది ఆగడాలకు అంతులేకుండా పోతున్నదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ వ్యవహారమంతటిపై విచారణ జరిపించి బాధ్యులను శిక్షించి, బాధితులకు న్యాయంచేయాలని ఫార్మసీ రంగ ఉద్యమకారులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.

ఇప్పటికైనా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా జోక్యం చేసుకుని ఫార్మసీ కౌన్సిల్ ను ప్రక్షాళన చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

తెలంగాణలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఊకిడ్నాప్ కథ సుఖాంతం

హైదరాబాద్ : తెలంగాణ, రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కిడ్నాప్ కథ సుఖాంతమైంది. కూకట్‌పల్లికి చెందిన సురేందర్‌బాబును శుక్రవారం సాయంత్రం కొందరు వ్యక్తులు అపహరించారు. బాధితుడి భార్యకు దుండగులు ఇంటర్నెట్ కాల్ చేసి రూ.50లక్షలు డిమాండ్ చేశారు. దీంతో కిడ్నాపర్ల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా శుక్రవారం ఉదయం సురేందర్‌బాబు పోలీసులకు అందుబాటులోకి వచ్చాడు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. కిడ్నాప్‌నకు ఆర్థిక లావాదేవీలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.

'హలాల్'పై యుపి సర్కారుకుసుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో హలాల్ సర్టిఫికెట్‌ను నిషేధించడంతోపాటు కేసు నమోదు చేయడంపై హలాల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో, నకిలీ హలాల్ సర్టిఫికెట్లను పంపిణీ చేసినందుకు ఈ కంపెనీతోసహా అనేక సంస్థలపై ఉత్తర ప్రదేశ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్థికంగా లబ్ది పొందేందుకు ప్రజల మతపరమైన మనోభావాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. హలాల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తనపై సుప్రీంకోర్టులో జరుగుతున్న క్రిమినల్ ప్రొసీడింగ్‌లను క్యాన్సిల్ చేయాలని కోరింది. యుపిలో హలాల్ సర్టిఫికేట్‌ను నిషేధించడంపై కోర్టు రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంతోపాటు ఎఫ్ఎస్ఎస్ఎఐ నుంచి సమాధానం కోరింది.